07 . 08. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

గురువారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 71 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## సంక్షేమ పథకాలపై సుప్రీంకోర్టు కీలకతీర్పు

**న్యూఢిల్లీ, ఆగస్టు6( వెలుతురు):** సంక్షేమ పథకాల్లో సీఎం ఫొటోను వినియోగించే విషయంలో సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పును వెలువరించింది. ఇదే అంశంపై మద్రాస్ హైకోర్టు



# బిసి రిజర్వేషన్లపై మీకెందుకు కక్ష

- తెలంగాణపై గుజరాతీల పెత్తనం ఏంది?
- 42శాతం రిజర్వేషన్లు ఇస్తారా..గద్దె దింపాలా?
- మోడీపై నేరుగా విమర్శలు గుప్పించిన సిఎం రేవంత్
- ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో ఉద్వేగ పూరిత ప్రసంగం
- బిజెపి, బిఆర్ఎస్ తీరును తూర్పారా పట్టిన రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ,ఆగస్ట్6( వెలుతురు):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ టీ-పీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రిజర్వేషన్లు 42 శాతం ఇవ్వాలని రెండు బిల్లులను ఆమోదించాం. ఆనాటి సీఎం కేసీఆర్ బీసీలపై కక్ష్య గట్టి తెలంగాణలో 50 శాతం మించకుండా చట్టం చేశారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే చట్టాన్ని తొలగించేం దుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును చట్టం చేసి గవర్నర్ రాష్ట్రపతికి పంపించారు. 50 శాతం క్యాప్‌ను తొలగించే ఆర్డినెన్స్ కూడా రాష్ట్రపతి దగ్గరకు వచ్చింది. నాలుగు నెలలు గడిచినా ఆమోదం లేదు. బీసీలకు అన్యాయం చేస్తుంటే గల్లీ నుంచి ఢిల్లీకి వచ్చి ధర్నా చేపట్టాం అని

**బీసీ రిజర్వేషన్ల బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపకపోతే.. ప్రధాని మోడీని గద్దెదించి, రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుని బీసీ రిజర్వేషన్లు సాధించుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ మెడలు వంచేందుకే ఢిల్లీలో మహాధర్నా చేపట్టామని.. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లులకు ఆమోదం తెలకపపోతే ప్రధాని మోడీని గద్దె దింపుతామని హెచ్చరించారు. బీజేపీ మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ చెప్పినా మోడీ ప్రధాని పదవి వదులుకోవడం లేదని.. 75 ఏళ్ల నిబంధన ఆయనకి వర్తించదా అని ప్రశ్నించారు. మోడీ గద్దె దిగినా.. దిగకపోయినా.. 2029లో మేమే ఆయనను గద్దె దింపి.. రాహల్ గాంధీని ప్రధానిని చేసుకుంటామని.. ఇదే మా శపథమని ఘాటు వ్యాఖ్యలు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని 150 సీట్లకే పరిమితం చేస్తామని సవాల్ విసిరారు.**



### పార్లమెంట్‌లో బీసీ బిల్లుపై చర్చ జరగాలి

### మోడీని గద్దె దించితేనే బిసి బిల్లు సాధ్యం

### మీడియాతో సిఎం రేవంత్ రెడ్డి

## కులగణనతో దేశానికి తెలంగాణ రోల్ మాడల్

- 42శాతం రిజర్వేషన్లలో వారికి అండగా నిలబడ్డాం
- బిసి కోటా బిల్లును తొక్కిపెట్టిన మోడీ ప్రభుత్వం
- ఢిల్లీ మహాధర్నాలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



**న్యూఢిల్లీ,ఆగస్ట్6( వెలుతురు):** తెలంగాణలో కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లులు ఆమోదించామని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ అన్నారు. కులగణన చేసి దేశానికే తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించి పంపిన బీసీ కోటా

## పార్టీ ఆదేశాల మేరకు పనిచేశా

- ఫామ్‌హౌజ్‌లో వందకోట్లకు అమ్ముడుపోలే
- ప్రజలను మరచి విన్యాసాలు చేస్తున్న పార్టీలు
- మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సంచలన వ్యాఖ్యలు



**నాగర్ కర్నూలు,ఆగస్ట్ 6( వెలుతురు):** గతంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఏం ఆదేశిస్తే అదే తాను చేశానని బీఆర్ఎస్‌ను వీడిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు.. ఆ పార్టీపై సంచలన వ్యాఖలు చేశారు. పేదరిక నిర్మూలన.. ప్రజల పక్షమే తన పంతమని పేర్కొన్నారు. తనకు.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అది నాయకత్వం నుంచి పిలుపు వచ్చిందన్నారు. కానీ తన వాయిస్ ప్రజల పక్షాన బతికి

ఆగస్టు 31 నుంచి రెండ్రోజుల పర్యటన

## భారత్‌పై మరోమారు ట్రంప్ బాంబు

- అదనంగా మరో 25శాతం ససుంకాల విధింపు
- ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై అధ్యక్షుడి సంతకం



**వాషింగ్టన్,ఆగస్ట్ 6( వెలుతురు):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబు పేల్చారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు జరుపుతున్న భారత్‌పై మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకం విధించారు. దీంతో భారత్ నుంచి దిగుమతయ్యే ఉత్పత్తులపై 50 శాతం సుంకం వర్తించనుంది. ఈ

## గాంధీ కుటుబాన్ని పొగడడానికే బిసి ధర్నా



- సోనియా, రాహుల్ జపంలో తరించిన రేవంత్
- జంతర్‌మంతర్ ధర్నాపై కిషన్ రెడ్డి ఎద్దేవా

**న్యూఢిల్లీ,ఆగస్ట్6( వెలుతురు):** జంతర్‌మంతర్‌లో కాంగ్రెస్ పార్టీ పెట్టుకున్న సభ.. గాంధీ కుటుంబాన్ని పొగడటానికే సరిపోయిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రాజకీయంగా ఎదురవుతున్న ఒత్తిడిని తట్టుకునేందుకు.. గాంధీ కుటుంబం అనుగ్రహం పొందాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ సభ పెట్టుకున్నారని ఆరోపించారు. ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్

# ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా చేస్తోంది

- కామారెడ్డి డిక్లరేషన్ కానే కాదు... ముమ్మటికీ ముస్లిం డిక్లరేషనే
- బీసీలకు 5 శాతం పెంచి.... ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు కల్పించే కుట్ర
- బీసీ ముసుగులో ముస్లింలకు 100 శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర
- కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైంది
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తాం
- బీసీలకు ఏ పార్టీ ఏం చేసిందో బహిరంగ చర్చకు సిద్ధం
- 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నడైనా బీసీని ప్రధాని చేశారా?
- ఉమ్మడి ఏపీలో 48 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా?
- రాష్ట్ర కేబినెట్ లో, నామినేటెడ్ పదవులను ఎంతమంది బీసీలకు ఇచ్చారో చర్చిద్దామా?
- లోక్ సభ సభ్యుల్లో ఎంతమంది బీసీలకు సీట్లిచ్చారో సమాధానమివ్వగలరా?
- మీరా బీసీల గురించి మాకు నీతులు చెప్పేది?
- బీసీని ప్రధాని చేసిన ఘనత బీజేపీదే
- 27 మంది బీసీ కేంద్ర మంత్రులను, అనేక రాష్ట్రాలకు బీసీ సీఎంలను నియమించిన ఘనత బీజేపీదే
- కేంద్రంపై నెపం మోపి బీసీ రిజర్వేషన్ల నుండి తప్పుకోవాలనుకుంటున్న కాంగ్రెస్
- యూపీ, బెంగాల్, బీహార్ తరహాలోనూ తెలంగాణలోనూ కాంగ్రెస్ కు కనుమరుగవడం తథ్యం
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**న్యూఢిల్లీ వెలుతురు ఆగస్టు 06:** బుధవారం రోజున న్యూఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో



ముస్లింలకు 100 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకే జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తోందే తప్ప బీసీల కోసం కానేకాదు. కామారెడ్డి డిక్లరేషన్ పై కాంగ్రెస్ మాట తప్పింది. మైనారిటీ ఓట్ల కోసం ముస్లిం డిక్లరేషన్ ను అమలు చేయాలనుకుంటోంది. బీసీలను ఘోరంగా మోసం చేస్తోంది. అందుకే కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైంది. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీలకు పూర్తిగా 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించింది. తీరా చూస్తే బీసీ బిల్లు పేరుతో అందులో 10 శాతం రిజర్వేషన్లను ముస్లింలకు కట్టబెట్టాలనుకుంటోంది. మిగిలిన 32 శాతం రిజర్వేషన్లను మాత్రమే బీసీలకు ఇవ్వాలనుకుంటోంది. వాస్తవానికి మోదీ ప్రభుత్వం ఇప్పటికే బీసీలకు 27 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తోంది. కాంగ్రెస్ తెచ్చిన బీసీ బిల్లువల్ల బీసీలకు ఒరిగేది 5 శాతం రిజర్వేషన్లు మాత్రమే. బీసీ బిల్లు ముసుగులో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు సిద్ధమయ్యారు. అసలు ఇది బీసీ డిక్లరేషన్ కానేకాదు. ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషన్ మాత్రమే. కామారెడ్డి డిక్లరేషన్ కు కాంగ్రెస్ తూట్లు



## ట్రంప్ అదనపు సంకాలపై మండిపడ్డ భారత్

- జాతీయ ప్రయోజాల విషయాలో రాజీపడేది లేదు
- మా ప్రజల బాగోగులే మాకు ముఖ్యం
- విదేశాంగశాఖ ప్రతినిధి స్పష్టీకరణ

**న్యూఢిల్లీ,ఆగస్ట్ 6( వెలుతురు):** భారత్ ఉత్పత్తులపై అదనపు సుంకాలు విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. దీన్ని దురదృష్టకరమైన చర్యగా పేర్కొంది.అదనపు సుంకాల విధింపును అన్యాయం,

## నూతన బార్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం

- ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం
- 'స్త్రీశక్తి' పథకానికి 15న రాష్ట్రవ్యాప్తంగా శ్రీకారం
- అరకు, భవానీ ఐలాండ్స్‌లో మరిన్ని సౌకర్యాలు
- వైష్ణవి ఇన్‌ఫ్రా కంపెనీకి 25 ఎకరాల తితిదే భూమి
- 40వేల హెయిర్ కటింగ్ షాపులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్
- సింగపూర్‌లో జగన్ అక్కడి మంత్రులను బెదిరించారన్న చంద్రబాబు
- కేబినేట్ సమావేశ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి



**అమరావతి,ఆగస్ట్6( వెలుతురు):** రాష్ట్రంలో నూతన బార్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని ఏపీ సమాచార, ప్రసారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. 'స్త్రీ శక్తి' పేరుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందన్నారు. మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు పార్థసారథి వెల్లడించారు. బుధవారం వెలగపూడిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు కీలక అంశాలను ప్రస్తావించడంతోపాటు- తమ సింగపూర్ పర్యటనకు సంబంధించిన అంశాలను ఈ సందర్భంగా మంత్రులతో సీఎం చంద్రబాబు పంచుకున్నారు. పర్యాటక రంగంలో పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామని.. అరకు, భవానీ ఐలాండ్స్‌లో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి చెప్పారు. రూ.900 కోట్ల ఏపీ బీడీసీఎల్ రుణాలకు ప్రభుత్వ హామీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. వైష్ణవి ఇన్‌ఫ్రా కంపెనీకి 25 ఎకరాల తితిదే భూమిని ఇచ్చేందుకు క్యాబినెట్

## కాంగ్రెస్ ఢిల్లీ ధర్నా అట్టర్ ఫ్లాప్

- రాహుల్, ఖర్గేలు డుమ్మా కొట్టడమే నిదర్శనం
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్,ఆగస్ట్6( వెలుతురు):** బీసీలకు 42శాతం కోటా పేరిట సీఎం రేవంత్ రెడ్డి అండ్ బ్యాచ్ ఢిల్లీ వెళ్లిన చేసిన డ్రామా అట్టర్ ఫ్లాప్ అయ్యిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఢిల్లీ వేదికగా నిర్వహించిన దొంగ దీక్షకు.. కూతవేటు దూరంలో ఉండి రాహుల్ గాంధీ రాలేదని.. మాకు బీసీల కన్నా బిహారే ముఖ్యమని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాలేదని

వెలుతురు

(మొదటి పేజీ తరువాయి..)

## సంక్షేమ పథకాలపై సుప్రీంకోర్టు కీలకతీర్పు

ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు తోసిపుచ్చుతూ తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి భారీ ఊరట కల్పించింది. జులై 31న ఇచ్చిన తన ఉత్తర్వులో సంక్షేమ పథకాల్లో ప్రస్తుత, మాజీ ముఖ్యమంత్రుల ఫొటోలను ఉపయోగించకూడదని డీఎంకే ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. పిటిషనర్ అయిన ఏఐఏడీఎంకే నాయకుడు సీవీ షణ్ముగంకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్, జస్టిస్ ఎన్ వీ అంజరియాలతో కూడిన ధర్మాసనం రూ.10 లక్షల జరిమానా విధించింది. తమిళనాడు సంక్షేమ పథకాలలో ముఖ్యమంత్రి పేరును ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్ సరికాదని, చట్టపరమైన ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని సుప్రీంకోర్టు పేర్కొంది. రాజ్యసభ సభ్యుడు సీవీ షణ్ముగం సంక్షేమ పథకాల్లో సీఎం ఫొటోలను వినియోగించకుండా ఉత్తర్వులు ఇవ్వాలంటూ మద్రాస్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన కోర్టు.. కొత్తగా తీసుకురానున్న సంక్షేమ పథకాల్లో ప్రస్తుతం జీవించి ఉన్న నాయకుల పేర్లు వాడొద్దని.. పథకాలపై ప్రచారం చేసుకునే సమయంలో మాజీ సీఎంల ఫొటోలు, పార్టీ జెండాలను ఉపయోగించకుండా నిషేధం విధించింది. దీన్ని సవాల్ చేస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై విచారించిన సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. ఎన్నో రాష్ట్రాల్లో నాయకుల పేర్లతో పథకాలు ప్రవేశపెట్టారని.. దీనిపై ఎలాంటి న్యాయపరమైన నిషేదాజ్ఞలు లేవని ధర్మాసనం ఎదుట తమిళనాడు ప్రభుత్వం తెలిపింది. పిల్ దాఖలు చేసిన పిటిషనర్‌పై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఈ విషయంలో పిటిషనర్‌కు ఆందోళన ఉంటే.. అన్ని పార్టీలకు చెందిన రాజకీయ నేతలతో ఉన్న పథకాలను ఎందుకు సవాల్ చేయలేదని ప్రశ్నించింది. పలు పథకాలకు ప్రధాని, రాష్ట్రపతి, ప్రధాన న్యాయమూర్తుల ఫొటోలు ఉపయోగించుకోవచ్చని సుప్రీం గతంలో అనుమతి ఇచ్చిందని.. దేశవ్యాప్తంగా ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారని.. రాజకీయ పోరాటాల కోసం కోర్టులను వేదికలు చేసుకోవద్దంటూ హెచ్చరిస్తూ పిటిషనర్‌కు రూ.10లక్షల జరిమానా విధించింది.

## భారత్‌పై మరోమారు ట్రంప్ బాంబు

మేరకు బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు. రష్యా చమురు కొనుగోళ్ల విషయంలో అక్కసు వెళ్లగక్కుతున్న ట్రంప్.. 24 గంటల్లో భారత్‌పై భారీ టారిఫ్ వేస్తానని మంగళవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా అన్నంత పనీ చేశారు. రష్యా నుంచి ప్రత్యక్షంగా, పరోక్షంగా చమురు కొనుగోళ్లు జరుపుతున్నందునే ఈ టారిఫ్ విధిస్తున్నట్లు– ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో ట్రంప్ స్పష్టంగా పేర్కొన్నారు. ప్రతీకార సుంకాల్లో భాగంగా ఇప్పటికే విధించిన 25 శాతం సుంకాలు ఆగస్టు 7 నుంచి అమల్లోకి రానుండగా.. కొత్తగా విధించిన 25 శాతం అదనపు సుంకాలు ఆగస్టు 27 నుంచి వర్తింపజేస్తున్నట్లు ట్రంప్ తన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో పేర్కొన్నారు. ఒకవేళ ఈ సుంకాలకు ప్రతీకారంగా భారత్ ఏదైనా సుంకాలు వడ్డించాలని ప్రయత్నిస్తే ఈ టారిఫ్‌లను అధ్యక్షుడు సవరించొచ్చని వైట్‌హౌస్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడంలో ఒక్కో దేశాన్ని తన దారికి తెచ్చుకునే ఎత్తుగడలో భాగంగా ట్రంప్ ఇప్పటికే పలు దేశాలపై సుంకాలు విధించారు. తాజాగా రష్యా చమురును కొనుగోళ్లను నిలిపివేయలేదన్న కారణంతో భారత్‌పై ఏకంగా 50 శాతం టారిఫ్ మోపారు. దీంతో చైనా తర్వాత ఆసియాలో అత్యధిక టారిఫ్‌లు ఎదుర్కొంటు–న్న దేశంగా భారత్ నిలిచింది. ప్రస్తుతం చైనా ఉత్పత్తులపై 51 శాతం సుంకం అమెరికా విధిస్తోంది. మలేసియాపై 25 శాతం, శ్రీలంకపై 30, వియత్నాంపై 20 శాతం, ఇండోనేసియాపై 19 శాతం చొప్పున ట్రంప్ టారిఫ్ విధించారు. వాణిజ్య ఒప్పందంలో భాగంగా జపాన్‌పై 15 శాతం టారిఫ్ ప్రకటించారు. ఈ మేరకు బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు. రష్యా చమురు కొనుగోళ్ల విషయంలో భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతున్న ట్రంప్.. 24 గంటల్లో భారత్‌పై భారీ టారిఫ్ వేస్తానని మంగళవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రతీకార సుంకాల్లో భాగంగా ఇప్పటికే విధించిన 25 శాతం సుంకాలు ఆగస్టు 7 నుంచి అమల్లోకి రానుండగా.. కొత్తగా విధించిన 25 శాతం అదనపు సుంకాలు ఆగస్టు 27 నుంచి వర్తింపజేస్తున్నట్లు– ట్రంప్ తన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో పేర్కొన్నారు.

## గాంధీ కుటుంబాన్ని పొగడడానికే బిసి ధర్నా

నాయకులు చేస్తున్న బీసీ ధర్నాపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి 31 నిమిషాల ప్రసంగంలో.. 50 శాతం కంటే ఎక్కువ సమయం రాహుల్, సోనియా జపం చేయడానికే సరిపోయిందని కిషన్ రెడ్డి విమర్శించారు. బీసీ రిజర్వేషన్లు ఇస్తామని తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారు.. దాన్ని పూర్తిచేసుకోవాల్సిన బాధ్యత కూడా కాంగ్రెస్ దే అని ఆయన ఉద్ఘాటించారు. అందుకోసం న్యాయపరమైన, చట్టపరమైన అంశాలపై దృష్టిసారించి, చిత్తశుద్ధితో పనిచేయాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం అది చేయలేక.. బట్టకాల్చి బీజేపీ మీద వేస్తామంటే చూస్తు ఊరుకోమని కిషన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. చట్టపరమైన, న్యాయపరమైన ప్రణాళిక లేకుండా.. కామారెడ్డి డిక్లరేషన్‌ను రాహుల్ గాంధీ ప్రకటించారని గుర్తు చేశారు. 18 నెలలు గడుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి డిక్లరేషన్‌లో పేర్కొన్న అంశాల అమలు ఊసెత్తడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రధాని నరేంద్ర మోదీని రేవంత్ రెడ్డి విమర్శిస్తే.. అది ఆకాశం మీద ఉమ్మేయడమే అని కిషన్ రెడ్డి విర్శించారు. వివిధ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు– చేయాలి కానీ ఆ దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని అన్నారు. రజకులు, గౌడ్లు.. ఇలా ఏ ఒక్క బీసీ వర్గాన్ని వదలకుండా అందరినీ కాంగ్రెస్ నిట్టనిలువునా మోసం చేసిందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే.. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత బయటపడుతుందని నిర్వహించడం లేదన్నారు. రిజర్వేషన్ల పేరుతో డ్రామాలు ఆడుతున్నారు తప్ప.. సీఎం రేవంత్‌కు బీసీలకు సాధికారత కల్పించే విషయంలో చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. తెలంగాణలో ధర్నా చేస్తే.. ఎవరూ పట్టించుకోరని.. ఢిల్లీకి వచ్చి పగటివేషాలు వేస్తున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎవరు అధికారంలో ఉన్నా.. మజ్లిస్ పార్టీ చెప్పినట్లు– పనిచేస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికారికంగా 10శాతం ముస్లింలను బీసీల్లో చేర్చి 42శాతం రిజర్వేషన్ అమలు చేస్తే.. బీసీలకు రాజ్యాధికారం కష్టమేననేది తెలంగాణ సమాజానికి అర్థమైందన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ ముస్లింలతో కూడిన బీసీ రిజర్వేషన్లను బీజేపీ అంగీకరించదని తేల్చి చెప్పారు. దేశంలో మోదీ నేతృత్వంలో ప్రజలకు సుస్థిరమైన పాలన అందుతోదని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## కాంగ్రెస్ ఢిల్లీ ధర్నా అట్టర్ ఫ్లాప్

తెలిపారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన బీసీ ధర్నాపై హరీశ్‌రావు ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. మీ ధర్నాలో నిజాయితీ లేదని, బీసీలకు 42శాతం కోటా అమలు చేస్తారనే మాటలపై నమ్మకం రాహుల్ గాంధీ, ఖర్గే లతో పాటు–, తెలంగాణ ప్రజలకు కూడా లేదని సుస్పష్టం అయ్యిందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. మేం గుజరాత్ లో అడగలేదు, ఉత్తర్ ప్రదేశ్ లో అడగలేదు, మహారాష్ట్రలో అడగలేదు తెలంగాణలోనే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అడుగుతున్నాం అని రేవంత్ రెడ్డి ప్రసంగిస్తే.. అదే సమయంలో రాహుల్ గాంధీ గారూ.. ఈ పోరాటం తెలంగాణ కోసం మాత్రమే కాదు, యావత్ దేశం కోసం చేస్తున్న పోరాటం అని ట్వీట్ చేస్తరు. ఒకే రోజు, ఒకే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలకు, రాహుల్ గాంధీ చెప్పిన మాటలకే పొంతన లేదని విమర్శించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ మీద కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో రెండు నాల్కల ధోరణి చూస్తేనే అర్థమవుతున్నదని అన్నారు. మీరు ప్రజలను కొన్నిసార్లు మోసం చేయవచ్చు లేదా కొంతమంది ప్రజలను అన్నిసార్లు మోసం చేయవచ్చు. కానీ అందర్నీ అన్ని సమయాల్లో మోసం చేయలేరు ’ అని అబ్రహం లింకన్ చెప్పిన నీతి వాక్యాన్ని ఈ సందర్భంగా హరీశ్‌రావు ప్రస్తావించారు. ఇదిలావుంటే సీనియర్ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును మాజీమంత్రి హరీశ్‌రావు ఖండించారు. ఇందిరమ్మ రాజ్యం అని గొప్పలు చెప్పుకొంటూ మహిళా సభ్యురాలి పట్ల కర్కశంగా వ్యవహరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీయడమే సబిత చేసిన తప్పా అని ప్రశ్నించారు. మంత్రి సమక్షంలోనే కాంగ్రెస్ నాయకులు వీధి రౌడీలుగా బెదిరింపులకు పాల్పడుతుంటే అడ్డుకోవాల్సిన పోలీసులు వారితో కలిసి మహిళా ఎమ్మెల్యేపై దౌర్జన్యానికి పాల్పడటం దుర్మార్గమని విమర్శించారు. ఆమెపై అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ తాటాకు చప్పుళ్లు, రౌడీ మూకల దాడులకు భారత రాష్ట్ర సమితి భయపడదన్నారు. ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని, ప్రజాక్షేత్రంలో వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని హరీశ్‌రావు తెలిపారు.

# ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా చేస్తోంది

పొడిచింది. బీసీలను వంచన చేస్తోంది. పక్కా ప్లాన్ ప్రకారమే తెలంగాణలో మెజారిటీ హిందువులను మైనారిటీలుగా చేసే కుట్ర చేస్తోంది. ఎందుకంటే ముస్లింలకు 100 శాతం రిజర్వేషన్లను అమలు చేసి.. హిందువులను మైనారిటీలుగా చేసే కుట్రకు కాంగ్రెస్ పాల్పడుతోంది. ఈ విషయంలో మా లైన్ క్లియర్ గా ఉంది. అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం మత రిజర్వేషన్లకు విరుద్ధం. మొదటి నుండి ముస్లిం రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూనే ఉన్నాం. ఇకనైనా బీసీలకే పూర్తిగా 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తాం. లేనిపక్షంలో తప్పనిసరిగా ఈ బిల్లును అడ్డుకుని తీరుతాం. ఇట్లాంటి విష వృక్షాన్ని తెలంగాణలో అడ్డుకోకపోతే ఈ విష వృక్షం దేశమంతా విస్తరించే ప్రమాదముంది. తక్షణమే ముస్లిం రిజర్వేషన్లను తొలగించాలి. లేనిపక్షంలో కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పి తీరుతాం. బీసీ సామాజికవర్గంతోపాటు యావత్ హిందూ సమాజమంతా కాంగ్రెస్ పై తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. బీసీలపట్ల కాంగ్రెస్ మొసలి కన్నీరు కారుస్తోందే తప్ప చిత్తశుద్ధి లేనేలేదు. ఈ దేశాన్ని 50 ఏళ్లకుపైగా పాలించిన కాంగ్రెస్ పార్టీ ఒక్కసారైనా బలహీనవర్గాల వ్యక్తిని ప్రధానమంత్రిని చేసిందా? ఎమర్జెన్సీ అనంతరం దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ను ఛీత్కరిస్తే తెలంగాణలోని దళిత, బడుగు, బలహీనవర్గాల ప్రజలు మెదక్ నుండి ఇందిరాగాంధీని ఎంపీగా గెలిపించి ఆమెకు రాజకీయ పునర్జన్మ ప్రసాదిస్తే... గెలిచాక కూడా బీసీలకు ప్రధాని, ముఖ్యమంత్రి పదవులు ఇవ్వకుండా ఆ వర్గాల ప్రజలను అవమానించిన చరిత్ర కాంగ్రెస్ దే. 1989లో దేశమంతా కాంగ్రెస్ ఘోర ఓటమి పాలైతే ఉమ్మడి ఏపీ నుండి కాంగ్రెస్ కు 39 స్థానాలను తెలుగు ప్రజలు అందించారు. అట్లాగే 2004, 2009లోనూ కాంగ్రెస్ కు అత్యధిక సంఖ్యలో ఎంపీలను అందించిన తెలుగు ప్రజలను వంచించిన చరిత్ర కాంగ్రెస్ దే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో దాదాపు అర్ధశతాబ్దం పాటు రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఒక్కరంటే ఒక్క బీసీనైనా ముఖ్యమంత్రిని చేసిందా? బూర్గుల రామక్రిష్ణారావు, నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి, పీవీ నర్సింహారావు, జలగం వెంగళ్రావు, మర్రి చెన్నారెడ్డి, భవనం వెంకట్రాంరెడ్డి, టంగుటూరు అంజిరెడ్డి, కోట్ల విజయభాస్కర్, నేదురుమిల్లి జనార్దన్ రెడ్డి, వైఎస్.రాజశేఖరరెడ్డి, కొణిజేటి రోశయ్య, ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి వంటి అగ్రకులాలకు చెందిన వారికి మాత్రమే ముఖ్యమంత్రిగా అవకాశమిచ్చిన కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఎందుకు ఒక్కసారైనా అవకాశం ఇవ్వలేదో జంతర్ మంతర్ ధర్నా సాక్షిగా సమాధానమివ్వాలని డిమాండ్ చేస్తున్నా. ఈ దేశంలో తొలిసారి బీసీని ప్రధానిగా చేసిన ఘనత బీజేపీదే. బీసీ వ్యక్తికి మూడుసార్లు ప్రధానిగా కొనసాగే అవకాశం కల్పించిన పార్టీ బీజేపీ. కేంద్ర కేబినెట్ లో 27 మంది బీసీలకు, అనేక రాష్ట్రాల్లో బీసీలను ముఖ్యమంత్రులుగా చేసిన ఘనత భారతీయ జనతా పార్టీదే. దళిత, గిరిజన, మైనారిటీ వ్యక్తులకు అత్యున్నతమైన రాష్ట్రపతి పదవి అయ్యే అవకాశం బీజేపీ కల్పించిందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. అంతెందుకు రాష్ట్ర జనాభాలో బీసీలు సగభాగముంటే రేవంత్ రెడ్డి కేబినెట్ లో ఆ మేరకు బీసీలకు ఎందుకు అవకాశం కల్పించలేదు? నామినేటెడ్ పదవుల్లో ఎంత మంది బీసీలకు అవకాశం కల్పించారో సమాధానం చెప్పగలరా?. పార్లమెంట్ ఎన్నికల్లో ఎంత మంది బీసీలకు లోక్ సభ టిక్కెట్లు ఇచ్చారు? ఎంతమందిని గెలిపించుకున్నారో సమాధానం చెప్పగలరా? అవకాశం వచ్చినప్పుడు బీసీలకు ఏనాడు ప్రధాని, రాష్ట్రపతి, ముఖ్యమంత్రి పదవులు ఇవ్వని కాంగ్రెస్ పార్టీ...ఈరోజు బీసీలపట్ల మొసలి కన్నీరు కార్చడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది. బీసీ రిజర్వేషన్ల ను అమలు చేయకుండా కేంద్రంపై నెపం నెట్టి పబ్బం గడపుకోవాలనుకుంటే బీసీలు చూస్తూ ఊరుకోరనే సంగతిని గుర్తుంచుకోవాలి. యూపీ, బెంగాల్, బీహార్, తమిళనాడు రాష్ట్రాల తరహాలోనే బలహీనవర్గాల ప్రజలు తెలంగాణలోనూ కాంగ్రెస్ ను భూస్థాపితం చేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరిస్తున్నాం.

# కులగణనతో దేశానికి తెలంగాణ రోల్ మాడల్

బిల్లులను ప్రధాని మోడీ నాలుగు నెలలుగా తొక్కిపెట్టారని విమర్శించారు. బీసీ కోటా బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపితే రాహుల్ గాంధీకి క్రెడిట్ వస్తుందని ప్రధాని మోడీ భయమని ఎద్దేవా చేశారు. ఢిల్లీలో టీ–పీసీసీ చేపట్టిన బీసీ మహాధర్నా చూసైనా కేంద్రంలోని మోడీ సర్కార్ కు కనువిప్పు కలగాలని..మోడీ తల్చుకుంటే సాయంత్రాని కే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అవుతాయని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ టీ–పీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీ కోటా బిల్లు తేవటం చారిత్రాత్మకమన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకున్న మొనగాడు సీఎం రేవంత్ రెడ్డి అని.. ఆయన చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. బీసీ కోటా బిల్లుతో మోడీ పరేషాన్లో ఉన్నారని అన్నారు. ఇన్నాళ్లు బీసీలకు రిజర్వేషన్లు అడిగితే ఏ లెక్కన అడుగుతున్నారని అన్నారు. ఇప్పుడు కుల గణన చేసి ఆ లెక్కల ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలని అడుగుతున్నామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం తెలంగాణలో కులగణన చేసి అసెంబ్లీలో ఆమోదించామని.. ఇప్పుడు దేశంలోని బీసీలంతా తెలంగాణ వైపు.. రేవంత్ వైపు చూస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ ఎక్కడ మాట్లాడినా.. తెలంగాణ వైపు చూడండి.. రేవంత్ వైపు చూడండి అని చెప్తున్నారని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బీసీ కోటా బిల్లులను నాలుగు మాసాలుగా కేంద్ర ప్రభుత్వం తొక్కిపెట్టిందని ఫైర్ అయ్యారు. మోడీకి బీసీల బాధ తెలియాలనే ఢిల్లీలో మహాధర్నా చేపట్టామని తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎప్పుడైనా పనిచేసి గెలిచారా..? ఎప్పుడూ రాముడు, హనుమంతుడు పేరు చెప్పి గెలవాలని చూస్తారని విమర్శించారు. మేము కూడా దేవుళ్లను పూజిస్తాం కానీ దేవుని పేరుతో రాజకీయం చేయం ఓట్లు– అడగమన్నారు. బీజేపీ ముస్లింల పేరు చెప్పి బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవాలని చూస్తోంది. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేకనే ఇలాంటి సొల్లు కబుర్లు చెబుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ బీసీ అని ఓట్లేయించుకున్న బండి సంజయ్.. కిషన్ రెడ్డి మాట వింటు–న్నాడని విమర్శించారు. బీసీలకు మద్దతుగా రెడ్డిలు, బ్రాహ్మణులు, ఎస్సీలు.. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చారు. కానీ తెలంగాణ బీజేపీ బీసీ నేతలకు ఎందుకు ముందుకు రావడం లేదని నిలదీశారు. ఢిల్లీలో కాంగ్రెస్ మహాధర్నా చూసైనా కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. మోడీ సర్కార్ బిల్లులకు ఆమోదం తెలిపే వరకు మా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## ట్రంప్ అదనపు సంకాలపై మండిపడ్డ భారత్

అసమంజసమైనవిగా భారత విదేశాంగశాఖ తన ప్రకటనలో పేర్కొంది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. రష్యా నుంచి భారత్ చమురు దిగుమతులను అమెరికా లక్ష్యంగా చేసుకుంది. ఈ వ్యవహారంపై మా వైఖరిని ఇప్పటికే స్పష్టం చేశాం. మార్కెట్ అంశాలపై ఆధారపడే మా దిగుమతులు ఉన్నాయి. 140 కోట్లమంది దేశ ప్రజల ఇంధన భద్రతను నిర్ధార్ధరించడం మా బాధ్యత. ఇతర అనేక దేశాలు తమ సొంత ప్రయోజనాల కోసం చర్యలు తీసుకుంటున్నప్పటికీ.. భారత్‌పై అదనపు సుంకాలను విధించాలని అమెరికా నిర్ణయించడం దురదృష్టకరం. ఈ చర్యలు అన్యాయం, అసమంజసమైనవని పునరుద్ఘాటిస్తున్నాం. మా జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం అని భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు జరుపుతున్న భారత్‌పై మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు– అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకం విధించారు. దీంతో భారత్ నుంచి దిగుమతయ్యే ఉత్పత్తులపై 50 శాతం సుంకం వర్తించనుంది. ఈ మేరకు బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు. రష్యా చమురు కొనుగోళ్ల విషయంలో అక్కసు వెళ్లగక్కుతున్న ట్రంప్.. 24 గంటల్లో భారత్‌పై భారీ టారిఫ్ వేస్తానని మంగళవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజా చర్యలు తీసుకున్నారు. ఇదిలావుంటే తాజా పరిణామంపై కాంగ్రెస్ స్పందించింది. నరేంద్ర మోదీ మిత్రుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మొత్తంగా 50 శాతం సుంకం విధించారని తెలిపింది. ట్రంప్ నిరంతరం మన దేశంపై చర్యలు తీసుకుంటు–న్నా.. ప్రధాని మోదీ మాత్రం కనీసం ఆయన పేరును కూడా ప్రస్తావించడం లేదంటూ విమర్శించింది. ఇప్పటి–కై–నా ప్రధాని మోదీ ధైర్యం చూపించాలని, ట్రంప్ చర్యలకు తగిన సమాధానం ఇవ్వాలని కోరుతూ 'ఎక్స్'లో పోస్టు పెట్టింది.

## ప్రధాని మోడీ చైనా పర్యటన ఖరారు

**న్యూఢిల్లీ,ఆగస్ట్6(ఆర్ఎన్ఎ):**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చైనా పర్యటన ఖరారైంది. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకూ.. రెండు రోజుల పాటూ చైనాలో ప్రధాని పర్యటించనున్నారు. అక్కడ టియాంజిన్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఇక చైనా పర్యటన అనంతరం ప్రధాని మోదీ జపాన్ పర్యటనకు వెళ్లనున్నారు. 2019 గాల్వాన్ ఘటన తర్వాత ప్రధాని మోదీ చైనా పర్యటకు వెళ్తుండటం ఇదే తొలిసారి. మరోవైపు భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అదనపు సుంకాల వేళ మోదీ చైనా పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది.

## బిసి రిజర్వేషన్ల పేర డ్రామా

**- భాజపా ఎంపీ డీకే అరుణ విమర్శలు**

**హైదరాబాద్,ఆగస్ట్6( వెలుతురు):**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని భాజపా ఎంపీ డీకే అరుణ డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక భాజపాను నిందిస్తోందంటూ మండిపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని.. అందుకే బీసీ రిజర్వేషన్ల పేరుతో మరోసారి డ్రామాలు చేస్తోందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటమి భయం పట్టుకుందని, అందుకే భాజపాపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు లేదని భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. రాష్ట్ర భాజపా కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో బిల్లు పెట్టి.. దిల్లీలో ధర్నా చేస్తారని తాము అసెంబ్లీలోనే చెప్పామని వ్యాఖ్యానించారు. ముస్లిం రిజర్వేషన్ల విషయంలో ఇప్పటికీ కాంగ్రెస్ స్పష్టత ఇవ్వట్లేదు. తెలంగాణ వచ్చినప్పుడు బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఉండేవి.. ఇప్పుడు ముస్లింలకు 10శాతం ఇస్తే బీసీలకు వచ్చేది 32 శాతమే.. అంటే గతం కంటే 2 శాతం తక్కువ. తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్లను ఎక్కడ అమలు చేస్తున్నారో రాహుల్ గాంధీ చెప్పాలి. రిజర్వేషన్లను ముస్లింలకు కట్టబెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. దిల్లీలో కాంగ్రెస్ చేస్తోన్న ధర్నా బీసీల కోసం కాదు.. ఆ ధర్నాలో బీసీలు లేరు. అసెంబ్లీ సమావేశాల్లో బీసీ సబ్‌ఎ÷–లాన్‌పై ఒత్తిడి తెస్తాం‘అని ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు.

## రేవంత్ కృషి అభినందనీయం: సుప్రియా సులే

**న్యూఢిల్లీ,ఆగస్ట్6( వెలుతురు):**

రేవంత్ కృషి అభినందనీయం అని ఎంపి సుప్రియా సులే అన్నారు. ఆయన బిసిల పక్షాన చేస్తున్న పోరాటానికి మద్దతు ప్రకటించారు. సీఎం అవుతానని రేవంత్‌రెడ్డి ఎప్పుడూ చెప్పలేదని.. కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని మాత్రమే చెప్పారని ఎన్సీపీ (ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలే అన్నారు. ఒక కార్యకర్త.. జీరో నుంచి సీఎం వరకు ఎదిగారని చెప్పారు. దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ల అంశంపై చేపట్టిన ధర్నాకు సుప్రియా సూలే, డీఎంకే ఎంపీ కనిమొళి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సుప్రియా సూలే మాట్లాడారు. వంచితులు, పీడితుల తరఫున రేవంత్‌రెడ్డి పోరాడుతున్నారు. దేశంలో తొలిసారి 69 శాతం రిజర్వేషన్లను కరుణానిధి అమలుచేశారు. అంబేడ్కర్ మాదిరిగానే కరుణానిధి పేరు సువర్ణాక్షరాలతో లిఖిస్తారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో రేవంత్‌రెడ్డి పేరు కూడా చిరస్థాయిగా నిలిచిపోతుంది. కాంగ్రెస్‌తో శరద్‌పవార్‌కు మంచి అనుబంధం ఉంది. కాంగ్రెస్‌కు మా పార్టీ అండగా నిలుస్తుందని సుప్రియా సూలే అన్నారు.

# పార్టీ ఆదేశాల మేరకు పనిచేశా

ఉండాలంటే.. స్వేచ్ఛ ఉన్న పార్టీ తనకు కావాలని పేర్కొన్నారు. తొందరలో తన దారి ఏమిటో నిర్ణయిస్తానని స్పష్టం చేశారు. బుధవారం నాగర్ కర్నూలులో గువ్వల బాలరాజు విలేకర్లతో మాట్లాడుతూ.. అసమర్థ నాయకత్వం కుట్రలు చేసి తనను ఓడించిందంటూ బీఆర్ఎస్ పార్టీపై మండిపడ్డారు. అన్యాయాన్ని ఎదిరించే పాత్రను ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ పోషించడం లేదన్ని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తలకు కష్టకాలంలో పార్టీ అధినాయకత్వం అండగా ఉండాలని అభిప్రాయపడ్డారు. ప్రజలు ఏమి ఆశిస్తున్నారో అది చేయకుండా.. అధికార, ప్రతిపక్ష పార్టీలు మాటల యుద్ధం చేసుకుంటున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జీబీఆర్ రూ. 100 కోట్లకు అమ్ముడు పోలేదని స్పష్టం చేశారు. గువ్వల బాలరాజు అంటేనే ఒక సెన్సేషన్..జీబీఆర్ ఉన్నది ఉన్నట్టుగా మాట్లాడకూడదంటే ఒప్పుకోడంటూ తన అభిప్రాయాన్ని ఈ సందర్భంగా కుండ బద్దలు కొట్టారు. తనతో కలిసి రవాలంటూ ప్రజలకు ఈ సందర్భంగా గువ్వల బాలరాజు పిలుపునిచ్చారు. భారత రాష్ట్ర సమితికి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆగస్ట్ 4వ తేదీ అంటే సోమవారం రాజీనామా చేశారు. ఆ రాజీనామా లేఖను ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు పంపారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా బాలరాజు ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఆ పదవికి సైతం ఆయన రాజీనామా చేశారు. బిఆర్ఎస్‌కి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సోమవారం రాజీనామా చేశారు. ఆ రాజీనామా లేఖను ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు పంపారు. ఆ లేఖలో ఆయన కీలక విషయాలను ప్రస్తావించారు. పార్టీకి కు రాజీనామా నిర్ణయం అంత ఈజీగా తీసుకున్నది కాదన్నారు. ఎంతో ఆలోచించి.. ఎన్నో విషయాలను పరిగణలోకి తీసుకుని అనంతరం బాధతో పార్టీని వీడుతున్నట్లు– ఆ లేఖలో పేర్కొన్నారు. అయితే గత రెండు దశాబ్దాలుగా కేసీఆర్ నాయకత్వంలో పని చేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఆ సమయంలో తాను ఎన్నో విషయాలు నేర్చుకున్నానని పేర్కొన్నారు. కేసీఆర్ వల్లే తాను ఈ స్థాయికి వచ్చానని స్పష్టం చేశారు. కష్ట సమయంలో పార్టీని వీడడం బాధగా ఉన్నా.. భవిష్యత్తు కోసం తప్పడం లేదంటూ ఆ లేఖలో గువ్వల బాలరాజు వివరించారు. మరోవైపు.. గువ్వల బాలరాజు ఆడియో అంటూ ఒక కథనం మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అదీకాక మరికొద్ది రోజుల్లో భారతీయ జనతా పార్టీ కండువా కప్పుకోనున్నారన ప్రచారం సాగుతోంది. ఆయనతో పార్టీ బీఆర్ఎస్ పార్టీని వీడిన మాజీ ఎమ్మెల్యేలు ఇద్దరు సైతం గువ్వల బాలరాజు బాటలోనే నడవనున్నారనే ఒక చర్చ సైతం సాగుతోంది. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా బాలరాజు ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఆ పదవికి సైతం ఆయన రాజీనామా చేశారు.

## యూపిఐ పేమెంట్లకు ఛార్జీలు తప్పవా?

**ముంబై,ఆగస్ట్ 6( వెలుతురు):**

యూపీఐ సర్వీసులు ఎప్పటికీ ఉచితంగానే అందుబాటులో ఉంటాయా? అన్న ప్రశ్నకు రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పందించారు. ఎంపీసీ నిర్ణయాల ప్రకటన తర్వాత ఆయన మీడియాతో ఆయన మాట్లాడారు. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను నడిపేందుకు అయ్యే ఖర్చును కాలక్రమేణా ఎవరైనా భరించాల్సి ఉంటుందన్నారు. యూపీఐ సర్వీస్‌లు ఎప్పుడూ ఉచితంగానే అందుబాటులో ఉంటాయన్న విషయం తాను చెప్పలేనన్నారు. ఆపరేషన్‌కు సంబంధించిన ఖర్చులు ఉన్నాయని.. ఖర్చును ఎవరైనా భరించాల్సి ఉంటుందన్నారు. ఎవరు చెల్లిస్తారనేది ముఖ్యమని.. కానీ ఎవరు చెల్లిస్తున్నారనే ముఖ్యం కాదన్నారు.

ఈ మోడల్ స్థిరత్వం, సమష్టిగా, వ్యక్తిగతంగా ఆపరేషన్ కోసం చెల్లింపులు ముఖ్యమన్నారు. యూపీఐ వ్యవస్థపై విధిస్తున్న చార్జీలపై నివేదికల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

# ఢిల్లీ ధర్నా - బీసీల కోసం కాదు, రాజకీయ హంగామా కోసం

**డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు మాజీ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్**




**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 06:**
తెలంగాణ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు సోమజిగూడలో బుధవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ "ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రత్యేకంగా ఒక Writ of Mandamus వేసి, సుప్రీంకోర్టు ద్వారా బిల్లులపై త్వరిత నిర్ణయం తీసుకునే మార్గం ఉంది. లీగల్‌గానే వెళ్లి సమస్య పరిష్కరించుకునే మార్గం ఉన్నప్పటికీ ఎందుకు ఈ రాజకీయ డ్రామాలు? ఎందుకు ఈ హంగామా? ఇది బీసీల హక్కుల కోసం పోరాటం కాదు, పార్టీ అగ్రనాయకత్వం దృష్టిలో పడే పబ్లిసిటీ స్టంట్ మాత్రమే" అని తెలంగాణ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు ప్రశ్నించారు. "సుప్రీంకోర్టు తమిళనాడు తీర్పు నేపథ్యంలో, రాష్ట్రపతి ఆర్టికల్ 143(1) కింద సుప్రీంకోర్టుకు పంపి 14 కీలక ప్రశ్నలకు సమాధానం కోరారు. అయినప్పటికీ, సుప్రీంకోర్టును ఆశ్రయించి న్యాయం పొందడానికి వీలుంది. కాగా, ఇందుకు భిన్నంగా జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ నాటకం తప్ప వేరే ఏమీకాదు" అని వకుళాభరణం విమర్శించారు.

### బుసాని కమిషన్ - జస్టిస్ రెడ్డి కమిటీకి వేరే రీతీ, వేరే నీతి!

"స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలు చేయడానికి బుసాని డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఆధారమే సరిపోతే, ఆ నివేదికను స్వీకరించడానికి సీఎం, మంత్రులు సమయం కేటాయించలేదు. చివరికి బుసాని కమిషన్ తన నివేదికను ఎటువంటి ప్రచారం లేకుండా చీఫ్ సెక్రటరీకి సమర్పించాల్సి వచ్చింది. కానీ అదే సమయంలో జస్టిస్ సుధర్శన్ రెడ్డి వర్కింగ్ గ్రూప్ నివేదిక స్వీకరించడానికి సీఎం, డిప్యూటీ సీఎం, కొందరు మంత్రులు ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీకి వెళ్లారు. ఈ వ్యత్యాసం ఎందుకు? బుసాని కమిషన్, జస్టిస్ రెడ్డి కమిటీకి ప్రభుత్వం చూపిన ఈ తేడా రేవంత్ ప్రభుత్వ బీసీల పట్ల ఉన్న ప్రతికూల వైఖరికి నిదర్శనం" అని ఆయన మండిపడ్డారు.

### కాళేశ్వరం కమిషన్‌కి 16 నెలలు - బీసీల భవిష్యత్తుకు మాత్రం 'తూతూ మంత్రం' ఎందుకు?

"కాళేశ్వరం ప్రాజెక్టుపై 'సమగ్ర అధ్యయనం' చేశామని 16 నెలలు పట్టిందని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం, కోట్లాది బీసీల భవిష్యత్తును నిర్ణయించే అధ్యయనాన్ని మాత్రం కొన్ని రోజుల్లోనే ముగించింది. అంతేకాదు, ఈ ప్రక్రియలో నియమించిన కమిషన్‌లకు సమగ్ర పరిశీలన చేయడానికి అవసరమైన సమయమూ ఇవ్వలేదు. ఉదాహరణకు, బుసాని వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలోని డెడికేటెడ్ కమిషన్‌కు కేవలం ఒక నెలలో నివేదిక ఇవ్వాలని గడువు పెట్టారు. ఆయన నియామకానికి సంబంధించి జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు GO No.49లో ఇదే స్పష్టంగా ఉంది. నిజంగా నీ బుసాని కమిషన్ నివేదికలు సమగ్ర అధ్యయనం లేకుండానే సమర్పించారా? ఆ నివేదికల జాడ ఎక్కడ? పబ్లిక్ డొమైన్‌లో ఎందుకు ఉంచలేదు? కాళేశ్వరం రిపోర్టు మాత్రం ప్రభుత్వానికి అవసరమైన భాగం సంక్షిప్తంగా వెంటనే విడుదల చేశారు. కానీ బీసీల జీవితాలపై కీలక నివేదికలు? అవి బయట పెట్టడం ఎందుకు లేదు? మొత్తం సర్వే SEEEPC నివేదిక కులాల వారీగా ఎక్కడ? జస్టిస్ సుధర్శన్ రెడ్డి కమిటీ నివేదిక ఎక్కడ? ఈ కమిషన్‌లకు ఉన్న చట్టబద్ధతేమిటి? ఇవన్నీ చూస్తే బీసీ రిజర్వేషన్ల పేరుతో వాస్తవ చర్య కంటే ప్రస్తుత రాజకీయ హంగామా, మోసపూరిత ప్రదర్శనలు ఎక్కువ చేస్తున్నట్టు తేలిపోతోంది. కోట్లాది ఆశలు, కోట్లాది ప్రాణాలకు సంబంధించిన ఈ కీలక అంశంలో ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం క్షమించరానిది. ఒకవైపు బీసీల రిజర్వేషన్ల అంశాన్ని రాజకీయ మైకింగ్ షోలా మార్చి పబ్లిసిటీ కోసం వాడుకుంటూనే, వాస్తవ పరిష్కారం కోసం ఏ ఒక్క చట్టబద్ధ చర్య కూడా తీసుకోకపోవడం ప్రభుత్వ అసలు రంగును బయటపెడుతోంది," అని ఆయన మండిపడ్డారు.

### తమిళనాడు తీర్పు - రాష్ట్రపతి, గవర్నర్‌ల అధికారానికి గట్టి గీతలు

"ఇటీవల సుప్రీంకోర్టు తమిళనాడు కేసులో గవర్నర్‌లకు పాకెట్ వెటో హక్కు లేదని, నిరవధికంగా బిల్లులను నిలిపివేయరాదని స్పష్టం చేసింది. కాగా, ఈ తీర్పు వెలుగులో రాష్ట్రపతి రిఫరెన్స్ కూడా న్యాయపర పరిమితుల్లోనే ఉండాలని స్పష్టమైన చర్చ జరగాలి," అని డా. వకుళాభరణం అన్నారు.

### ప్రజల హక్కులకు చట్టపరమైన మార్గమే నిజమైన దారి

"బీసీ రిజర్వేషన్లు మైకింగ్ షోలు, పబ్లిక్ రిలేషన్స్ వ్యాయామాలతో సాధ్యం కాదు. కాగా, ప్రభుత్వం నిజాయితీగా ముందుకు రావాలంటే అన్ని నివేదికలను ప్రజల ముందుంచాలి, చట్టబద్ధమైన కమిషన్‌ను నియమించి దాని సిఫారసులపై వెంటనే చర్యలు చేపట్టాలి. హక్కులు నినాదాలతో రావు, కోర్టుల ద్వారానే వస్తాయి" అని ఆయన స్పష్టం చేశారు.

### ఏఐసీసీ షోకేస్ - వాస్తవం వర్సెస్ ప్రచారం

"ఢిల్లీ ధర్నా ఏఐసీసీ దృష్టిలో పడటానికి చేసిన పబ్లిక్ రిలేషన్స్ వ్యాయామం మాత్రమే. నిజమైన పోరాటం సుప్రీంకోర్టులో జరగాలి, రేవంత్ ఢిల్లీ ప్రెజెంటేషన్‌లు లేదా స్టేజ్ చేసిన ధర్నాలు కాదు," అని డా. వకుళాభరణం ఎద్దేవా చేశారు. "బీసీ రిజర్వేషన్ల అసలు పోరాటం కోర్టుల ద్వారానే సాధ్యంబీ రాజకీయ నాటకాలతో కాదు" అని ఆయన తేల్చి చెప్పారు. ఈ ప్రెస్‌మీట్‌లో రాష్ట్ర బీసీ ఐక్య వేదిక అధ్యక్షుడు కాటం నర్సింహ యాదవ్, జాతీయ బీసీ అధ్యయన వేదిక కన్వీనర్ ఎం. మారుతీ ప్రసాద్, రాష్ట్ర బీసీ నాయకులు అంబటి సుధాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంధ్యథియేటర్ తొక్కిసలాట ఘటన

**- తెలంగాణ సిఎస్‌కు ఎన్‌హెచ్‌ఆర్‌సి నోటీసు**



**హైదరాబాద్,ఆగస్ట్6( వెలుతురు):**
అల్లు అర్జున్ పుష్ప-2' సినిమా విడుదల సందర్భంగా హీరో అల్లు అర్జున్ అతిథిగా వచ్చారు. దీంతో తమ అభిమాన హీరోను చూస్తేందుకు వేల సంఖ్యలో ఫ్యాన్స్ అక్కడకు వచ్చారు. ఈ క్రమంలో తొక్కిసలాట జరిగి.. ఒక మహిళ ప్రాణాలు కోల్పోయింది. తాజాగా ఈ ఘటనకు సంబంధించి తెలంగాణ సిఎస్‌కు జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) షోకాజ్ నోటీసులు జారీ చేసింది. సంధ్య థియేటర్ ఘటన దర్యాప్తుపై ఎన్‌హెచ్‌ఆర్‌సి అసహనం వ్యక్తం చేసింది. ఈ ఘటనపై పోలీసులు సమర్పించిన నివేదికపై అసంతృప్తి తెలిపింది. బాధిత కుటు-ంబానికి పరిహారం రూ.5 లక్షలు ఇచ్చేలా ఆదేశాలు ఎందుకు ఇవ్వకూడదో చెప్పాలని కమిషన్ అడిగింది. షోకు పోలీసులు అనుమతి లేదని రిపోర్టులో తెలిపారని.. అనుమతి లేకుంటే నటు-డు, అభిమానులు ఎందుకు వచ్చారో తెలియట్లేదు అని పేర్కొంది. ముందే చర్యలు తీసుకుంటే తొక్కిసలాట జరిగేది కాదని తెలిపింది. పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి ఆరు వారాల్లో మరో నివేదిక ఇవ్వాలని.. దర్యాప్తు నిష్పక్షపాతంగా చేయాలని హైదరాబాద్ సిపికి ఆదేశాలు జారీ చేసింది.

# బీసీలకి బీజేపీ, బీఆర్ఎస్ మోసం చేస్తే ఊరుకునేది లేదు

**- జంతర్ మంతర్ బీసీ ధర్నాలో కేంద్రాన్ని నిలదీసిన మంత్రి కొండా సురేఖ**

**- పవర్ ఫుల్ ప్రసంగం ఇచ్చిన మంత్రి సురేఖ**

**- మంత్రి స్పీచ్ ఇస్తున్న సమయంలో దద్దరిల్లిన సభా ప్రాంగణం**

**ఢిల్లీ వెలుతురు ఆగస్టు 06 :**
కొండా సురేఖ, జంతర్ మంతర్, ఢిల్లీ పాయింట్స్
కాంగ్రెస్ పార్టీ తొలి నుంచి బడుగు, బలహీనవర్గాలకు బాసటగా నిలిచింది. ఇప్పుడూ కూడా నిలుస్తూనే ఉన్నది. ఇది నేను స్వీయ అనుభవంతో చెబుతున్న. ఎందుకంటే, ఒక బీసీ బిడ్డగా సరిగ్గా 30 ఏండ్ల క్రితం.. ఎంపీటీసీగా నా రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టిన. అటు తర్వాత ఎంపీపీగా.. ఎమ్మెల్యేగా.. మంత్రిగా నేను ఈ స్థాయికి వచ్చానంటే సోషల్ జస్టిస్ మీద కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధే కారణం. కాంగ్రెస్ పార్టీ తొలి నుంచి వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, సాధికారితకు కట్టుబడి ఉంది. కామరాజ్ నాడార్, నిజలింగప్ప వంటి బీసీ నేతలు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా చేయడంతో పాటు ఏఐసీసీ అధ్యక్షులుగానూ పని చేశారు. వేరే ఏ పార్టీలోనూ బీసీలకు ఇంతటి ప్రాధాన్యత కల్పించిన దాఖలాలేదు. ఉమ్మడి రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తెలంగాణ ప్రాంతానికి చెందిన వి.హనుమంతరావు, కేశవరావు, మల్లికార్జున్, డి.శ్రీనివాస్ లను నియమించింది కాంగ్రెస్? పార్టీ. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా పీసీసీ అధ్యక్షునిగా ఒక బీసీ నేతకి ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. ప్రస్తుతం పీసీసీ అధ్యక్షునిగా బీసీ బిడ్డ మహేశ్ కుమార్ గౌడ్ ఉన్నారు.





కవిత ధర్నా చేయడం పెద్ద జోక్ బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మహిళలకు మంత్రి పదవి ఇవ్వలేదు అప్పుడు ఎందుకు మాట్లాడటం లేదు ఉనికి కోసం కొన్ని రోజులు బతుకమ్మ,జాగృతి అని ఇప్పుడు బిసి ఉద్యమం అంటుంది కవిత కవిత మాటలు దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉన్నాయి రాహుల్ గాంధీ హామీ ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ 42% రిజర్వేషన్ ఇవ్వాలి అని కులగణన చేయడం జరిగింది బిల్లు అసెంబ్లీలో ప్రవేశ పెట్టినపుడు బిజెపి ఎమ్మెల్యేలు మద్దతు తెలిపారు బీసీ రిజర్వేషన్ల పై కేంద్రం నుంచి 3 నెలలుగా ఎలాంటి స్పందన లేదు ప్రధాని మోడీ బిసి అని చెప్పుకుంటాడు బిసి ల బిల్లుపై మాట్లాడరు రాహుల్ గాంధీ పోరాటం వల్లే జనగణన లో కులగణన జరుగుతుంది అన్ని రాష్ట్రాల్లో కుల గణన చేయాలి అని డిమాండ్ వస్తోంది 42% బిల్లు ఆమోదం తెలిపే వరకు పోరాటం చేద్దాం బండి సంజయ్ బిసి బిడ్డ అంటాడు ఎందుకు బిల్లు గురించి మాట్లాడటం లేదు. ఎంత జనాభాకు అంత వాటా.. (జితనీ ఆబాదీ.. ఉతనీ హిస్సేదారీ) ఉండాలని కాంగ్రెస్ పార్టీ బలంగా కోరుకుంటోంది. ఇది మా నాయకుడు రాహుల్ గాంధీ గారి ఆశ, ఆకాంక్ష. ఆయన దేశమంతా భారత్ జోడో యాత్ర చేసినప్పుడు కులగణన చేస్తామని హామీనిచ్చారు. ఆయన ఆశయం మేరకు తెలంగాణలో ఏర్పడ్డ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో కుల గణన చేసి చూపించింది. తెలంగాణలో కాంగ్రెస్? ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిరంజన్ ఛైర్మన్‌గా బీసీ కమిషన్‌ను నియమించింది. కుల గణన సర్వే కోసం ప్రత్యేక కమిషన్ (డెడికేటెడ్ కమిషన్) ను నియమించింది. విజయవంతంగా సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వే పూర్తి చేసింది. దాని ఆధారంగా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు, విద్యా, ఉపాధి రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రెండు బిల్లులను శాసనసభలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తే వాటిని ఆమోదించకపోవడం దారుణం. ఈ బీసీ కుల సర్వే కోసం సుమారు లక్ష మంది దాదాపు 50 రోజుల పాటు ఇంటింటికి తిరిగి సమగ్రంగా సమాచారం సేకరించారు. సర్వేను ఫెయిల్ చేయాలనే ఉద్దేశంతో కేసీఆర్, కేటీఆర్ అండ్ టీం క్యాస్ట్? సర్వేలో పాల్గొనలేదు. సర్వే జరుగుతున్నప్పుడు విషం చిమ్మారు.. బీసీలకు న్యాయం జరగడమే వాళ్ళకు ఇష్టం లేనట్టు ప్రవర్తించారు. సర్వే జరిగి బిల్లులు అసెంబ్లీలో పెట్టిన తర్వాత ఆ లెక్కలు బయటకు వస్తుండడంతో తమ రాజకీయ పీఠాలు కదిలిపోతున్నాయనే భయం కేసీఆర్ కుటుంబ సభ్యుల్లో నెలకొంది. అందుకే, బీసీ రిజర్వేషన్లకు మద్ధతు ఇచ్చారు. ఆఖరికి బీజేపీ పార్టీ కూడా అసెంబ్లీలో బిల్లు పెట్టిన సందర్భంగా మద్ధతు ఇచ్చారు. ఇప్పుడు మాత్రం ఇటు బీఆర్ఎస్ మౌనం వహిస్తున్నది. బీజేపీ ముస్లింలను తీసివేస్తే బిల్లు మద్ధతు ఇస్తామంటూ కొత్త రాగం ఎత్తుకోవడం దారుణం. అదే సమయంలో మేము బీజేపీ వాళ్లను అడుగుతున్నం.. ప్రధాని మోడీ సొంత రాష్ట్రం గుజరాత్, ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తరప్రదేశ్, వాళ్ళ మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ ఉన్న మహారాష్ట్రలో ముస్లింలకు రిజర్వేషన్లు ఉన్నాయి. మరి అక్కడ కూడా తీయాలని బీజేపీ డిమాండ్ చేయగలదా అని సూటిగా ప్రశ్నిస్తున్నం. బీసీ అధ్యక్షుడిగా ఉన్న బీసీ బిడ్డ బండి సంజయ్? ను అకస్మాత్తుగా తీసివేసి.. ఆయన తీసివేస్తున్నప్పుడు కూడా ఎటువంటి కారణం చెప్పకుండా పక్కనబెట్టి.. ఒక ఓసీ అధ్యక్షుడు ఇచ్చిన చరిత్ర ఆ పార్టీది. అటువంటి వాళ్ళు బీసీల సాధికారిత గురించి మాట్లాడుతారని మేము అనుకోవడం లేదు. అయితే, ఈ రెండు పార్టీలు అసెంబ్లీలో మద్దతు ఇచ్చి... ఇప్పుడు వ్యతిరేక వైఖరి అవలంభించడాన్ని మేము తీవ్రంగా తప్పుబడుతున్నం. బీసీ బిల్లుపై గల్లీలో ఓకే.. ఢిల్లీలో నాట్ ఓకే అంటే కుదరదు. ఇదివరకు చెప్పినట్టు మాది బీసీల సంక్షేమం కోరే పార్టీ.. కాంగ్రెస్‌లో బీసీలు రాష్ట్ర, జాతీయ పార్టీ అధ్యక్షులయ్యారు.. అనేక రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులయ్యారు. భవిష్యత్తులోనూ అవుతారు.. బీజేపీ, బీఆర్ఎస్‌లో ఎప్పటికైనా ఒక బీసీ అధ్యక్షుడు కాగలరా? పదేళ్ల పాటు బీసీలను విస్మరించిన బీఆర్ఎస్ నాయకులు శాసనసభ ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు బీసీ బంధును తెరపైకి తెచ్చి.. బీసీలను మోసం చేసే ప్రయత్నం చేశారు. కానీ, ఎవరూ నమ్మలేదు. బీఆర్ఎస్ డీఎన్ఏలోనే బీసీ వ్యతిరేకత... బీసీలపై ద్వేషం ఉంది. బీసీ నేత నరేంద్రను అవమానకరంగా పార్టీ నుంచి పంపించి వేశారు.. ఆ తర్వాత విజయశాంతిని అలానే చేశారు. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి పార్టీలో ఉన్న ఈటల రాజేందర్‌ను ఎక్కడా తమ పీఠానికి ముప్పు అవుతారోననే భావనతో అవమానకరంగా పార్టీ నుంచి గెంటివేశారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావానికి తన నివాసం జలదృశ్యాన్ని ఇచ్చిన కొండా లక్ష్మణ్ బాపూజీ మరణిస్తే కనీసం నివాళులర్పించేందుకు కేసీఆర్ వెళ్లలేదు. గొర్రెల పంపిణీ పేరుతో గొల్ల కురుమలను, చేపల పేరుతో గంగపుత్రులు, ముదిరాజ్‌లను, చేనేత వర్గాలను మోసం చేసిన నీచ చరిత్ర బీఆర్ఎస్‌ది. బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగా మాత్రమే కేసీఆర్ కుటుంబం చూసింది.. తాత్కాలిక తాయిలాలు ఎరగా వేసి మోసం చేశారు. కాంగ్రెస్ హయాంలో బీసీ సబ్ ప్లాన్ ఉండగా... బీఆర్ఎస్ హయాంలో దానిని ఎత్తివేశారు. గత పదేళ్లో బీసీ సంక్షేమానికి రూ.లక్ష కోట్లు కేటాయించినట్లు చూపించి.. అందులో చారాణా వంతు నిధులు ఖర్చు పెట్టలేదు. ఎంబీసీ కార్పొరేషన్ ను ఏర్పాటు చేశామంటూ హడావుడి చేసి రూపాయి కూడా ఇవ్వలేదు. బీసీ కార్పొరేషన్లను నిర్వీర్యం చేశారు.. కార్పొరేషన్ల ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేదు. రుణాలు ఇస్తామంటూ రెండు సార్లు బీసీల నుంచి దరఖాస్తులు స్వీకరించి రూపాయి కూడా ఇవ్వలేదు. బీసీలపై బీఆర్ఎస్ నేతలకు నిజంగా ప్రేమ ఉంటే సమగ్ర కుటుంబ సర్వేలో కులాల సమాచారం సేకరించి కూడా ఎందుకు బయటపెట్టలేదు. ఆ సర్వే సమాచారాన్ని కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు తమ రాజకీయ అవసరాల కోసం ఉపయోగించుకున్నారే తప్ప బీసీల అభ్యున్నతి కోసం ఉపయోగించలేదు. నిజంగా కేసీఆర్‌కు బీసీలపై ప్రేమ ఉంటే తన హయాంలో సేకరించిన సమాచారాన్ని బయటపెట్టి.. బీసీల అభ్యున్నతికి వినియోగించేవాడు.. అవేం లేవు కాబట్టే సర్వే తన ఇంటిలో దాచుకున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బీసీల అభ్యున్నతిపై ప్రత్యేక దృష్టి సారించాం. గౌడన్నల రక్షణ కోసం కాటమయ్య రక్షణ కవచాలను (కిట్) అందించాం. గీత కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే అందించే పరిహారాన్ని రూ.5 లక్షలకు పెంచాం. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత యాదవ సామాజిక వర్గానికి చెందిన యువ నాయకుడు అనిల్ కుమార్‌కు రాజ్యసభ ఎంపీగా అవకాశం ఇచ్చింది. గతంలోనూ చేనేత వర్గానికి చెందిన సామాన్య కార్యకర్త రాపోలు ఆనంద భాస్కర్‌ను కాంగ్రెస్ రాజ్యసభకు పంపింది. తెలంగాణ నుంచి బీసీ వర్గానిక చెందిన పి.శివశంకర్, మల్లికార్జున్ కేంద్ర మంత్రులు పని చేశారు. బీసీల అభ్యున్నతి... బీసీ సాధికారిత కాంగ్రెస్‌తోనే సాధ్యం. చరిత్ర చెబుతున్నది ఈ సత్యం.. వర్తమానం కూడా అదే సత్యాన్ని చెబుతున్నది. ఇక 42 శాతం రిజర్వేషన్లలో ముస్లింలు ఉంటే తప్పేంటి అని నేను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని అడుగుతున్నాను ముస్లింలు మనుషులు కాదా అని ప్రశ్నిస్తున్న రాష్ట్రపతి ఒక ఎస్టీ మహిళ , విధవ కాబట్టి ఆమెను పార్లమెంట్ ప్రారంభోత్సవానికి మోడి పిలవలేదు.

## బిసి రిజర్వేషన్లపై మీకెందుకు కక్ష

అన్నారు. హైదరాబాద్‌లో, తెలంగాణలో చేస్తే తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు మాత్రమే ఉంటుంది. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేస్తే దేశ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు ఇస్తున్నారు. అదే విధంగా ఇండియా కూటమి పార్టీలు, నేతలు కూడా మద్దతు ఇస్తున్నారు. తెలంగాణ కోసం పార్లమెంటులో మోదీ సర్కార్?తో కొట్లాడుతామని ధర్నాకు వచ్చి అండగా నిలిచారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జోడో యాత్ర చేసి దేశానికి రాహుల్ హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో కులగణన చేస్తామని తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారని అంటూ, ఆ హామీ మేరకు 42శాతం చట్టం చేశామని అన్నారు. కామారెడ్డిలో 42 శాతం బీసీ డిక్లరేషన్ ఇచ్చాం. రాహుల్ గాంధీ, సిద్ధరామయ్య కామారెడ్డిలో హామీ ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఏ ఒక్క ముఖ్యమంత్రి చేయని సాహసం మేము చేశాం. కేబినెట్ మంత్రులు నాకు అండగా నిలిచి 300 మంది సీఎంలు చేయలేని పనిని చేసే అవకాశం నాకు కల్పించారు. దేశానికే ఆదర్శంగా నిలబడటానికి తెలంగాణ సీఎంగా నాకు అవకాశం వచ్చింది. రాహుల్ గాంధీ సందేశాన్ని అందిపుచ్చుకుని.. జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. మోడీ సర్కార్ బిల్లులకు ఆమోదం తెలిపే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ, భాజపా నేతలు బీసీ రిజర్వేషన్ బిల్లులను అడ్డుకొని బలహీనవర్గాలకు అన్యాయం చేస్తున్నారని రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు ఇస్తామంటే గుజరాత్ వారికి కడుపుమంట ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. గల్లీలో ఉండలేక దిల్లీలోనే తేల్చుకుందామని 'చలో దిల్లీ' చేపట్టామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలాగైనా సాధిస్తామన్నారు. దిల్లీలో ధర్నాకు వంద మంది ఎంపీలు, ఇండియా కూటమి పార్టీలు మద్దతు ఇచ్చాయన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం 4 కోట్ల మంది ముక్త కంఠంతో విజ్ఞప్తి చేశారు. జంతర్ మంతర్ వేదికగా మోదీ, ఎన్డీయేకు సవాల్ విసురుతున్నా. మా డిమాండ్‌ను ఆమోదిస్తారా?మిమ్మల్ని గద్దె దించాలా? మా ఆలోచనలు, బిల్లులను తుంగలో తొక్కే అధికారం మీకు ఎవరిచ్చారు? మోదీ మన బద్ధశత్రువు.. బలహీనవర్గాలకు న్యాయం చేసే ఆలోచన ఆయనకు లేదు. ఆయన మోచేతి నీళ్లు తాగే కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రామచంద్రరావుకు ఏమైంది?తెలంగాణలో మీరు బలహీనవర్గాలను ఓట్లు అడగలేదా?ప్రజలతో మీ అవసరం తీరిపోయిందా?పేరు బంధం తెగిన తెరాస పేగు బంధం కూడా తెలంగాణతో తెగిందా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈసందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై మరోసారి విరుచుపడ్డారు సీఎం రేవంత్ రెడ్డి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పిస్తే.. ఆ రెండు పార్టీలు మోకాలడ్డేస్తున్నాయని ఫైర్ అయ్యారు. బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీలో మేం బిల్లులు ఆమోదిస్తే.. మా బిల్లును తుంగలో తొక్కే హక్కు మీకు ఎవరిచ్చారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీ పేరుతో కాంగ్రెస్ డ్రామాలేస్తుందని డ్రామారావు అంటుండు. కానీ డ్రామాలు ఆడేదే కల్వకుంట్ల ఫ్యామిలీ అని తెలంగాణ రాష్ట్రమంతా తెలుసని రేవంత్ కౌంటర్ ఇచ్చారు. డ్రామా మీ కుటుంబంలో ఉంటే.. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే చిత్తశుద్ధి మాకుందన్నారు. మీ ఇంట్లనే పరిస్థితి సక్కగ లేదు. ఒకరు బీసీలకు మద్ధతు అంటారు.. ఇంకొకాయన అసలు మాట్లాడరు.. మరొకరు మధ్యరకం అంటారు.. అటు- ఇటు- గానీ వాళ్లు నా గురించి మాట్లాతారా అని ఫైర్ అయ్యారు.వంద మీటర్ల గోతి తొవ్వి పాతిపెట్టినా మీకు బుద్ధి రాలేదని బీఆర్ఎస్‌ను కడిగిపారేశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లులకు అసెంబ్లీలో మద్దతు తెలిపిన బీఆర్ఎస్.. ఆ బిల్లులకు కేంద్రం ఆమోదం తెలపాలని ఢిల్లీలో కాంగ్రెస్ చేపట్టిన మహాధర్నాకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు.బీసీల ఓట్లు- మీకు అవసరం లేదా.. బలహీనవర్గాల పట్ల ఇదేనా మీ చిత్తశుద్ధి అని నిలదీశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు నిలదీయట్లేదని ప్రశ్నించారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే ఆ చట్టాన్ని తొలగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చిందని.. ఆ ఆర్డినెన్స్‌ను కూడా కేంద్ర ప్రభుత్వం తొక్కిపెట్టిందన్నారు. ఈ ధర్నాలు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యలే తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో బీసీ బిల్లుపై చర్చ జరగాలి

బీసీ బిల్లును కేంద్రం ఆమోదించకపోతే మోదీని గద్దె దించుతామని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. రాహుల్‌ను ప్రధానిని చేసి బిల్లు ఆమోదింప చేసుకుంటామని అన్నారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన.. పార్లమెంట్‌లో బీసీ బిల్లుపై చర్చ జరగాలన్నారు. కేంద్రం 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ కోటా బిల్లులు కేంద్రం దగ్గర పెండింగ్ లో ఉన్నాయన్నారు రేవంత్. నాలుగు నెలలుగా బీసీ బిల్లులు రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు రేవంత్ రెడ్డి. అపాయింట్ మెంట్ ఇవ్వాలని రాష్ట్రపతిని కోరితే ఇవ్వడం లేదన్నారు. రాహుల్ అనుమతితో తెలంగాణలో కులగణన చేపట్టామని చెప్పారు రేవంత్. రాహుల్ గాంధీ ఆశయం మేరకు 42 శాతం బీసీ కోటాబిల్లు తెచ్చామని చెప్పారు రేవంత్. 42 శాతంబీసీ కోటాం పోరాటం చేస్తామన్నారు. బీసీ రిజర్వేషన్లు సాధించి తీరుతామన్నారు.

## బిసి బిల్లును వెంటనే ఆమోదించాలి

**- మహాధర్నాలో డిప్యూటి సింఎం భట్టి డిమాండ్**

బీసీ బిల్లుకు రాష్ట్రపతి వెంటనే ఆమోదం తెలపాలని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు జరిగితే.. దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా నిలుస్తుందని తెలిపారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలుపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. బిల్లు ఆమోదం కోసం నినాదాలు చేస్తూ.. జంతర్ మంతర్ వద్ద బైఠాయించారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేయగలరా.. అని ప్రశ్నించిన ప్రతిపక్షాలకు కులగణన చేసి చూపెట్టారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఆదేశాలతో సైంటిఫిక్‌గా సర్వే చేసినట్లు- చెప్పుకొచ్చారు. బిల్లు అమలు అయితే.. 42 శాతం విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ఆమోదం తెలుపాల్సిందే అని డిమాండ్ చేశారు. ఈ బిల్లుతో ఓబీసీల కల నెరవేరాలని ఆకాంక్షిస్తున్నట్లు- భట్టి చెప్పారు. బీసీ రిజర్వేషన్ల కల్పనలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని భట్టి మండిపడ్డారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు జరగకుండా.. బీజేపీ నాయకులు అడ్డుకుంటు-న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ముస్లింల పేరుతో బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోందని భట్టి విమర్శించారు.

# సంపాదకీయం..

# ట్రంప్ విపరీత ధోరణలకు సవాల్ విసరాలి !



ట్రంప్ విపరీత ధోరణి ప్రపంచానికి పెను సవాల్ కానుంది. ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు చూస్తుంటే అమెరికాకు గులాంగిరీ చేయాలన్న ధోరణి కనిపిస్తోంది. వివిధ దేశాలపై అక్కసు వెళ్లగక్కడం, విపరీతంగా సుంకాలు విధించడం, మేం చెప్పినట్లుగానే నడచుకోవాలనడం, ఫలానాదేశంతో వాణిజ్యం చేయవద్దు, అమెరికా వచ్చే విద్యార్థులపై ఆంక్షలు పెట్టడం వంటివన్నీ పిచ్చోడి చేతిలో రాయిలా ఉన్నాయి. ఇంత దారుణంగా గతంలో ఏ రాజ్యాధినేతా వ్యవహరించలేదు. ఎవరు ఎవరితో వ్యాపార్యం చేయాలో నిర్ణయించ డానికి ట్రంప్ ఎవరు. మార్కెట్లో సరుకులు ఎక్కడ కొనాలన్నది ట్రంప్ ఆదేశిస్తే ఎలా? ఏ దేశమైనా తాను ఉత్పత్తి చేసే సరుకులను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తుంది. తనకు అవసరమైన వస్తువులను అనువైన ధరలకు ఇచ్చే దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. వ్యాపారా, వాణిజ్య పరంగా ఆయా దేశాలకు ఉన్న స్వేచ్ఛ ఇది. ఎక్కడి నుంచి ఎంతకు కొనాలో, సుంకాలు ఎంతెంత ఉండాలో ఏ దేశమూ ఏకపక్షంగా నిర్ణయించజాలదు. అమెరికా ఆధిపత్య ధోరణి ఈ ప్రాథమిక నియమానికి భిన్నంగా ఉంది. ఇతర దేశాలతో పోలిస్తే రష్యా అత్యంత చౌకగా ముడి చమురు, సహజ వాయువును సరఫరా చేస్తోంది. భారత్, చైనా తమ అవసరాలకు రష్యా నుంచి కొనుగోలు చేస్తున్నాయి. అమెరికా అనుంగు ఆయిల్ కంపెనీలకు ఇది నష్టదాయకంగా పరిణమించి ఉండవచ్చు. దీంతో, రష్యాతో ఎలాంటి వాణిజ్య లావాదేవీలు జరిపినా ఊరుకునేది లేదని నెలరోజుల క్రితం అమెరికా హూంకరించింది. అమెరికా బెదరింపులకు అనుకూలంగా తలూపితే మన వ్యవసాయ, పాడి పరిశ్రమ రంగాలకు తీవ్రమైన నష్టం జరుగుతుంది. పెట్రో ధరలు పెచ్చు పెరిగి, నిత్యావసరాలపైనా ఆ భారం పడుతుంది. ఇప్పటికే నిరుద్యోగం, అల్పాదాయాలు, అధిక ధరలతో సతమతమవుతున్న దేశ ప్రజానీకానికి ఇది మరింత దుర్భర స్థితిని కలిగిస్తుంది. కాబట్టి మోడీ ప్రభుత్వం దేశ సార్వభౌమత్వాన్ని నిలబెట్టేలా అమెరికాకు గట్టి సమాధానం చెప్పాలి. దేశ ప్రగతికి, ప్రజలకు నష్టం కలిగించే వాణిజ్య ఒప్పందాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించకూడదు. నష్టదాయక ఒప్పందాలకు లొంగకుండా గొంతెత్తాలి! అమెరికాను బ్యాన్ చేసే దాకా పోరాడాలి. ఇదే సందర్భంలో నాటో కూటమి సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే కూడా తీవ్రమైన పరిభాషతో మన దేశాన్ని హెచ్చరించాడు. రష్యాతో వాణిజ్య వ్యాపారాలను వెంటనే నిలిపేయాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందని బెదిరింపులకు తెగించాడు. ఒక సర్వ సత్తాక స్వతంత్ర దేశాన్ని ఇలా బెదిరించటానికి అతడికున్న హక్కు ఏమిటి. ఇలాంటి పెడ ధోరణులను సహించడం సరికాదు. ఆదిలోనే తుంచేయాలి. అంతేనా అంటే మనతో శతృత్వం పెంచుకున్న పాక్‌ను చేరదీయడం, దానికి ఆయుధ సంపత్తిని, ఆయిల్‌ను పంపడం, ఆర్థిక సాయం చేయడం పాముకు పాలు పోసి పెంచడం తప్ప మరోటి కాదు. అమెరికాలో ట్విన్ టవ్స్ కూల్చివేతను ట్రంప్ మరచినట్టు ఉన్నాడు. పాక్‌ను పెంచి పోషిస్తున్న ట్రంప్‌కు గుణపాటం తప్పదు. ఒకపక్క మోడీ తానే ట్రంప్‌కు ప్రియమైన మిత్రుడైనట్టు పోజులిస్తుంటే- అమెరికా నుంచి ఈ తరహా పరోక్ష, ప్రత్యక్ష అదిలిం పులూ, ఒత్తిళ్లలో అర్థమేమిటన్నది విశ్వేషించాలి. ఇలాంటి ధోరణులపై భారత్ తక్షణం స్పందించాలి. ఆధిపత్య ధోరణికి అహంకారమూ, అరాచకమూ తోడైతే ఎలా ఉంటుందో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరుతెన్నులను పరికిస్తే అర్థమవుతుంది. ట్రంప్‌ను మోసిన ఎలాన్ మస్క్‌నే మోసం చేసిన ఘనుడు ట్రంప్. ఎన్నికల ముందు మస్క్‌తో దోస్తానా కట్టి డబ్బులు ఖర్చు పెట్టించి ఇప్పుడు మస్క్‌కే మస్కా కొట్టాడంటే ట్రంప్ ఎంతటి ద్రోహియో అర్థం చేసుకోవాలి. తాను అనుకుంటున్నట్టుగా ప్రపంచాన్ని నడిపించాలని అనుకుంటున్నాడు. అందుకే సుంకాలతో బెదిరిస్తూ.. కర్రపెత్తనం చెలాయించాలని చూస్తున్నట్లుగా ఉంది. దీనికి ప్రపంచ దేశాలు ఏకమై ఎదురుదాడికి దిగాలి. నిజానికి భారత్ గట్టిగా పిలుపునిస్తే ఎక్కడో పడిపోతాడు. రెండోసారి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచీ పేట్రేగుతున్న తీరును మొగ్గలోనే తుంచేయాలి. అధిక సుంకాలు విధిస్తానని గత ఏప్రిల్‌లోనే ఇండియా, చైనా, బ్రెజిల్, మెక్సికో, కెనడా సహా 30 దేశాలను బెదిరించిన ట్రంప్ చైనా తదితర దేశాల నుంచి ఎదురు సుంకాలు గొంతెత్తటంతో- అమలుకు 90 రోజులు గడువంటూ మిన్నకున్నాడు. ఒకపక్క ఇండియా - అమెరికా మధ్య చర్చలు జరుగుతుండగానే- మన ఎగుమతులపై 25 శాతం సుంకాలను విధించటం, ఇది ఆగస్టు 1 నుంచే అమల్లోకి వస్తుందంటూ ఏకపక్షంగా ప్రకటించటం అమెరికా ఆధిపత్య ధోరణికి, ట్రంప్ అహంకార వైఖరికి నిదర్శనంగా చూడాలి. ఏదోవిధంగా మనదేశంపై తీవ్ర ఒత్తిడి తెచ్చి, తమ వాణిజ్య ప్రయోజనాలను సాధించాలన్నది అమెరికా వ్యూహంగా ఉన్నట్లుగా ఉంది. అయితే ట్రంప్ పెడధోరణిని అక్కడి ప్రజలే సహించడం లేదు. దీనికి భారత్ నుంచి సరైన, దీటైన సమాధానం ఇవ్వటం చాలా అవసరం. అవసరమైతే అన్నదేశాలను కూడగట్టాలి. ట్రంప్ తెంపరితనాన్ని ఎండగట్టాలి. అమెరికా ఫస్ట్ అన్న నినాదం తలకెత్తుకున్న ట్రంప్... ముంచుకొస్తున్న ఆర్థికమాంద్యం నుంచి తప్పించుకోవటానికి అధిక సుంకాలు విధించటం, యుద్ధ భయాలను పెంచటం ఓ గొప్ప పరిష్కారంగా ఎంచుకొని ఆ దిశగా పావులు కదుపుతున్నాడు. ఇది సహించాల్సిన అవసరం లేదు. విస్తారమైన వ్యాపార అవకాశాలు ఉండడంతో మనదేశంలోకి తమ వ్యవసాయ, డైరీ ఉత్పత్తులతో ముంచెత్తాలని అమెరికా తీవ్ర ఒత్తిడి తెస్తోంది. మోడీ ప్రభుత్వం ఆ ఒత్తిళ్లకు తలొగ్గి, ఇప్పటికే లక్షల కోట్ల విలువైన ఆయుధాల కొను గోలుకు, చమురు దిగుమతికి అంగీకరించింది. మరింత వాణిజ్య చొరబాటుకు ట్రంప్ పరివారం మంత్రాంగం నడుపుతోంది. వ్యవసాయ, పాల ఉత్పత్తులు, ఔషధ రంగాల్లోకి తన కార్పొరేట్ తాబేదార్లను దించాలని ప్రయత్నిస్తోంది. ఈ పన్నాగంతోనే తీవ్ర ఒత్తిళ్లకు, పెత్తందారీ పోకడలకు దిగుతోందని అర్థం చేసుకోవచ్చు. వీటికి తలొగ్గకుండా మేకిన్ ఇండియా అంటున్న మోడీ గట్టిగా స్వదేశీ నినాదంతో ముందుకు సాగాలి.నిలబడి కొట్లాడాలి. మనదేశంలో మన వస్తువులే వాడితే ప్రపంచ దేశాల పెత్తనం ఉండదు. ట్రంప్ తలనొప్పి ఉండదు. భారత టెక్కీలు అమెరికా వీడితే మన పవర్ ఏమిటో తెలుస్తుంది.


## తెలంగాణ ఉద్యమ
# పితామహుడు
## ఆచార్య జయశంకర్ సార్ జయంతి సందర్భంగా




**వరంగల్,ఆగస్ట్6( వెలుతురు):**
తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని లెక్కలతో సహా ప్రజల ముందుంచి తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను వివరించడం ద్వారా ఆజన్మాంతం తెలంగాణ కోసం పరితపించిన ధీశాలి దివంగత ప్రొఫెసర్ జయశంకర్ సార్. మన వనరులపై మనకే పూర్తి అధికారం కావాలని రావాలని గొంతెత్తి పోరాడారు. యాచక దశ నుంచి శాసన దశకు తెలంగాణ రావాలె, మా రాష్ట్రం మాకు కావాలి అంటూ విన్నవించారు. తెలంగాణలో అభివృద్ధి నత్తనడకన కొనసాగుతూ ఉంది. నీళ్లలో మన వాటా తేలిన తర్వాత జలవనరుల విషయంలో స్వేచ్ఛ ఉంటుంది. స్వయం పాలనలో శ్వాసిస్తాం, ఇతరుల పాలనలో యాచిస్తూ ఉన్నాం అని నిర్మొహమాటంగా చెప్పారు. తెలంగాణ ఉద్యమ నేతగా, రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించి, నీళ్లు-నిధులు-నియామకాలలో తెలంగాణ నష్టపోయిందంటూ పలు సమావేశాలలో తన గొంతుక వినిపించిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 1934, ఆగస్ట్ 6న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆత్మకూర్ మండలం, అక్కంపేట గ్రామంలో మహాలక్ష్మి, లక్ష్మీకాంతారావు దంపతులకి జన్మించారు. తెలంగాణ కోసం ఆజన్మాంతం బ్రహ్మచారిగానే ఉండిపోయారు. తెలుగు, ఉర్దూ, ఆంగ్లం, హిందీ భాషలలో మంచి ప్రావీణ్యం కలిగి తెలంగాణ గొంతుకను అనేక సందర్భాల్లో అనేక చోట్ల వినిపించారు. బెనారస్ యూనివర్సిటీ- నుంచి ఆర్థిక శాస్త్రంలో పట్టా తీసుకుని, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ పూర్తి చేసారు. 1975 నుంచి 1979 వరకు సీకేయం కాలేజీ ప్రిన్సిపల్‌గా పనిచేశారు. 1979 నుంచి 91 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా, 1991 నుంచి 1994 వరకు అదే విశ్వవిద్యాలయంలో ఉపకులపతిగా సేవలు అందించారు. పాఠశాల దశలోనే 'ఇడ్లీ సాంబర్ గో బ్యాక్' అంటూ నినాదాలు చేసారు. 1969లో తెలంగాణ తొలి దశ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించారు. తరవాత 1995లో మలి దశ ఉద్యమంలో మార్గనిర్దేశకుడిగా నిలిచారు. తెలంగాణలోని ప్రతి పల్లె ఆయన మాటలతో ఉద్యమానికి ఊపిరి ఊదింది. ఊరూరా తెలంగాణ నినాదాన్ని విశ్వవ్యాప్తం చేశారు. జాతీయ, అంతర్జాతీయ సమావేశాలలో ఉద్యమ స్వరూపాన్ని వివరించారు. 2009 డిసెంబరు 23న శాసనసభ తీర్మానం ద్వారా రాష్ట్ర పక్రియ ప్రారంభిస్తామన్న చిదంబరం ప్రకటనతో తెలంగాణలో ఆందోళనలు ప్రారంభం అయ్యాయి. ఆ ప్రకటనతో జయశంకర్ సార్ తీవ్ర స్థాయిలో మనస్తాపం చెందారు. పల్లె, పట్టణాలను ఉద్యమం వైపు మళ్లించి సామాజిక రాజీనామాలు, ఛలో అసెంబ్లీ ఉద్యమ కార్యక్రమాలకు కేంద్ర బిందువుగా నిలిచారు. తెలంగాణ మేధావులతో చర్చించి, కవులు, కళాకారులు, రచయితలు, ఉపాధ్యాయ, ఉద్యోగులు, జర్నలిస్టులు, వివిధ పార్టీల ప్రతినిధులు, అన్ని కుల సంఘాలను ఏకం చేసి ఉద్యమాన్ని ముందుకి తీసుకుపోయారు. అయితే తెలంగాణ ఏర్పాటును కళ్లారా చూడకుండానే జయశంకర్ సార్ క్యాన్సర్‌తో బాధపడుతూ 2011 జూన్ 21న కన్నుమూశారు. తెలంగాణ ప్రభుత్వం జయశంకర్ సార్ సేవలను గుర్తించి ఆయన పేరు మీద అగ్రికల్చరల్ యూనివర్సిటీ-, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏర్పాటు- చేసింది. ఆయనకు తెలంగాణ తల్లి ఎప్పటికీ రుణపడి ఉంటుంది.

# “నేతకంటే ఎక్కువ -ఆదివాసీ మనోభావాల ప్రతిరూపం శిబూ సోరెన్”

*“అరణ్యాల కోటలో వెలుగు తీసుకొచ్చిన దీపం, గురూజీ మాటల్లో జనానికి ఉన్న నమ్మకం, వడ్డీ వ్యాపారి దుశ్శాసనాన్ని ఓడించిన భీముడు, ఆదివాసీ గర్వానికి నిలువు నిలిచిన పీఠము.”*



శిబూ సోరెన్ – ఆయన పేరు ఒక్క సారి విన్న ప్రతిఒక్కరూ అతని జీవితం ఆదివాసుల కోసం అంకితమైందని గుర్తుపెట్టుకుంటారు. “దిశానిర్దేశం చేయగల నేత”గా, “గురుజీ”గా పిలువబడే ఆయన సాధారణ నాయకుడికంటే చాలా ఎక్కువ. ఆదివాసీ హక్కుల కోసం నాలుగు దశాబ్దాలుగా నిరంతర పోరాటం చేయడమే కాకుండా, భారతీయ రాజకీయాల్లో గిరిజన స్వరాన్ని బలంగా వినిపించేలా చేసిన ఘనత ఆయనదే.శిబూ సోరెన్ చరిత్రలో శాశ్వతంగా చెక్కేసిన విషయంఅది జార్ఖండ్ రాష్ట్ర ఆవిర్భావం కోసం చేసిన పోరాటం. భారతదేశంలోని ఆదివాసీలకు ఒక ప్రత్యేక స్థానం కల్పించాలని, ప్రత్యేక భూమి, సంస్కృతి, జీవన విధానానికి రాజ్యాంగ పరిరక్షణ అవసరమని ఆయన గట్టిగా నమ్మారు. ఈ నేపథ్యంలో, బీహార్ నుంచి విడిపోయి జార్ఖండ్‌ను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలనే ఆందోళనలో ఆయన కీలక పాత్ర పోషించారు.

ప్రజల మనోనేతృత్వాన్ని కలిగించిన గురూజీగా ప్రజాస్వామ్యానికి చేసిన సేవ. భారత రాజకీయ రంగంలో ఆయన ఒక వేదాంతిగా నిలిచారు.1944 మే 11న బిహార్ రాష్ట్రంలోని (ఇప్పటి జార్ఖండ్) దుమ్కా జిల్లాలోని నెమ్రా గ్రామంలో శిబూ సోరెన్ జన్మించారు. తండ్రి సోబార్నా సోరెన్‌ను వడ్డీ వ్యాపారులు హత్య చేసిన దృశ్యం అతని జీవితాన్ని మార్చేసింది. అదే తరుణం నుండి ఆదివాసులపై జరుగుతున్న ఆర్థిక, సామాజిక దోపిడీకి వ్యతిరేకంగా పోరాటానికి శ్రీకారం చుట్టారు. విద్యాభ్యాసాన్ని మానేసి, ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు గ్రామాల్లో తిరిగిన శిబూ సోరెన్, ఉద్యమాన్ని సమీకృతంగా రూపుదిద్దే ప్రయత్నం చేశారు.1972లో ‘జార్ఖండ్ ముక్తి మొర్చా’ (JMM) పార్టీ స్థాపన ద్వారా శిబూ సోరెన్ తన పోరాటాన్ని రాజకీయరంగంలోకి తీసుకెళ్లారు. జార్ఖండ్ రాష్ట్రం ఏర్పడక ముందూ, ఆదివాసీ జీవనశైలి, భూమి, నీరు, అరణ్యాలు – అన్నింటిపై వేరే పాలకుల ఆధిపత్యాన్ని ప్రశ్నిస్తూ ఉద్యమాన్ని కొనసాగించారు. దీని ఫలితంగా 2000లో జార?ండ్ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. ఆయన దీనికి ప్రథమ శిల్పిగా నిలిచారు. ఆదివాసీ ప్రజల మీద తీవ్ర భారం కలిగించే వడ్డీ వ్యాపారాన్ని “ఆర్థిక దోపిడీ”గా ఆయన వ్యాఖ్యానించారు. ఈ వ్యవస్థ నుంచి ప్రజలను విముక్తి చేయాలనే ధ్యేయంతో ఆయన ప్రజల్లో చైతన్యం పెంచే కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్నో సందర్భాల్లో శిబూ సోరెన్ స్వయంగా ఈ దందాలలో దొరకిన మానవత్వరహిత తత్వాన్ని వెలుగులోకి తీసుకొచ్చారు. రిజన ప్రాంతాల్లో మద్యం, గంజాయి, ఇతర మత్తుపదార్థాల వ్యసనాన్ని ఒక ప్రమాదకరమైన యుద్ధంగా భావించిన శిబూ సోరెన్, ఈ వ్యసనాల వల్ల ఆదివాసీ సమాజం ఎలా పతనమవుతుందో ప్రజల్లో స్పష్టంగా వివరించారు. ఆయన చేసిన మతస్వభావ కార్యక్రమాల వల్ల యువతలో మార్పు వచ్చిందన్నది అపోహ కాదు.ఎనిమిది సార్లు లోక్‌సభ సభ్యునిగా సేవలు అందించారు. రెండుసార్లు రాజ్యసభకు ఎన్నికై, పార్లమెంటరీ చర్చల్లో ఆదివాసీ సమస్యలను వేదిక మీద నిలిపారు..మూడుసార్లు జార?ండ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.

ఆదివాసీలభూములను ఔట్సైడర్లకు విక్రయించకుండా అడ్డుకోవడానికి, శిబూ సోరెన్ పలు ఉద్యమాలను నడిపారు. సన్తాళ్ పహాడీలు, హొూజ్, ముందా వంటి తెగల కోసం పోరాడారు. ప్రతిసారి ఆయన పాలనలో ఆదివాసుల సంక్షేమాన్ని కేంద్రీకరించారు. ఆయన పరిపాలనలో గిరిజనులను భూ స్వాములుగా మార్చే చట్టాలు రూపొందించబడ్డాయి.తెలంగాణ రాష్ట్ర ఉద్యమం సమయంలో శిబూ సోరెన్ తరచుగా తెలంగాణ భూమిని సందర్శించి, ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా ఆత్మీయతను చాటారు. విశేషంగా ప్రజల ముందుకు వచ్చి, జేఎంఎం తరపున తెలంగాణకు మద్దతు ప్రకటించారు. ప్రత్యేక రాష్ట్రాల అవసరం గురించి పార్లమెంటులో గళమెత్తిన అరుదైన నేతల్లో ఆయన ఒకరు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుతో కలిసి చేసిన వేదికల పంచుకోవడం, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి మరింత నైతిక బలం ఇచ్చింది.ఆయనకు ‘గురూజీ’ అనే బిరుదు తగినదే. ఎందుకంటే ఆయన మాటలు ఆదివాసీ సమాజానికి మార్గదర్శకాలవ్వడమే కాదు, వారి జీవితాలను మలిచే శక్తిగా మారాయి. రాజకీయాల్లో ఉన్నపటికీ, ఆదివాసీ సంప్రదాయాలను, భాషలను, నమ్మకాలను కలసిపోయేలా ఆయన ఆలోచనలు ఉండేవి. పాశ్చాత్య ధోరణులకూ వ్యతిరేకంగా నిలబడి, తన చరిత్రను తానే రాసుకున్న వ్యక్తి శిబూ సోరెన్.

శిబూ సోరెన్ పోరాటం తర్వాత ఆదివాసీ ప్రజలకు రాజకీయం ఓ సాధనం అనిపించింది. ఆయన చూపిన దారిలో నడిచిన కొత్త తరాల ఆదివాసీ నాయకులు పుట్టుకొచ్చారు. ఆయన ప్రయాణం ఒక వ్యక్తిగత గాథ కాదు. అది లక్షలాది గిరిజనుల ఆశల స్ఫురణ.శిబూ సోరెన్ జీవితాన్ని ఒక పద్యంలో మలిస్తే ఇది తార్సమైన వాస్తవం,శిబూ సోరెన్ తెలంగాణ ఉద్యమానికి అండగా నిలిచిన ఋణం తెలంగాణ ప్రజలందరికీ ఉంటుంది. ఇలాంటి మహానేతకు నివాళిగా ఈ వ్యాసం చిన్న కృషి.గురూజీ శిబూ సోరెన్ జీవితంలో ఉన్న స్పూర్తి, సమర్పణ, ప్రజల పట్ల ఉన్న ప్రేమ, గిరిజనుల పట్ల ఉన్న బాధ్యత అనేవి మనకెంతో నేర్పిస్తాయి. వారి జీవితం నుంచి నాయకత్వం అంటే ఏమిటి, ప్రజల కోసం జీవించడం అంటే ఏమిటి అన్న విలువలు తెలుసుకోవచ్చు. ఈ పాఠాలు నేటి రాజకీయ నాయకులకు, యువతకు మార్గదర్శకంగా నిలవాలి.



మన్నారం నాగరాజు

## జయశంకర్ ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణకు సమగ్ర అభివృద్ధి తీసుకురావడమే అసలైన నివాళి..

- కార్పొరేటర్ రోజా దేవి రంగారావు



**కూకట్ పల్లి ఆగస్ట్ 6 వెలుతురు:**
ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను నిజం చేస్తూ, తెలంగాణకు సమగ్ర అభివృద్ధి తీసుకురావడమే వారికి మనమందించే ఘననివాళి అని కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. బుధవారం జయశంకర్ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్ లోగల జయశంకర్ విగ్రహానికి ఆమె స్థానిక నాయకులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగా నిలిచిన డా. జయశంకర్ చూపిన మార్గంలోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి చేశారని ఆయన ఆశయాలే మా ప్రేరణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బీజం వేసిన గొప్ప నాయకుడు జయశంకర్ అని ఆయన జీవితమంతా తెలంగాణ ప్రజల హక్కుల కోసం అంకితం చేశారని ఆఖరి శ్వాస వరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన నాయకుడు ఆయన ఆలోచనలు, శాస్త్రీయ విశ్లేషణలు, ఉద్యమ పటిమ, ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ఆయన పాత్ర అపూర్వమైనది అన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను దేశం మొత్తం ముందుంచిన నాయకుడు డా. జయశంకర్ అని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల పెద్ద భాస్కరరావు, మాచర్ల భద్రయ్య, బాబు, పర్వతాల సతీష్, తీగల కృష్ణారావు, మోహన్ రావు, విద్యాసాగర్, అఖిల్, వాసు, ప్రవీణ్, కేబుల్ రమేష్, రాజు , వెంకటేశ్వరరావు, రవీందర్ రావు, బచ్చు హరీష్, సంతోష్, నరహరి గౌడ్, హరీష్ నవీన్ , రాధిక అనిత, శ్రావణి, శైలజ, రాధ తదితరులు పాల్గొన్నారు.

## ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న జిల్లా గణేష్ నేత...



**కూకట్ పల్లి ఆగస్ట్ 6 వెలుతురు:**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో జన్మభూమి కాలనీ లో జోగిని నీలిమ ఆధ్వర్యంలో నిర్వహించిన రేణుక ఎల్లమ్మ పలహారంబండి ఊరేగింపు కార్యక్రమంలో సీనియర్ నాయకులు బోయ కిషన్ తోపాటు జిల్లా గణేష్ నేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్ నేత మాట్లాడుతూ శ్రావణ మాసంలో తెలంగాణలో అనేక గ్రామాల్లో ఎల్లమ్మ, పోషమ్మ తల్లులు కొలవడం బోనాలు సమర్పించడం ఆనవాహితి గా వస్తుందని ఇందులో భాగంగా బుధవారం ఎలమ్మబండ ప్రాంతంలో అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు నిర్వహించడం ఈ ఊరేగింపులో తాను పాల్గొనడం అదృష్టంగా భావిస్తు అమ్మవారి కృప మన అందరిపైన ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సాయి మహేష్, గుప్పస్, రవీందర్, వెంకటకృష్ణ సుధాకర్ గిరి తదితరులు పాల్గొన్నారు.

## మంచాలలో బిజెపి ఇంటింటి ప్రచారం

**- రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెప్పాలి**

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోగిరెడ్డి లచ్చిరెడ్డి**



**మంచాల వెలుతురు ఆగస్టు6:**
మంచాల మండలం మహా సంపర్క అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంచాల మండల,కేంద్రంలో మండల అధ్యక్షులు నూకం రాజు ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో బిజెపి ఇంటింటి ప్రచారం చేశారు బిజెపి ఇంటి ఇంటి ప్రచారం నరేంద్ర మోడీ చేసినటువంటి సంక్షేమ పథకాలు అభివృద్ధి, కార్యక్రమాలు ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోగిరెడ్డి లచ్చి రెడ్డి బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వింజమూరు వెంకటరెడ్డి గ బిజెపి జిల్లానాయకులు దన్నే భాషయ్య ఈ సందర్భం గా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త మన ప్రధాని నరేంద్ర మోడీ గారు చేపట్టిన సంక్షేమ పథ కాల గురించి ప్రతి గడపకు వెళ్లిప్రచారం చేయాలి రాబోయే ఎన్నికల్లో మన సత్తా ఏమిటో చూపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి అన్నారు ఈకార్యక్రమంలో మాజీ మండలం అధ్యక్షుడు మారగోని శ్రీశైలం జంగయ్య మెండు వెంకటరెడ్డి రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి సందీ సీనియర్, నాయకులు భిక్షపతి ఐలయ్య పూర్ణచంద్ర గౌడ్ రాజమల్లేశ్ బూత్ అదక్షులు శేఖర్ గౌడ్ రావుల పవన్ వెంకట్ రెడ్డి నాని శివ నవీన్,నాని తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శులుగా శ్రీవిధ్య,నిహారిక.

**మేడిపల్లి వెలుతురు ఆగస్టు 06:**
తెలంగాణ యూత్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యదర్శులుగా శ్రీవిధ్య,నిహారిక అధికారికంగా నియమితులయ్యారు.వారి నియామకం పార్టీలో యువత, మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించ డంలో ఒక ముఖ్యమైన ముందడుగు.గత రెండు సంవత్సరాలుగా శక్తి అభియాన్ చొరవ ద్వారా వారు మహిళా సాధికారత కోసం చురుకుగా పనిచేసారు.వారి అంకితభావం ప్రభావవంతమైన సహకారాలు గుర్తించబడ్డాయి.దీని ఫలితంగా వారు రాష్ట్ర స్థాయి నాయకత్వ పాత్రలకు ఎదిగారు.



శ్రీవిద్య



నిహారిక

## మానవ హక్కుల కమిషనర్ ఎదుట సర్పంచుల పెండింగ్ బిల్లుల చెల్లింపు విషయంపై నాలుగు వారాల గడువు కోరిన పంచాయతీరాజ్ కమిషనర్



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 06:**
తెలంగాణ సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో గత నెల రోజుల కిందట నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 21 నెలలు అవుతున్నది. తెలంగాణ లోని మొత్తం 12769 గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచులు పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యపూరిత చర్యల వల్ల , సర్పంచులు డబ్బులు వడ్డీలకు తెచ్చి గ్రామాలు అభివృద్ధి చేసి, ఇపుడు ప్రభుత్వము నుంచి నిధులు రాక వడ్డీ చెల్లించలేని స్థితిలో చివరికి వందలమంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నార. ఇకనైనా ప్రభుత్వం తక్షణమే బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల కమిషనర్ గారిని ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ నెల రెండో తారీకు పంచాయతీరాజ్ కమిషనర్ గారికి ఈరోజు హాజరుకావాలని మానవ హక్కుల కమిషనర్ నోటీసు జారీ చేసినారు కానీ పంచాయతీరాజ్ కమిషనర్ హాజరు కాకుండా వారు నాలుగు వారాల గడువు కావాలని పంచాయతీ రాజ్ కమిషనర్ ని కోరినారు. బుధవారం రోజున కోర్టుకు హాజరైన రాష్ట్రా సర్పంచుల జేఏసీ సుర్వి యాదయ్య గౌడ్, కేశ బోయిన మల్లయ్య, నెమలి సుభాష్ గౌడ్, మన్నె పద్మారెడ్డి,సముద్రాల రమేష్ , అల్లంపల్లి తిరుపతిరెడ్డి గార్లు తదితరులు పాల్గొన్నారు. ఇదే రేవంతా రెడ్డి పీసీసీ ప్రెసిడెంట్ హోదాలో సర్పంచుల పెండింగ్ బిల్స్ విడుదల కై ఇందిరాపార్క్ వద్ద ధర్నా చౌక్ లో మొత్తం కాంగ్రెస్ తరపు నుంచి మహానుభావులు పాల్గొని సర్పంచుల పక్షాన పోరాడి , 2023 లో అధికారం లో కి వచ్చి రేవంత్ సీఎం గా, మిగతా అంతా మంత్రులు మ్మెల్సీ లుగా ఉన్నారు నెలరోజుల్లో సర్పంచుల బిల్స్ ఇస్తామని జనరల్ అసెంబ్లీ ఎనికల సమయంలో మాటిచ్చిన రేవంత్ సీఎం కుర్చీలో కూర్చోగానే సర్పంచుల కి బిల్స్ ఇవ్వకుండా , కనీసం చర్చలు కూడా జరపకుండా , ఒక రివ్యూ కూడా చేయకుండా , వాస్తవాలని దాచుతూ సర్పంచుల పట్ల పూర్తీ కక్షపూరితంగా వ్యవహరిస్తూ ఇప్పటికే ఇరవై నెలలు గడిపేశారు. బిల్లులు రాక సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నా కూడా అటు పంచాయతీ మంత్రి సీతక్క పేరుకే తప్ప ఏరోజు పట్టించుకున్నపాపాన పోలేదు. ఇప్పటికే మూడువంతు కాలం ముగిసింది ఇంకా సర్పంచుల బిల్స్ గురించి నాలుగు వారాల సమయం అడగటం అనేది విడ్డురంగా ఉన్నది. ఇది కాలయాపన తప్ప ఏమి లేదు. చివరికి సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటున్న కూడా ఇంకా చిల్లర రాజకీయాలు కాలయాపన తప్ప ఏమిలేదు. బిల్స్ గురించి ఇప్పటికి మూడుసార్లు రిపోర్టులు తెపించుకున్నారు కానీ రూపాయి ఇవ్వలేదు. ఇంకా నాలుగు వారలు అడగటం సబబుగా లేదు. ఇప్పటికే గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు లేకపోవడం తో పాలన కాస్త అటకెక్కింది. గత ఐదేళ్లు టాప్ లో ఉన్న గ్రామాలూ ఇపుడు సమస్యల కుప్పగా మారినాయి. కావున ప్రజాప్రభుత్వం అని డబ్బాలు కొట్టుకునే ఈ ప్రభుత్వం త్వరలో పెండింగ్ బిల్స్ ఇచ్చి సర్పంచుల ప్రాణాలని కాపాడాలని అలాగే గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించి వాటి ఉన్నతికి తగిన నిధులు కేటాయించాలని కోరుతున్నాము లేదంటే నూతన సర్పంచ్ లు కూడా అప్పుల పాలు అవ్వటం ఖాయం.

## మూల వాసుల ఉరుము వాయిద్యాల హెూరు



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 06:**
తేదీ 8 ఆగస్టు 2025 నాడు ఆద్య కళ మ్యూజియం ఆధ్వర్యంలో ఎస్ పి తెలుగు విశ్వవిద్యాలయం, పబ్లిక్ గార్డెన్స్ లో అంతర్జాతీయ మూలవాసి దినోత్సవ సందర్భంగా ..మూలవాసి ఉరుములుబి మెరుపులు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రొ జయధీర్ తిరుమలరావు టి పి ఎస్ కె హాల్, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం 4 గంటలకు పత్రిక విలేఖరుల సమావేశం జరిగింది జయధీర్ తిరుమలరావు గారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి 50 కులాలు ఆదివాసి ఉప తెగలు, ఉప కులాలకు చెందిన 150 మంది కళాకారులు, కళాశ్రామికులు పాల్గొననున్నారు. సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు విశ్వవిద్యాలయ ఆవరణలో ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కవులు, రచయితలు, పరిశోధకులు వీరితో సంభాషిస్తారు. వీరితో పాటుగా కళా కారుల సాంస్కృతి, వారి బతుకుల గురించి వారి వేదనలు, ఆవేదనలను తెలియజేస్తారు. తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో సాయంత్రం 6 గంటల నుండి తొమ్మిది గంటల వరకు సభ జరుగుతుంది కళాకారుల సాంస్కృతిక విన్యాసాలు, తమ జీవితాల గురించి, సమస్యల గురించి అతిథులు ప్రసంగిస్తారు. ఉప కులాల సమస్యలపై పాటలు, పద్యాలు, సంగీత కార్యక్రమాలు ఉంటాయి. ఈ కార్యక్రమంలో ఆదివాసీలపై అరుణోదయ పాటల క్యాసెట్ ఆవిష్కరణ జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు సీతక్క, సుప్రీంకోర్టు పూర్వ న్యాయమూర్తి బి. సుదర్శన్ రెడ్డి, జయధీర్ తిరుమల రావు, జయరాజు ప్రొ. సి. కాసిం , విమలక్క, అపర్ణ తోట ముచ్చర్ల పృద్వి, భూపతి వెంకటేశ్వర్లు, మురళీధర్ దేశ్ పాండే, ప్రొఫెసర్ జి. మనోజ తదితరులు పాల్గొని ప్రసంగ ప్రసంగిస్తారు ఈ కార్యక్రమంలో భూపతి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొంటారు.

## రెండు లక్షల రూపాయలు స్పీడ్ బ్రేకర్లు వేయడానికి మంజూరు చేయించిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 06:**
హిమాయత్ నగర్ డివిజన్లో బుధవారం రోజున స్కూల్స్ కాలేజెస్, విద్యాసంస్థలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ద్విచక్ర వాహనాలు చాలా వేగంగా వెళ్లడం వలన బస్తీలలో ఉన్న మరియు అపార్ట్మెంట్ వాసులు ఆక్సిడెంట్లు ఎక్కువగా అవుతున్నాయని కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ దృష్టికి తీసుకురాగా జోనల్ కమిషనర్ రవికిరణ్ దృష్టికి తీసుకుని వెళ్లి దాదాపు రెండు లక్షల రూపాయలు స్పీడ్ బ్రేకర్లు వేయడానికి మంజూరు చేపిచ్చి వాటిని బుధవారం రోజున డివిజన్లోని పలు ప్రాంతాల్లో పని మొదలు పెట్టించడం జరిగింది.

## ఉచిత కంటి వైద్య శిబిరంలో ఆపరేషన్ కి సెలెక్ట్ అయి హైదరాబాదులో ఆపరేషన్ చేయించుకున్న పేషెంట్లకు పండ్లను పంపిణీ చేసిన రాజ్ గోపాల్ రెడ్డి

**- మీకు నేనున్నానంటూ భరోసా**



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 06:**
మునుగోడు నియోజకవర్గం చండూరు మండలంలోని బంగారుగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈనెల 3 వ తారీఖు ఆదివారం రోజు నిర్వహించిన ఆరవ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో ఆపరేషన్లకు ఎంపికైన వారిని హైదరాబాదులోని శంకర కంటి ఆసుపత్రిలో ఆపరేషన్లు చేశారు... హైదరాబాదులోని శంకర కంటి ఆసుపత్రికి వెళ్లి ఆపరేషన్లు జరిగిన పేషెంట్లను పేరుపేరునా పలకరించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రతి ఒక్క పేషెంట్ కి పండ్లు పంపిణీ చేసి ఆపరేషన్లు ఎలా జరిగాయని అడుగుతూ మీకు నేనున్నాను అని భరోసా ఇచ్చిన రాజ్ గోపాల్ రెడ్డి చండూరు మండలం బంగారుగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఆరో విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 646 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా.. వారిలో 245 మంది ఆపరేషన్లకు ఎంపికయ్యారు... వీరిలో 225 మంది హైదరాబాద్ ఆపరేషన్ చేయించుకోవడానికి వెళ్లారు...వీరిలో ఇప్పటివరకు 173 మందికి ఆపరేషన్లు పూర్తి చేశారు.. ఆపరేషన్లు ఇంకా కొనసాగుతున్నాయి.. ఆపరేషన్లు ఎలా జరుగుతున్నాయి సరైన చికిత్స చేస్తున్నారా చేయడం లేదా తెలుసుకోవడానికి బుధవారం రోజున శంకర కంటి ఆసుపత్రికి వెళ్లి ఆపరేషన్ చేయించుకున్న పేషెంట్లను ఆత్మీయంగా పలకరించారు.. ఎటువంటి భోజనం పెడుతున్నారు అనే విషయాలపై ఆరా తీశారు... రాజ్ గోపాల్ రెడ్డి గారి వెంట చండూరు మండల నాయకులు ఉన్నారు

## బసి బిల్లును రాష్ట్రపతి ఆమోదిస్తే గొప్ప ముందడుగు

**- ఎక్స్ వేదికగా రాహుల్ వెల్లడి**



**న్యూఢిల్లీ, ఆగస్ట్6( వెలుతురు):**
కులగణన ఆధారంగా సామాజిక న్యాయం కోరుతున్నామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బీసీ ధర్నాపై ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదించాలనే డిమాండ్‌తో ధర్నా జరిగినట్లు చెప్పారు. కాంగ్రెస్ మహాధర్నాకు రాష్ట్రపతి స్పందిస్తారని ఆశిస్తున్నా. బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదిస్తే గొప్ప ముందడుగు అవుతుంది. ఈ పోరాటం కేవలం తెలంగాణ కోసమే కాదు.. దేశంలోని అణగారిన వర్గాలందరి కోసం. ఈ ధర్నాకు హాజరైన ఇండియా కూటమి నేతలకు ధన్యవాదాలని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సార్

**- బీసీలు రాజ్యాధికారం దక్కించుకున్నప్పుడే జయశంకర్ సార్ కు అసలైన నివాళి**

**- జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 06:**
తెలంగాణ సిద్ధాంతకర్త తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ 191 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి వేసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ తన జీవితాంతం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడాడని తెలంగాణ మేధావులు, కవులు, కళాకారులు, రచయితలు సంబండ వర్గాలతో చర్చించి జాతీయ,అంతర్జాతీయ సమావేశాలలో ఉద్యమ స్వరూపాన్ని వివరించారనీ తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని లెక్కలతో సహా ప్రజల ముందుంచి తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను వివరించారు. "మా వనరులు మాకు కావాలని,మాకు స్వయం పాలన కావాలని నొక్కి వక్కాణించారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం ఓయూ ఇన్చార్జి గోదా రవీందర్ పాల్గొన్నారు.

## బాల్యంలో చిగురించిన స్నేహం



**హైదరాబాద్ బషీర్బాగ్ వెలుతురు 06:**
బాల్యంలో చిగురించిన స్నేహం అ రోజులు గడుస్తున్నకొద్దీ మహావృక్షంలా బలంగా మొదలైందని అక్షర సత్యం. 25 ఏండ్ల క్రితం పాఠశాలలో కలిసి చదివి, ఆటలు ఆడి ఎంతో ఆనందంగా గడిపిన క్షణాలు మరువలేనివి. ఆ క్షణాలను స్నేహం అనే బందం నేడు గుర్తుచేసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా అమ్మనబోలు జడ్పీహెచ్ఎస్ లో తమతో పాటు చదివి పోలీసు శాఖలో ఉన్నత ఉద్యోగంలో విధులు నిర్వర్తిస్తున్న సిఐ సైదులు ఇటీవల హైదరాబాద్ చైతన్యపరి పోలీస్టేషన్లో ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు చేపట్టారు. దీంతో అతని స్నేహితులు కె.కృష్ణారెడ్డి, పి.రవి, కె. చిన్నరమేశ్ వి.సురేందర్, గిరిరాజు, కొమ్ము యాదగిరి, ఎం.రవికుమార్ లు బుధవారం ఎస్ హెచ్ ఓ సైదులును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని సైదులును అభినందిస్తూ, శుభాకాంక్షలు తెలిపారు.

## ఏసీబీ అధికారులు రాజకీయ నాయకుల పైన దృష్టి పెట్టండి

**- అవినీతి నిరోధక శాఖ అధికారులకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ విజ్ఞప్తి**



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 06:**
అవినీతి నిరోధక శాఖ అధికారులు ఈ మధ్యన మెరుపు దాడులు చేస్తూ ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచాలు తీసుకుంటే వారిని పట్టుకుని వారిపై కేసులు నమోదు చేస్తున్నారనీ ఇది చాలా సంతోషించదగిన పరిణామమని. అలాగే రాజకీయ నాయకుల పైన కూడా ఒక కన్నేసి ఉంచాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఏసీబీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. చిన్న చిన్న లంచాలు తీసుకునే అవినీతిపరులని అందులోనా బడుగు బలహీన వర్గాలను పట్టుకుంటున్నారని,లక్షలకు లక్షల రూపాయలు లంచాలు తినే రాజకీయ నాయకుల పైన కూడా దృష్టి పెడితే వాళ్ల బండారం కూడా బయట పడుతుందన్నారు

## తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల హితాసక్తుడు, ఉద్యోగుల హృదయ నేత తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంగం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగ్దీశ్వర్ జన్మదిన వేడుకలు




**మేడ్చల్ జిల్లా వెలుతురు ఆగస్టు 06:**
స్టేట్ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టిఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు , అనునిత్యం ఉద్యోగుల సంక్షేమం కోసం పాటుపడే మారం జగదీశ్వర్ కి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా తరపున శాలువా పూలమాలతో సన్మానించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు , జిల్లా అధ్యక్షకార్యదర్శులు రవి ప్రకాష్–భరత్ తదుపరి కేంద్రసంఘం అధ్యక్షకార్యదర్శులను మారం జగదీశ్వర్ – సయిద్ ముజీబ్ హుస్సేనీ ని ఘనంగా సన్మానించారు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా టీఎన్జీఓ కార్యవర్గం.

# సల్లంగా సూడు తల్లీ.!

**- ఘనంగా ముత్యాలమ్మ కు బోనాలు..**





**ఇనుగుర్తి / నెల్లికుదురు వెలుతురు ఆగస్టు 6:**
మానుకోట జిల్లా ఇనుగుర్తి, నెల్లికుదురు మండలాలలోని వివిధ గ్రామాలలో శ్రావణమాసంలో నిర్వహించే బోనాలు అత్యంత భక్తి శ్రద్ధలతో లోకపావని ముత్యాలమ్మ తల్లికి బుధవారం సమర్పించారు. డప్పు చప్పుళ్ళు,డిజె సాంగ్స్, శివశక్తుల పూనకాల మధ్య మహిళలు బోనాలు ఎత్తుకొని ఆయా గ్రామాల ముత్యాలమ్మ తల్లుల ఆలయాలకు వెళ్లి ప్రదక్షణలు నిర్వహించి బోనాలు, మొక్కులు చెల్లించుకున్నారు. పాడి పంటలను,ప్రజల ఆరోగ్యాలను చల్లగా కాపాడాలని అమ్మవారిని వేడుకున్నారు. కాగా ఇనుగుర్తిలో సుంకనపల్లి రాకేష్ ఆధ్వర్యంలో 2 లక్షల వ్యయంతో ముత్యాలమ్మ ఆలయ అలంకరణ,పోతరాజుల ఊరేగింపు,ప్యాడ్ బ్యాండ్,డీజే,తొట్టెలు ఏర్పాటు ఆకర్షించింది.

## ప్రొఫెసర్ జయశంకర్ కు నివాళులర్పించిన ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్వై.నరోత్తం



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 06:**
తెలంగాణా సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం పార్టీ నాయకులతో కలిసి వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతిని జరుపుకొన్నారు. ఈ సందర్భంగా వై.నరోత్తం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర భావజాల వ్యాప్తికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు.. స్వరాష్ట్ర సాధన కోసం నిరంతరం పరితపించి, తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలు, అసమానతలను ఎత్తిచూపుతూ, తెలంగాణ ప్రజలలో చైతన్య దివిటీ వెలిగించిన గొప్ప మేధావి, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజాలలో ఉద్యమ చైతన్యాన్ని రగిలించిన తెలంగాణ సిద్ధాంతకర్త తెలంగాణ మలిదశ ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాత ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ వారి ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వామిదాస్, నాయకులు మాణిక్ ప్రభుగౌడ్, శికారి గోపాల్, చల్లా శ్రీనివాస్ రెడ్డి, సి.యం.విష్ణువర్ధన్ రెడ్డి, బాల్ రాజ్, చెంగల్ జైపాల్, పెంటన్న, కే.దినాకర్, నర్సింహారెడ్డి, కీరు,బిక్కు రాథోడ్, సంగన్న తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో రాణించిన శ్రీ చైతన్య విద్యార్థి అన్విత్ పటేల్



**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు06:**
బెంగళూర్ లో ఇటీవల జరిగిన 13వ షోటోఖాన్ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో శ్రీ చైతన్య స్కూల్ బర్కత్ పుర బ్రాంచ్ 8వ తరగతి విద్యార్థి లక్కాకుల అన్విత్ పటేల్ తెలంగాణ రాష్ట్రం తరపున జీవీఆర్ కరాటే అకాడమీ ద్వారా కటా, కుమితి విభాగాల్లో పాల్గొని రెండు గోల్డ్ మెడల్స్ సాధించారు. అకాడమి విద్యార్థులతో కలిసి ఓవరాల్ ఛాంపియన్ షిఫ్ ను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం బర్కత్ పుర లోని శ్రీ చైతన్య స్కూల్లో ప్రిన్సిపాల్ రూబీనా విద్యార్థి అన్విత్ పటేల్ ను సత్కరించి అభినందించారు. స్కూల్ డీన్ రమేష్, సీ బ్యాచ్ ఇంచార్జ్ గాయత్రి, టీచర్స్ కె.క్రిష్ణకుమారి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తరాఖండ్ వరదల్లో 28మంది కేరళ పర్యాటకుల గల్లంతు

**డెహ్రాడూన్,ఆగస్ట్6( వెలుతురు):**
ఆకస్మిక వరదలతో ఉత్తరాఖండ్‌లో తీవ్ర విషాదం నెలకొంది. మంగళవారం ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశి జిల్లాలోని ధరాలి, సుఖీ అనే గ్రామాలను వరదలు ముంచెత్తాయి. భారీ వర్షం కారణంగా మెరుపు వరద ధరాలి గ్రామాన్ని సగం తుడిచిపెట్టేసింది. కళ్లముందే ఇళ్లు, వాహనాలు కొట్టు-కుపోయాయి. ప్రాణాలు రక్షించుకునేందుకు పరుగెత్తుతున్న వారిని వరద రాకాసిలా ముంచెత్తింది. దీంతో పదుల సంఖ్యలో జనాలు బురదలో కూరుకుపోయారు. ఇండ్లు, హోటళ్లను బురద ముంచెత్తింది. దాదాపు 25 హోటళ్లు కొట్టుకుపోయాయి. వరద కారణంగా ఇప్పటివరకు ఐదుగురు మరణించినట్లు- అధికారులు గుర్తించారు. ఈ ఘటనలో కేరళకు చెందిన 28 మంది పర్యాటకుల బృందం గల్లంతు అయినట్లు- తెలుస్తోంది. ఉత్తరకాశి నుండి గంగోత్రికి బయలుదేరుతున్న సమయంలో వారు చివరిసారిగా తమతో మాట్లాడారని.. ఇప్పుడు వారి ఫోన్లు పనిచేయడం లేదని పర్యాటకుల బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంఘటనాస్థలంలో ప్రస్తుతం భారత సైన్యం, సహాయక బృందాల నేతృత్వంలో సహాయక చర్యలు ముమ్మరంగా జరుగుతున్నాయి. భారీ వరదలతో కొట్టు-కుపోయిన రోడ్లు, కూలిపోయిన వంతెనల కారణంగా సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. ధరాలి నుండి ఇప్పటివరకు 130 మందికి పైగా ప్రజలను రక్షించారు. అయితే, కేరళ పర్యాటక బృందం ఆచూకీ ఇంకా తెలియలేదు.

# నన్నూగన్నతల్లూలార.. పల్లే తల్లి బిడ్డలార.

**- ఇనుగుర్తి లో జయశంకర్ జయంతి,గద్దర్ వర్ధంతి**

**- అలరించిన తెలంగాణ రాష్ట్ర కళాకారుల ఆటపాట..**





**ఇనుగుర్తి వెలుతురు ఆగస్టు 6:**
నన్ను గన్న తల్లులార.. పల్లె తల్లి బిడ్డలార.. పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న గానమా.. పోరు తెలంగాణమా, నిండు అమాస నాడు ఓ లచ్చ గుమ్మడీ అంటూ.. కళాకారులు ప్రదర్శించిన ఆటపాట అలరించింది. ఇనుగుర్తి కి చెందిన కళాకారుడు తెలంగాణ రాష్ట్ర కళాకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పసునూరి జంపయ్య, చిట్టబోయిన యాకయ్య,గాడుదుల వీరన్న,బూర సాగర్‌ల ఆహ్వానం మేరకు జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షులు కేదాసు రమేష్ ఆధ్వర్యంలో కళాకారుల బృందం రామ్మూర్తి, శ్రీనివాస్, సుధాకర్, పాండురంగా చారి, ఉప్పలయ్య, వేణు, పవన్ మానుకోట జిల్లా ఇనుగుర్తి కి హాజరై ప్రొ.జయశంకర్ జయంతి, ప్రజాయుద్ధనౌక గద్దర్ వర్ధంతి వేడుకల్లో బుధవారం పాల్గొని వారిని స్మరిస్తూ 2గం.ల పాటు కళా ప్రదర్శన చేశారు.అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో, స్థానిక కళాకారుల సహకారంతో జరిగిన వేడుకలలో అంతకుమునుపు అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు,కళాకారులు,వివిధ పార్టీల నాయకులు జయశంకర్,గద్దర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న గౌడ్,పప్పుల వెంకన్న,దార్ల రామ్మూర్తి, బాబురావు,పింగిలి శ్రీనివాస్, సలీం రామ్, కృష్ణ, రజనీకాంత్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# ఆర్.డి.ఓ, కార్యాలయం లో ప్రొఫెసర్ శ్రీ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు

**తూప్రాన్, ఆగస్టు, 6 వెలుతురు ప్రతినిధి:**
తెలంగాణ ఉద్యమ నాయకుడు మరియు విద్యావేత్త ప్రొఫెసర్ శ్రీ కొత్తపల్లి జయశంకర్ గారి జయంతిని తూప్రాన్ ఆర్.డి.ఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.డి.ఓ జయ చంద్రా రెడ్డి మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి అర్పించి, ఆయన తెలంగాణకు అందించిన సేవలను మరియు తెలంగాణ సాధనలో ఆయన యొక్క పాత్రను గుర్తుచేసుకుంటూ ప్రసంగించారు. తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుపొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారు హనుమకొండ జిల్లా అక్కంపేట గ్రామంలో జన్మించారు. తెలుగు, ఉర్దూ, హిందీ, ఆంగ్ల భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ గారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు తెలంగాణ ఉద్యమానికి తన జీవితం అంకితం చేశారని తెలిపారు. జయశంకర్ గారు విద్యార్థి దశ నుండే 1952 ముల్కీ ఉద్యమంలో పాల్గొని %ూ=జ%



కమిషన్ ముందు తన ప్రత్యేక తెలంగాణ వాదనను నొక్కి చెప్పారని మరియు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారని, నేటి రాష్ట్ర అవతరణలో జయశంకర్ గారి యొక్క పాత్ర మరువరానిదని తెలియజేశారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పనే కాంగ్రెస్ ధ్యేయం

**- ఆరునూరైనా రిజర్వేషన్లు సాధించి తీరుతాం..**

**- బీసీ బిల్లుకు ఎన్డీయే సర్కార్ ఆమోదం తెలపాలి**

**- లేనిపక్షంలో మోదీ బీసీ ద్రోహిగా చరిత్రలో మిగిలిపోతారు**

**- కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరాశోభన్**





**న్యూఢిల్లీ వెలుతురు ఆగస్టు 06:**
ఆరునూరైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించి తీరుతామన్నారు కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరాశోభన్. బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలంటూ ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద తెలంగాణ కాంగ్రెస్ సారథ్యంలో నిర్వహించిన పోరుబాటలో ఆమె పాల్గొన్నారు. మన జనాభాలో అత్యధికంగా ఉన్న బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరిగితేనే దేశం పురోగతిని సాధిస్తుందనే తమ నాయకుడు రాహుల్‌గాంధీ ఆలోచన మేరకు తెలంగాణ సర్కార్ ముందుకు సాగుతోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధిస్తామని ఇందిరాశోభన్ ధీమా వ్యక్తం చేశారు. బీసీ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపేలా ఎన్డీయే సర్కార్ కృషి చేయాలన్నారు. లేనిపక్షంలో ప్రధాని మోదీ చరిత్రలో బీసీ ద్రోహిగా మిగిలిపోవడం తథ్యమని ఇందిరాశోభన్ జోస్యం చెప్పారు. బీసీ బిల్లుపై కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేయడం తగదని ఆమె హితవు పలికారు. కాంగ్రెస్ పోరుబాట విజయవంతం కావడం పట్ల ఇందిరాశోభన్ హర్షం వ్యక్తం చేశారు.

## తెలంగాణ ఉద్యమ సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 91వ జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించిన హైకోర్టు న్యాయవాదుల సంఘం

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 06:**
తెలంగాణ జాతిపిత మరియు తెలంగాణ ఉద్యమ సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ గారి 91వ జన్మదిన వేడుకను తెలంగాణ హైకోర్టు న్యాయవాదుల సంఘం అద్వర్యంలో బుధవారం రోజున ఘనంగా నిర్వహించడం జరిగిదింది. న్యాయవాదులంతా ప్రొఫెసర్ జయశంకర్ గారి ఉద్యమ సేవలను, త్యాగనిరతిని ఈ సందర్భంగా కొనియాడి, ఆ మహనీయునికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు న్యాయవాదుల సంఘ క్రీడా కార్యదర్శి పసుపుల రాము, కార్యనిర్వాహక సభ్యుడు కాలేరు నరేశ్ మరియు



తెలంగాణ ఉద్యమ కారుడు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, న్యాయవాదులు ముమ్మినేని శ్రీనివాస్ రావు, బారో కౌన్సిల్ ఉపాధ్యక్షుడు సునీల్ గాడ్, కృష్ణకుమార్, సాయి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# బీసీల చైతన్యమే లక్ష్యం

**- మారగోని సత్యనారాయణ గౌడ్**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 06:**
మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నరసింహారావు ఆధ్వర్యంలో మన రాష్ట్రంలో ఉన్న అన్ని అసెంబ్లీ స్థానాలలో ప్రతి ఊరిలో మన ఆలోచన






సాధన సమితి ఆధ్వర్యంలో మూడు ఆగస్టు నాడు జెండా ఎగరవేయడం జరిగింది . ఈ సందర్భంగా గాది కృష్ణయ్య మరియు మారగోని సత్యనారాయణ గౌడ్ రాష్ట్ర కార్యదర్శుల ఆధ్వర్యంలో ఎగరవేయడం జరిగింది . ఈ సందర్భంగా కార్మానట్ మరియు సరూర్నగర్ వాస్తవ్యులు రాములు గౌడ్, వేణు, జి వెంకటేష్, వెంకటేష్, జంగయ్య, రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా ప్రజా యుద్ధ నౌక గద్దర్ వర్ధంతి



**మునుగోడు, ఆగస్ట్ 6 (వెలుతురు):**
ప్రజా యుద్ధ నౌక గద్దర్ వర్ధంతిని బిసి యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం గోవాలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బిసి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక విప్లవ రథసారథి,గాయకుడు ప్రజా యుద్ధనౌక గద్దర్ తన ఆట పాటలతో సమాజాన్ని చైతన్య పరచి చివరి శ్వాస వరకు ప్రజల పక్షాన నిలిచి తరతరాలకు ఉద్యమ స్ఫూర్తి అందించిన పోరాట పోలికేక ప్రజా యుద్ధ నౌక గద్దర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ, హైదరాబాద్ విద్యార్థి సంఘం కార్యదర్శి అనంతుల సాయి పవన్, గోసుకొండ కృష్ణయ్య, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇనుగుర్తి తహసీల్ ఆఫీస్ అదనపు కలెక్టర్ సందర్శన.



**ఇనుగుర్తి వెలుతురు ఆగస్టు 6:**
మానుకోట జిల్లా ఇనుగుర్తి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ కె.అనిల్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు.ప్రభుత్వం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా రైతులు పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించారు. పరిష్కారానికి చేపట్టిన చర్యలను స్థానిక తహసిల్దార్ టి.తరంగిణి ని అడిగి తెలుసుకున్నారు.భూభారతి దరఖాస్తుల కు చెందిన రైతుల సమస్యలను వేగవంతంగా పారదర్శకంగా పరిష్కరించాలని స్థానిక రెవెన్యూ అధికారులను ఉద్యోగులను ఆదేశించారు.కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎస్కే.బషీర్, సీనియర్ అసిస్టెంట్ నరసింహారావు, జూనియర్ అసిస్టెంట్లు భగవాన్,వినయ్,రజనీ కాంత్,స్నేహలత,రికార్డ్ అసిస్టెంట్లు రామచంద్రు,సందీప్ పాల్గొన్నారు.

## కొమ్మాయిగూడెం ఉపాధ్యాయులు గడ్డం శ్రీనుకు సన్మానం

**- ననుగన్న నా పల్లె తల్లిరా పాటకు అద్భుతమైన స్పందన**



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 6**
కొమ్మాయిగూడెం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు గడ్డం శ్రీను తాను రాసిన పాటకు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు వచ్చినందుకు "ననుగన్న నా పల్లె తల్లిరా "అద్భుతమైన ఆదరణ పొందిన సందర్భంగా జడ్.పి.హెచ్.ఎస్ వట్టిమర్తి, చిట్యాల మండలం వారు పాఠశాల,ప్రధానోపాధ్యాయులు, మరియు కవి మిత్రులు పెరుమాళ్ళ ఆనంద్ వారి ఉపాధ్యాయ సోదరులు గడ్డం శీను, మరియు సింగర్ పద్మ ని ఆహ్వానించి ఘనంగా సత్కరించడం జరిగింది. వారి అభిమానానికి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపిన డు.

## అధికారికంగా భువనగిరి ఖిల్లా మీద పాపన్న జయంతి ఉత్సవాలు జరపాలని కలెక్టర్కు వినతి పత్రం

**- కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల రవి)**

**- సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు**




**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 06**
యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావుకి సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల రవి) ఆగస్టు 18వ తేదీన పాపన్న జయంతి ఉత్సవాలను యాదాద్రి జిల్లా కేంద్రంలో ఉన్న గుట్టపైన అధికారికంగా,నిర్వహించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. అందుకు జిల్లా కలెక్టర్ హనుమంతరావు సానుకూలంగా స్పందించారని తెలిపినారు. పాల్గొన్నవారు జిల్లా ప్రధాన కార్యదర్శి పరకాల అంజయ్య గౌడ్ ,రాజు గౌడ్, సత్యనారాయణ గౌడ్, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బోటి మీది తండా ఎన్.ఎల్.ఎం టీం సందర్శన..

**నెల్లికుదురు వెలుతురు ఆగస్టు 6:**
మానుకోట జిల్లా నెల్లికుదురు మండలం బోటి మీది తండ గ్రామపంచాయతీ పరిధిలోని సెంట్రల్ స్కీమ్స్ కు చెందిన పనులను బుధవారం నేషనల్ లెవెల్ మానిటరింగ్(ఎన్ఎల్ఎం) టీం సందర్శించి పరిశీలించింది. ఎన్ఎల్ఎం టీం లీడర్ సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ డా.జి.దంబరుద్ర కేంద్ర ప్రభుత్వ పథకాల కు చెందిన ఎన్ఆర్ఈజీఎస్,ఐకెపి, వ్యవసాయం, పెన్షన్స్,గ్రామపంచాయతీల లో అమలవుతున్న వివిధ పనులకు సంబంధించి ఆయా శాఖల అధికారులను ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి వివిధ పనులను విసిట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సింగారపు కుమార్, ఎన్. ఎల్. టీం సభ్యులు అశ్విన్ గోపాల్, ఎం పి ఓ బానోతు పద్మ, ఎపిఓ మాధవి ఆయా శాఖల ఉద్యోగులు గ్రామస్తులు పాల్గొన్నారు.





# వరలక్ష్మీ వ్రత వేడుకలకు ముస్తాబైన శ్రీ మహాశక్తి ఆలయం

**- గురువారం (నేటి) నుంచే ఫల పంచామృత అభిషేకాలు, మంగళద్రవ్యాభిషేకాలు ప్రారంభం**

**- 8, శుక్రవారం ఉదయం దేవాలయంలో మహాహారతి, ప్రత్యేక పూజలు, సాయంత్రం వరలక్ష్మి వ్రతం**





**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 06:** కరీంనగర్ పట్టణం చైతన్యపురిలోని ముగ్గురు అమ్మవార్లు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి ల మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయం వరలక్ష్మి వ్రత వేడుకలకు ముస్తాబైంది. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి ఆశీస్సులతో



ఈనెల 7, 8 తేదీల్లో గురువారం, శుక్రవారం రోజున శ్రీ మహాశక్తి దేవాలయంలో ప్రత్యేక ఫల పంచామృతాభిషేకం, మంగళద్రవ్యభిషేకం పూజలు, వరలక్ష్మి వ్రతం ను నిర్వహిస్తున్నారు. 7వ తేదీ గురువారం రోజున సాయంత్రం 7 గంటలకు శ్రీ గణపతి, శ్రీ మహాదుర్గా, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు ఫల పంచామృతాభిషేకం, మంగళద్రవ్యాభిషేకం జరుగుతుందని అలాగే 8వ తేదీ శ్రావణ శుక్రవారం – వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఉదయం 7.30 గంటలకు అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ, అనంతరం దూప దీపా నైవేద్యం, మహాహారతి, సాయంత్రం 6.30 గంటలకు వరలక్ష్మి వ్రతము, సామూహిక కుంకుమార్చన అనంతరం తీర్థ ప్రసాద వినియోగం చేపట్టనున్నారు. ఆలయాన్ని మొత్తం పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించనున్నారు. శ్రీ మహాశక్తి దేవాలయంలో వరలక్ష్మి వ్రతానికి ఎంతో విశిష్టత ఉంది. ముఖ్యంగా ఇక్కడి దేవాలయంలో కొలువైన శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని భక్తులు అదృష్ట దేవతగా భావిస్తుంటారు. ఆలయంలో వరలక్ష్మి వ్రతం చేపట్టిన మహిళలకు లక్ష్మీదేవి అనుగ్రహం, సకల సంపదలు, కుటుంబాల శ్రేయస్సు లభిస్తుందని ప్రగాఢంగా విశ్వసిస్తుంటారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా దేవాలయానికి తరలివచ్చే అశేష భక్తులను దృష్టిలో ఉంచుకొని ఆలయ నిర్వహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎండతీవ్రత ఉన్నందున త్రాగునీరు, పెండల్స్, కూలర్స్ కూడా ఏర్పాటు చేయనున్నారు. 7, 8 తేదీల్లో శ్రీ మహాశక్తి దేవాలయంలో జరిగే ప్రత్యేక పూజ కార్యక్రమాలు, వరలక్ష్మీ వ్రత వేడుకలకు సమస్త భక్తులు తరలివచ్చి అమ్మవార్ల అనుగ్రహం పొందగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.

## డబుల్ బెడ్ రూంవద్ద డ్రైనేజ్ సమస్య

**- పట్టించుకోని మున్సిపల్ అధికారులు**



**తూప్రాన్, ఆగస్టు, 6. వెలుతురు ప్రతినిధి :** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ కేంద్రంలో డబుల్ బెడ్ రూంవద్ద డ్రైనేజ్ సమస్య తీవ్రతంగా ఉందని డబుల్ బెడ్ రూమ్ వాసులు ఆరోపించారు. ఎన్ని సార్లు పిర్యాదు చేసినా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని మీడియా ముందు వాపోయారు. 3839 40 బ్లాక్ దగ్గర డ్రైనేజ్ జామ్ అవ్వడం జరిగిందనీ తెలిపారు. సుమారు నాలుగు నెలల క్రితం నుంచి జామ్ అయిపోయి మురికి నీరు బయటకు రావడం జరుగుతుందన్నారు. రోడ్డు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. రోడ్డు సమస్యలు, డబుల్ బెడ్రూం సమస్యల గురించి గానీ అధికారులకు ఎప్పుడు చెప్పిన ఎవరూ పట్టించుకోలేధని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు స్పందించి, డబుల్ బెడ్ రూం ఏరియా ను దృష్టిలో పెట్టుకుని తొందరగా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## రావెల్లి లో ఆయిల్ ఫార్మ్ లు ఏర్పాటు



**తూప్రాన్, ఆగస్టు, 6. వెలుతురు న్యూస్ :** తూప్రాన్ మండలం రావెల్లి గ్రామంలో ఆయిల్ ఫార్మ్ ను జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి ప్రతాప్ సింగ్ చేతుల మీదుగా రావెల్లి శివారు లో బాణాపురం బాలయ్య మరియు బొల్లెబోయిన రాఘవులు క్షేత్రంలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ ఏర్పాటు చేయడం జరిగిందనీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ పామ్ సాగుకు సబ్సిడీ అందిస్తుందన్నారు. చీడపీడల బెడద తక్కువగా ఉంటుందన్నారు. 30 ఏళ్ల వరకు ఆదాయం లభిస్తుంది అన్నారు. బై బ్యాక్ పద్ధతిలో కంపెనీ ఉత్పత్తిని కొనుగోలు చేసేందుకు ఒప్పందం చేసుకోవడం వల్ల పంట కొనుగోలు కు ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. ఆయిల్ పామ్ తోటలో అంతర్ పంటలు వేసుకొని కూడా ఆదాయం పొందవచ్చు అన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే ఎస్సీ ఎస్టీ రైతులకు డ్రిప్ సిస్టం కు 100% సబ్సిడీ కాగా బీసీలకు 90%, ఇతరులకు 80% రాయితీ లభిస్తుందన్నారు. తక్కువ పెట్టుబడి తో ఎక్కువ ఆదాయం పొందవచ్చు అన్నారు కావున మండలంలోని ఆసక్తిగల రైతులు మరిన్ని విషయాల కొరకు 8977725910 సంప్రదించగలరు. ఇట్టి కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గంగా మల్లు, సంతోష్ కుమార్, ఆయిల్ పామ్ కంపెనీ మేనేజర్ కృష్ణ, అశోక్, ఫీల్డ్ ఆఫీసర్ నిశాంత్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## దీక్షలో పాల్గొన్న రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి






**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 06:** ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద బుధవారం వన్ వాయిస్.. వన్ విజన్.. యునైటెడ్ బీసీ.. ధ్వనితో 42 శాతం బిసి కోటా కోసం కాంగ్రెస్ పార్టీ పోరుబాట అనే నినాదంతో నిర్వహిస్తున్న సామూహిక నిరసన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర మంత్రులతో కలిసి తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## ఏడాకులపల్లి గ్రామంలో గ్యాస్ సిలిండర్ పేలి ముగ్గురికి తీవ్ర గాయాలు

**- క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే మాణిక్ రావు...**





**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 05:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని ఝరసంఘం మండలం ఏడాకులపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గొర్రె కంటి శంకరమ్మ అనే మహిళ బుధవారం ఉదయం ఇంట్లో వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలినట్లు తెలిసింది. ప్రమాదంలో శంకరమ్మ తో పాటు ఆమె కుమారులు ప్రభు, విట్టల్ లకు తీవ్రంగా కాలిన గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108 అంబులెన్స్ సహాయంతో క్షతగాత్రులను జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు కొన్నింటి మాణిక్ రావు నాయకులతో కలిసి ఆసుపత్రి కి చేరుకుని ప్రమాద వివరాలు కుటుంబ సభ్యులను, గ్రామస్తులను అడిగి తెలుసుకునారు. డాక్టర్ ల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంబులెన్స్ లలో జిల్లా ఆసుపత్రి కి తరలించారు. ఎమ్మెల్యే మాణిక్ రావు డాక్టర్ లతో మాట్లాడుతూ క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని అన్నారు. త్వరగా కోలుకుంటారు అని అధైర్యపడొద్దు అని , అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని తెలిపారు. అనంతరం ఆసుపత్రి లో అనారోగ్యంతో బాధపడుతున్నవారితో మాట్లాడుతూ వారికి అందుతున్న చికిత్స వివరాల్ని అడిగి డాక్టర్లతో అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు, సిబ్బంది సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోపాటుగా ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, మాజీ సర్పంచ్ లు శ్రీనివాస్ రెడ్డి, ప్రభు పటేల్, నాయకులు నరేష్ రెడ్డి, శంకర్, నవీన్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ సిద్ధాంతకర్త , ఉద్యమ స్పూర్తి ప్రధాత ప్రొఫెసర్ జయశంకర్ సార్

**- జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు...**



**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 06:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన మహనీయులు ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ శాసనసభ్యులు కొన్నింటి మాణిక్ రావు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రో. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ తన జీవితాంతం తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం కృషి చేసిన మహోన్నత ఉద్యమ శిఖరం, తెలంగాణ సిద్ధాంతకర్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, తులసి దాస్, మాజీ సర్పంచ్ లు చిన్న రెడ్డి, ఓంకార్, నాయకులు మోహన్, శ్రీనివాస్, ఫయాజ్, అశోక్ రెడ్డి, శేఖర్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం వెంటనే 42% బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలి

- కాట శ్రీనివాస్ గౌడ్



**ఢిల్లీ వెలుతురు ఆగస్టు 06:** ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద బీసీలకు 42% రిజర్వేషన్ల అమలును కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా ధర్నాలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "బీసీల హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ



ముందుం డింది. దేశవ్యాప్తంగా బీసీలు ఎదుర్కొంటున్న అన్యాయాన్ని కేంద్రం పట్టించుకోవాల్సిన అవసరం ఉంది. అందుకే ఢిల్లీలో జనసంద్రంగా జరిగిన ఈ ధర్నాలో భాగంగా కేంద్ర ప్రభుత్వాన్ని 42% బీసీ రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం" అని పేర్కొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం కార్యదర్శిగా

# నోముల సురేష్ గౌడ్ ఎన్నిక



**వెలుతురు న్యూస్, అచ్చంపేట/ అమ్రాబాద్ ఆగస్ట్ 6:** నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల కేంద్రానికి చెందిన నోముల సురేష్ గౌడ్ ను తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం కార్యదర్శిగా నియమించారు. తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం కార్యదర్శిగా నియమించడం పట్ల అమ్రాబాద్ గౌడ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు, హర్షం వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జాతీయ అధ్యక్షులు కౌండిన్యశ్రీ డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు కౌండిన్యశ్రీ గుండ్రాతి నారాయణ గౌడ్ నోముల సురేష్ కు నియామక పత్రం అందజేసి సన్మానించారు. అనంతరం సురేష్ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి, నాకు రాష్ట్ర స్థాయి బాధ్యతను అప్పగించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ నియమాకం నా బాధ్యతను మరింత పెంచిందని అందుకు క్రమశిక్షణకు మారుపేరుగా పనిచేస్తానని అన్నారు. గీత కార్మికుల సమస్యలను పరిష్కరించే దిశగా, గీత కార్మికుల హక్కుల కోసం గౌడ కులస్తులను ఏకం చేస్తానని, వారికి ఏ సమస్య వచ్చినా న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తానని అన్నారు. అదేవిధంగా బహుజన విప్లవ వీరుడు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆయన తెలిపారు. అదేవిధంగా సర్దార్ గౌతు లచ్చన్న, కామ్రేడ్ బొమ్మగాని ధర్మం,బిక్షంగౌడ్ అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయ సాధన కోసం పని చేస్తానని అన్నారు. అనంతరం అమ్రాబాద్ కు చెందిన సురకారపు శ్రీనివాస్ గౌడ్ కు జిల్లా అధ్యక్షులు తమటం వెంకటస్వామి గౌడ్ జిల్లా కార్యదర్శిగా నియమాకం చేశారు. అనంతరం మడ్డి హరీష్ గౌడ్ కు జిల్లా యువజన ఉపాధ్యక్షులుగా నియమించారు. అమ్రాబాద్ మండల గౌడ సంఘానికి తగిన బాధ్యతలు ఇవ్వడం వలన గ్రామస్తులు వీరి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## తూప్రాన్ లో శ్రీ లక్ష్మీ నరసింహ ట్రేడర్స్ పేరుతో అల్లం, ఎల్లిగడ్డ, ఉల్లిగడ్డ హెూల్ సేల్ షాపు ప్రారంభం



**తూప్రాన్, ఆగస్టు, 6 వెలుతురు న్యూస్ :** మెదక్ జిల్ల తూప్రాన్ పట్టణంలోని లింగారెడ్డి గార్డెన్స్ ప్రక్కన ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళే దారిలో బుధవారం ఉదయం తూప్రాన్ కు చెందిన మామిండ్ల సత్యనారాయణ కుమారులు మామిండ్ల రవితేజ, కే శ్రీనివాస్ లు నెలకొల్పిన శ్రీ లక్ష్మీ నరసింహ ట్రేడర్స్ పేరుతో అల్లం, ఎల్లిగడ్డ, ఉల్లిగడ్డ, ఎండు మిర్చి, కొబ్బరి కాయల హెూల్ సేల్ షాపు ను శాస్త్రోక్తంగా పురోహితులు పూజలు చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ తాజా మాజీ ఛైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, కౌన్సిలర్ లు కోడిప్యాక నారాయణ గుప్త, జిన్నా భగవాన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రామునిగారి శ్రీశైలం గౌడ్, నాయకులు మామిండ్ల లింగం, బోల్లు నాగులు, అజయ్, దామోదర్ రెడ్డి, లంబ లవకుమార్, లక్ష్మణ్, బోల్లు రమేష్, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్ తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం బీసీ ఆర్డినెన్స్ ను కేంద్రం ఆమోదించాలి

**- జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్ గౌడ్**



**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 06:** 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 42 శాతం బీసీ కామారెడ్డి డిక్లేరేషన్ లో పేర్కొన్న విధంగా గత నెలలో ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేసి బిసీలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాతినిధ్యం కోసం ఆర్డినెన్స్ ను చేస్తు గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వనికి పంపించి మూడు వారాలు దాటిన ఇప్పటివరకు కేంద్రంలోని బీజేపీ నిమ్మకు నీరెత్తని విధంగా వ్యవహరిస్తోందని, తెలంగాణ రాష్ట్రంలో బీసీల జనాభాకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు నియమించి బిసిలపై ఉన్న ప్రేమను చాటుకుందని, బిజెపి పార్టీకి బిసిలు కేవలం ఓటు బ్యాంక్ మాత్రమే అని, బీజేపీ పార్టీకి బిసిలపై కపట ప్రేమ ఉందని సంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కోసం కాంగ్రెస్ పార్టీ పెద్దఎత్తున పోరాటాలు చేసి కేంద్రంలోని నిరంకుశ బీజేపీ మెడలు వంచి సాధించేందుకు కృషి చేస్తుందని తెలిపారు.

## సమాచారహక్కు బ్రోచర్ విడుదల

**విజయవాడ,ఆగస్ట్6( వెలుతురు):** సమాచార హక్కు 2005 ను పురస్కరించుకొని స్టేట్ లెవెల్ పోటీల బ్రోచర్ ను ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ శాముల్ జోనాథన్ ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ కళాశాల విద్య వారు ఏర్పాటు–చేసిన కాలేజీ, ఎన్ ఆర్ సి, జోనల్ మరియు స్టేట్ లెవెల్ వ్యాసరచన, వకృత్వ, డిబేట్ మరియు క్విజ్ పోటీ–లను నిర్వహిస్తున్నారు. స్టేట్ లెవల్ పోటీ–లు ఆగస్టు 11, 2025న ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ పోటీ–లకు రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషనర్ శ్యాముల్ జోనాథన్ గారు ముఖ్యఅతిథిగా విచ్చేస్తారని స్టేట్ లెవెల్ పోటీ–లలో విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే భాగ్యలక్ష్మి, కన్వీనర్ డాక్టర్ బాలసుబ్రమణ్యం, కో కన్వీనర్, డాక్టర్ కొల్లేటి రమేష్ మెంబర్స్ డాక్టర్ యుగంధర్, డాక్టర్ సురేష్ పాల్గొన్నారు.

## ముమ్మారంగా వాహనాలు తనిఖీలు

**- బెల్లంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్**

**- మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు**





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 06**

బెల్లంపల్లి అంబేద్కర్ చౌరస్తాలో వాహన తనిఖీ లు సరైన వాహన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించి రోడ్డు నియమ నిబంధన పాటించాలని వాహనదారులకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని వాహనదారులకు చేసిన వన్ టౌన్ C.I శ్రీనివాస్దఈ కార్యక్రమంలో వన్ టౌన్ వన్టౌన్ సిఐ శ్రీనివాస్ SI.జి రాకేష్, ASI.మహేంద్ర పాలన్ వన్ టౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## నెన్నెల తహసీల్దార్ జ్యోతి గుండె పోటు తో మృతి

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 06**



నెన్నెల తహసీల్దార్ జ్యోతి అకాల మరణానికి మేము బీఆర్ఎస్ పార్టీ తరుపున చింతిస్తున్నాము నెన్నెల మండల తహసీల్దార్ జ్యోతి ముమ్మాటికీ నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ బడా నాయకుల అక్రమాలకు అవినీతికి ఒత్తిడికి అక్రమ పట్టాలపై మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఒత్తిడికి తీవ్రమైన డిప్రెషన్ తో గుండె నొప్పితో మరణించడం జరిగింది యం ఆర్ ఒ జ్యోతి మరణించడం చాలా బాధాకరం ఆమె ఈ ఏమ్మెల్యే మండలానికి ఒక సామంత రాజుని పెట్టి వారుచెప్పిన పనులు చేయాలని ఒత్తిడిచేయడం వలననే అధికారులు నెన్నల మండలానికి రావడానికి భయపడుతున్నారు ఈ యం ఆర్ ఒ నెన్నల కు వచ్చిన కొద్దిరోజుల్లోనే మరణించడం గత పోయిన యం ఆర్ ఒ ని ఏమ్మెల్యే వారివద్ద పని చేసే అతను రూల్స్ విరుద్ధమైన పనిచేయించి అతనిని సస్పెండ్ చేయించారు ఇలా వారి ఆగడాలు భరించలేక అధికారులు సతమతమౌతున్నారు ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యాగా భావించి దోషులను శిక్ష పడేల చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాము తహసీల్దార్ జ్యోతి కి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని బీఆర్ఎస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో EX కోఆప్షన్ MD.ఇబ్రాహీం G. ప్రవీణ్ K. నవీన్ A. శ్రీశైలం MD.తాజ్ P. మహేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రొఫెసర్ కె. జయశంకర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన బి. కృష్ణ యాదవ్, అధ్యక్షుడు టీజీఓ హైదరాబాద్ జిల్లా



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 06:**

ప్రొఫెసర్ కె. జయశంకర్ గారు జయంతి ఉత్సవాలు తెలంగాణ ఉద్యమకారుల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమానికి మేధో ప్రేరణగా నిలిచిన ప్రొఫెసర్ కె. జయశంకర్ జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. బుధవారం రోజున ఉదయం 10:00 గంటలకు ప్రొఫెసర్ జయశంకర్ స్పోర్ట్స్ స్టేడియం, లాలాపేట్ (పాత రామ్ సినిమా థియేటర్ ఎదురుగా), తార్నాక డివిజన్, సికింద్రాబాద్ నియోజకవర్గం లో జరిగింది, ఈ కార్యక్రమానికి ప్రముఖ తెలంగాణ నేతలు, ఉద్యమకారులు హాజరుఅయిన్నారు. ముఖ్య అతిథులు ఎం.బి. కృష్ణ యాదవ్, అధ్యక్షుడు, టీజీఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు. బండి రమేశ్, చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుల కమిటీ, భామాచారి, మహేష్, వేణుగోపాల్ రెడ్డి, కిరణ, సునీల్, తెలంగాణ ఉద్యమకారుల కమిటీకి చెందిన క్రియాశీల సభ్యులందరూ పాల్గొంటారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రొఫెసర్ జయశంకర్ గారి స్ఫూర్తి, తెలంగాణ ఆత్మగౌరవం మరియు అభివృద్ధి పట్ల ఆయన చూపిన అంకితభావాన్ని స్మరించుకుంటూ, యువతలో చైతన్యం నింపే ఉద్దేశంతో నిర్వహించిన్నారు

## తెలంగాణ రిజర్వేషన్ పోరాటానికి మా మద్దతు

**- మహాధర్నాకు హాజరై సంఘీభావం ప్రకటించిన కనిమొళి**

**న్యూఢిల్లీ, ఆగస్ట్6( వెలుతురు):**

బీసీ రిజర్వేషన్ల పెంపుకోసం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న పోరాటానికి డీఎంకే మద్దతు ఇస్తోందని ఆ పార్టీ ఎంపీ కనిమొళి అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ కోటా కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర జరుగుతోన్న మహాధర్నాకు హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన కనిమొళి.. రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు అన్ని స్థాయిల్లో తమ మద్దతు ఉంటుందన్నారు. కాంగ్రెస్ చేస్తున్న ఈ పోరాటంలో తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్కు డీఎంకే మద్దతు ఉంటుందన్నారు. కాంగ్రెస్ ఒక పెద్ద తప్పును సరి చేస్తోందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కేంద్రం అభివృద్ధిని అడ్డుకుం టోందని విమర్శించారు. ప్రజల యోగక్షేమం కోసం తాము ఎల్లప్పుడూ మద్దత్తుగా ఉంటామన్నారు. రిజర్వేషన్ల పరిమితిని తక్షణమే సవరించాలని డిమాండ్ చేశారు కనిమొళి.. తరతరాలుగా వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. తమిళినాడులో 69 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నా యని చెప్పారు. పెరియార్ కాలం నుంచి రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ ఉందన్నారు. దేశంలో పోరాటం చేసి రిజర్వేషన్లు పెంచుకున్న ఏ-కై-క రాష్ట్రం తమిళనాడు అని తెలిపారు. పార్లమెంటు-లో కూడా ఈ అంశంపై తెలంగాణ ఎంపీలు చేసే పోరాటానికి డీఎంకే మద్దతు ఉంటుందన్నారు. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను కేంద్రం ఆమోదించాలనే డిమాండ్ తో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆగస్టు 6న జంతర్మంతర్ దగ్గర మహా ధర్నా నిర్వహిస్తోంది. ఇప్పటికే డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తో పాటు- మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీలోని బీసీ నేతలు, బీసీ సంఘాల నాయకులంతా హాజరయ్యారు.

## ధాన్యం అక్రమ విక్రయానికి పాల్పడిన రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య**



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 06**

జిల్లాలో ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని అక్రమంగా విక్రయించిన 2 రైస్మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. హాజీపూర్ మండలం నర్సింగాపూర్లోని శ్రీసాయి మణికంఠ ట్రేడర్స్ గత యాసంగి 2022-23, 2023-24కు సంబంధించి 4 వేల 108 మెట్రిక్ టన్నుల ప్రభుత్వం ధాన్యం లేకపోవడంతో మిల్లు యజమానులైన గంప శ్రావణ కుమార్, కేతిరెడ్డి అనిల్రెడ్డి లపై హాజీపూర్ పోలీస్ స్టేషన్లో వివిధ సెక్షన్ల క్రింద క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగిందని, ఇట్టి ధాన్యం విలువ జరిమానాతో కలిసి 14 కోట్ల 86 లక్షల రూపాయలు ఉందని తెలిపారు. హాజీపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామంలోని శ్రీరాజ రాజేశ్వరి ట్రేడర్స్ 2022-23, 2023-24, వానాకాలం 2024-25కు సంబంధించి 8 వేల 578 మెట్రిక్ టన్నుల ప్రభుత్వం ధాన్యం లేకపోవడంతో మిల్లు యజమానులైన గంప సంతోష్కుమార్, కేతిరెడ్డి మల్లారెడ్డి లపై హాజీపూర్ పోలీస్టేషన్లో వివిధ సెక్షన్ల క్రింద క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగిందని, ఇట్టి ధాన్యం విలువ జరిమానాతో కలిసి 30 కోట్ల 57 లక్షల రూపాయలు ఉందని తెలిపారు. ఇప్పటి వరకు ప్రభుత్వం ధాన్యంను పక్కదారి పట్టించిన 17 రైస్మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని, రెవెన్యూ రికవరీ చట్టం ద్వారా అట్టి మిల్లుల నుండి ప్రభుత్వ బాకీని వసూలు చేయడం జరుగుతుందని తెలిపారు.

## అభివృద్ధి కార్యక్రమాలను త్వరగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 06**

జిల్లాలో సి.ఎస్.ఆర్. నిధుల క్రింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో నీటిపారుదల, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, మున్సిపల్, మిషన్ భగీరథ, రోడ్లు-భవనాలు, పంచాయతీ, టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి., సింగరేణి (సివిల్) శాఖల అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో అభివృద్ధి పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సి.ఎస్.ఆర్. (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి) నిధుల క్రింద సింగరేణికి సంబంధించి జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మురుగు కాలువలు, రహదారులు, చెరువు పూడికలు, ఓపెన్ జిమ్, వీధి దీపాలు, కమ్యూనిటీ హాల్స్ తదితర అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి సకాలంలో బిల్లులు సమర్పించాలని తెలిపారు. అనంతరం అభివృద్ధి పనుల వారిగా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి పూర్ణచందర్రావు, సింగరేణి అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్ఫూర్తి ప్రధాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 06**

తెలంగాణ సాధన ఉద్యమంలో ప్రజా చైతన్యానికి విశేష కృషి చేసిన తెలంగాణ స్ఫూర్తి ప్రధాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతి సందర్భంగా జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, జిల్లా అధికారులతో కలిసి హాజరై జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలలో తన వంతు పాత్ర పోషించి ప్రజా చైతన్యానికి విశేష కృషి చేసిన తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్ తెలంగాణ ప్రజల గుండెల్లో సదా స్మరణీయుడని అన్నారు. చిన్నతనం నుండి ప్రశ్నించడం అలవాటుగా చేసుకొని తెలంగాణ ప్రజల హక్కులను కాపాడేందుకు, నీరు-నిధులు-నియామకాలలో అసమానతలను తొలగించేందుకు ప్రజలను చైతన్యపరిచేందుకు పుస్తకాలు రచించారని, తన రచనలతో గ్రామగ్రామన తెలంగాణ వాదాన్ని తీసుకువెళ్ళడంలో కృషి చేశారని అన్నారు. మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని, రాష్ట్ర అభివృద్ధికి ముందుకు సాగాలని తెలిపారు. అనంతరం మంగళవారం రాత్రి హఠాన్మరణం చెందిన నెన్నెల మండల తహశిల్దార్ జ్యోతి మృతికి సంతాపంగా అందరు 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఓటర్ల లిస్టుపై వివరణ ఇవ్వండి

- ఈసీకి సుప్రీం ఆదేశం




**న్యూఢిల్లీ, ఆగస్టు6( వెలుతురు):**

బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరిపిన ఎన్నికల కమిషన్ ఈనెల 1న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. 65 లక్షల మందిని ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించినట్టు ప్రకటించింది. దీనిపై సుప్రీంకోర్టు బుధవారంనాడు ఈసీకి ఆదేశాలు జారీ చేసింది. తొలగించిన 65 లక్షల ఓటర్ల వివరాలను ఆగస్టు 9వ తేదీలోగా తమకు సమర్పించాలని ఆదేశించింది. బిహార్లో చేపట్టిన ఎస్ఐఆర్ను అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ అనే ఎన్జీఓ గతంలో సుప్రీంకోర్టులో సవాలు చేసింది. ముసాయిదా ఓటర్ల జాబితా అనంతరం మరోసారి కోర్టును ఆశ్రయించింది. రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితాను ఇచ్చినప్పటికీ ఓటర్ల తొలగింపునకు కారణాలు చెప్పలేదని ఎన్జీపీ తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టుకు తమ వాదనలు వినిపించారు. దీనిపై న్యాయమూర్తులు సూర్యకాంత్, ఉజ్జల్ భుయాన్, ఎన్ కోటీశ్వర్ సింగ్తో కూడిన ధర్మాసనం స్పందిస్తూ, తొలగించిన ఓటర్ల జాబితా వివరాలు ఇప్పటికే రాజకీయ పార్టీలకు ఇచ్చినందున ఆ వివరాలను ఎన్జీవోకు కూడా అందించాలని ఈసీ తరఫు న్యాయవాదిని ఆదేశించింది. ప్రస్తుతం జాబితా వివరాలను అందిస్తుందని, ఆ తర్వాత కారణాలను వివరిస్తుందని ధర్మాసనం స్పష్టం చేసింది.

## హైదరాబాద్లో డికె శివకుమార్

● **మర్యాదపూర్వకంగా కలిసిన రాజగోపాల్**



**హైదరాబాద్,ఆగస్ట్6( వెలుతురు):**

కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ను కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్లో బస చేసిన డికెతో ఓ ప్రైవేట్ హోటల్లో.. భేటీ అయ్యారు. రాజగోపాల్ రెడ్డి, డీకే శివకుమార్కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అయితే తాజాగా రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి ఇస్తానంటేనే కాంగ్రెస్లోకి వచ్చా అని తెలిపారు. కాంగ్రెస్లో తనని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భువనగిరి ఎంపీని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ పెద్దలు చెప్పారని కుండబద్దలు కొట్టారు. ప్రజల కోసం మరోసారి పదవీ త్యాగాని-కై-నా రెడీ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే గత కొన్నిరోజులుగా.. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై రాజగోపాల్ రెడ్డి అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో డీకే శివకుమార్, రాజగోపాల్ రెడ్డిల భేటీ- ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే గురువారం డీకే శివకుమార్, సీఎం రేవంత్ రెడ్డిని కలవనున్నట్లు- సమాచారం.

## వన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 06**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం -2025 కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం చందారం, దౌడేపల్లి, వెంకట్రావుపేట, కొత్తూరు గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద నిర్వహిస్తున్న నర్సరీలు, మొక్కలు నాటే పనులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. శాఖల వారీగా



కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో కృషిచేసి మొక్కలు నాటి సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని తెలిపారు. లబ్ధిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని, 4 దశలలో బిల్లులు సంబంధిత లబ్ధిదారుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ దశలవారీగా పనుల పురోగతి ఫోటోలను పోర్టల్ లో నవీకరించాలని తెలిపారు. చందారం, దౌడేపల్లి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, వంటశాల, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, వంట సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దౌడేపల్లి పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలను స్వయంగా బోధించి ప్రశ్నలు అడిగి వారి పఠన సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. వెంకట్రావుపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అంటువ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ప్రజలకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, ఈ క్రమంలో నీటి ట్యాంక్ మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు అందిస్తున్న సదుపాయాలను పరిశీలించారు. మహిళలు, పిల్లల సంక్షేమంలో భాగంగా అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, పిల్లలు, కిశోర బాలికలకు సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎదుగుదల లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన మందులు, పౌష్టిక ఆహారం అందించి వారిని సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించి వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ, ఎ. పి. ఓ. వేణుగోపాల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన బార్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం

(మొదటి పేజీ తరువాయి..)

అనుమతి ఇచ్చినట్లు వెల్లడించారు. బీసీ వర్గాల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని చెప్పారు. మత్స్యకారులు, నాయీ బ్రాహ్మణులకు గౌరవ వేతనం పెంచామన్నారు. 40వేల హెయిర్ కటింగ్ షాపులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు- తెలిపారు. స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభిస్తున్నామని.. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కేబినెట్ మంత్రులను సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. అయితే ఆగస్ట్ 15వ తేదీ.. స్వాతంత్ర దినోత్సవమని.. ఆ రోజు చాలా కార్యక్రమాలు ఉంటాయని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు మంత్రులు విన్నవించారు. కానీ టైమ్ అడ్జెట్ చేసుకుని ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరుకావాలని వారికి సీఎం సూచించారు. ఇక ఈ కేబినెట్ సమావేశంలో కొత్త బార్ పాలసీను ఆమోదించారు. అయితే కల్లు గీత కార్మికుల కోసం కేటాయించిన షాపుల్లో బినామీలు వస్తే సహించనని హెచ్చరించారు. ఆర్టీసీ బస్సుల్లో స్త్రీలకు ఉచిత ప్రయాణం ప్రారంభానికి ముందే.. ఆటో డ్రైవర్లను పిలిపించి వారితో మాట్లాడాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ సమావేశంలో సూచించారు. ఈ సూచనపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఆటో డ్రైవర్లను వెంటనే పిలిపించి వారితో సమావేశం ఏర్పాటు- చేయాలని అధికారులకు సీఎం ఆదేశించారు. వారితో మాట్లాడి తగిన సహాయం చేయాలని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా సూచించారు.వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ దెబ్బకు సింగపూర్ వాళ్లు ఎట్టి పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్‌కు రానని చెప్పారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో వారు.. అక్కడికి వెళ్లి సింగపూర్ మంత్రులను బెదిరించారని చెప్పారు. కేసులు పెడతామని బెదిరించి వాళ్లను భయపెట్టే పరిస్థితి జరిగిందని తెలిపారు. అలాగే సీడ్ క్యాపిటల్‌లో తాము భాగస్వామ్యం కాబోమని వారు స్పష్టం చేశారని పేర్కొన్నారు. పార్టనర్ షిప్ సమ్మిట్‌కు వాళ్లని రమ్మని ఆహ్వానించామని తెలిపారు. స్నేహ సంబంధాలు కొనసాగించాలని వారిని సూచించినట్లు- పేర్కొన్నారు. అందుకు వాళ్లు సైతం ఒప్పుకున్నారని చెప్పారు.. సింగపూర్ పర్యటనలో భాగంగా మొత్తం 41 సమావేశాల్లో పాల్గొన్నానన్నారు. బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ప్రమోషన్‌లో భాగంగా ఏపీకి పెట్టు-బడులు ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు జులై 26 నుంచి 31వ తేదీ వరకు సింగపూర్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పలు దిగ్గజ సంస్థల ప్రతినిధులు, కంపెనీ సీఈఓలు, పారిశ్రామికవేత్తలతో ఆయన వరుసగా భేటీ-లు నిర్వహించారు. ఆ క్రమంలో పెట్టు-బడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, వనరులు, ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, పారిశ్రామిక పాలసీ, భూమి లభ్యత తదితర అంశాలను వారికి సీఎం చంద్రబాబు సోదాహరణగా వివరించారు. ఇక ఈ ఏడాది నవంబర్‌లో విశాఖపట్నం వేదికగా పెట్టు-బడుల సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు సింగపూర్‌లోని పారిశ్రామికవేత్తలను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. అలాగే ఈ పర్యటనలో భాగంగా రౌండ్ టేబుల్ సమావేశాలు సైతం నిర్వహించారు. అదే విధంగా ఆ దేశంలోని వివిధ మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ సంస్థలను సీఎం చంద్రబాబు సందర్శించిన విషయం విదితమే. ఈ సింగపూర్ పర్యటనలో సీఎం చంద్రబాబు వెంట.. మంత్రులు నారా లోకేష్, టీ-జీ భరత్, పి నారాయణతోపాటు- పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు. ఈ పర్యటనను ముగించుకుని జులై 30వ తేదీన చంద్రబాబు, మంత్రులు లోకేష్, టీ-జీ భరత్‌లు అమరావతికి తిరిగి వచ్చిన విషయం తెలిసిందే.జగన్ ప్రభుత్వ నిర్వాకంతో సింగపూర్ ప్రభుత్వం భయపడిందని సీఎం చంద్రబాబు అన్నారు. సడలిన నమ్మకాన్ని పునరుద్ధరించేందుకు చాలా కష్టపడాల్సి వచ్చిందని చెప్పారు. మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం రాజకీయాంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. పెట్టుబడుల సదస్సుకు వచ్చేందుకు సింగపూర్ ప్రభుత్వం తేలిగ్గా అంగీకరించలేదన్నారు. వైకాపా హయాంలో సింగపూర్ వెళ్లి మరీ అక్కడి మంత్రులను బెదిరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు ఏడాదిగా సబ్జెక్టు నేర్చుకుంటూ మెరుగ్గా పనిచేశారు. ఇక హనీమూన్ కాలం వదిలి పాలనలో దూకుడు పెంచాలి. తప్పుడు వార్తల ప్రచారం, వైకాపా కుట్రలు, అతి తెలివైన నేరగాళ్ల పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలి. మహిళలపై అసభ్య వ్యాఖ్యలను గట్టిగా తిప్పికొట్టాలి. అంతర్జాతీయ సంబంధాలకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు- చేస్తాం. సింగపూర్ విధానాల స్టడీకి మంత్రులు దశలవారీగా అక్కడికి వెళ్లాలి. ప్రభుత్వం పట్ల ప్రజల్లో పూర్తి సానుకూలత ఉంది. మంత్రుల పనితీరుతో అది మరింత పెరగాలి. ఎమ్మెల్యేలతో మాట్లాడా.. పొరపాట్లు- సరిదిద్దుకుంటామని చెప్పారు. జనసేన, భాజపా నేతలు కూడా లోపాలను సరిదిద్దుకోవాలి. మంత్రులు తమ శాఖలపై ప్రాజెక్టు రిపోర్టులు తయారు చేసుకోవాలి. వచ్చే క్యాబినెట్ భేటీలో ప్రతి మంత్రితో వారి శాఖపై మాట్లాడిస్తా అని చంద్రబాబు చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు టికెట్ నమూనాను ఈ సందర్భంగా మంత్రులకు సీఎం చూపించారు.

## మార్పులు స్వీకరిస్తూనే ముందుకు సాగాలి

**- గ్రీన్ ఎనర్జీ' కాన్ఫరెన్స్‌లో మంత్రి లోకేశ్**



**విజయవాడ,ఆగస్ట్ 6( వెలుతురు):**
సమాజంలో నిత్యం మార్పులు వస్తున్నాయని, వాటిని స్వీకరిస్తేనే మెరుగైన ఉపాధి అవకాశాలుంటాయని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. విజయవాడలో నిర్వహించిన 'గ్రీన్ ఎనర్జీ' కాన్ఫరెన్స్‌లో మంత్రి పాల్గొని మాట్లాడారు. కృత్రిమ మేధ క్వాంటమ్ కంప్యూటింగ్‌లో మరింత నైపుణ్యం పెంచుకోవాలన్నారు. కొన్ని కార్పొరేట్ కంపెనీలు ప్రభుత్వ ఐటీ-ఐలను దత్తత తీసుకొని, ఆధునిక సాంకేతికతపై శిక్షణ ఇస్తున్నాయని తెలిపారు. 20 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించబోతున్నాం. నా పాదయాత్రలో ఎక్కడ చూసినా మహిళా ఉద్యోగులు కనిపించారు. కియా వచ్చాక వేలమంది మహిళలకు ఉపాధి దొరికింది. పిల్లలను బాగా చదివించుకునేందుకు మహిళలు కూడా ఉద్యోగాలు చేస్తున్నారు. ఉద్యోగాలు చేస్తేనే ఇంటా బయటా వారికి గౌరవం పెరుగుతుందని మంత్రి లోకేశ్ అన్నారు.

## మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే : జగదీశ్‌రెడ్డి

**సూర్యాపేట, ఆగస్టు6( వెలుతురు):**
వచ్చే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని, కేసీఆరే మళ్లీ సీఎం అవుతారని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. కాళేశ్వరం నివేదిక, ఢిల్లీలో కాంగ్రెస్ బీసీ ధర్నాపై మాజీమంత్రి జగదీష్ రెడ్డి స్పందించారు. అది కాళేశ్వరం కమీషన్ రిపోర్ట్ కాదు.. కాంగ్రెస్, బీజేపీల ఆరోపణల చిట్టా అని విమర్శించారు. అసలు కమీషన్ రిపోర్ట్ తొక్కిపెట్టి కాంగ్రెస్ సొంత కథలు అల్లుతోంది. కాళేశ్వరమే తెలంగాణాకు జీవ ధార. మళ్ళీ కేసీఆర్ వస్తాడు కాళేశ్వరం నీరు అందిస్తారు. మోదీ, చంద్రబాబు డైరెక్షన్‌లో కేసీఆర్‌ను బద్నాం చేయాలని కుట్ర చేస్తున్నారు. కాళేశ్వరం నివేదిక పేరుతో కాంగ్రెస్ మోసపూరిత ప్రచారం చేస్తోంది. కాళేశ్వరం నీళ్ళ కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు పోరాటానికి సిద్ధమౌతున్నారు. బనకచర్ల కోసమే కాళేశ్వరాన్ని పండబెడుతున్నారు. కాళేశ్వరం కుట్రలపై శాసనసభలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం అని జగదీశ్ రెడ్డి తేల్చిచెప్పారు. అరెస్టులు ఉండొచ్చని చిల్లర ప్రచారం చేస్తున్నారు.. ఈ బెదిరింపులకు భయపడేది లేదు. స్థానిక ఎన్నికల్లో లబ్ధి కోసమే కాంగ్రెస్ చిల్లర ప్రయత్నం చేస్తోంది. డైవర్షన్ పాలిటిక్స్‌తో విషప్రచారం చేసి మరోసారి ప్రజల్ని మోసం చేయాలని కాంగ్రెస్ చూస్తుంది. బీసీ రిజర్వేషన్ పేరుతో కాంగ్రెస్ మోసం చేస్తుంది. కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో ఓట్లు వేయించుకుని జంతరమంతర్ వద్ద ధర్నా పేరుతో కాంగ్రెస్ పార్టీ వేషాలు వేస్తుంది. అన్ని రంగాల్లో కాంగ్రెస్ విఫలమై కప్పిపుచ్చుకునేందుకు నాటకాలు ఆడుతుందని ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు.

## ఆత్మజ్ఞానం - పరమార్థ తత్త్వ సాక్షాత్కార మార్గం "తత్త్వమసి" - ఈ ఉపదేశ వాక్యానికి జీవ రూపం

ఆత్మజ్ఞానం అనగా "నిజమైన స్వరూపం యొక్క అనుభవం " ఇది ఏ పుస్తకం చదివి పొందదగిన బాహ్య విజ్ఞానము కాదు. ఇది జ్ఞానఅనుభవం తో తెలుసుకున్న అంతర్ముఖ విజ్ఞానం. శాస్త్రాల అధ్యయనము, సాధన, ధ్యానం ద్వారా పొందదగిన ఈ జ్ఞానం అనుభవముతోనే పుష్టి పొందుతుంది.
"తత్త్వమసి శ్వేతకేతో" - ఛాందోగ్యోపనిషత్
అర్థం: ఓ శ్వేతకేతు! నీవే ఆ పరబ్రహ్మ తత్త్వం.
ఈ వాక్యం ద్వారా ఉపనిషత్తులు మనకు తెలియజేస్తున్నది: నీవు శరీరం, మనస్సు, భావనల సమాహారముకాదుబీ నీవు శాశ్వతమైన చైతన్య తత్త్వమే.
ఆత్మ - శరీరం కాదు.
శరీరం మారుతుంది. బాల్యం నుండి యవ్వనానికి.. వృద్ధాప్యానికి పరివర్తన చెందుతుంది.
"పురాణోఽపి నవోఽపి" - ఆత్మ పాతదైనా, ఎప్పుడూ నూతనమే.

### భగవద్గీత 2.22:

"వాసాంసి జీర్ణాని యథా విహాయ
నవాని గృహ్ణాతి నరో?పరాణి
తథా శరీరాణి విహాయ జీర్ణా
న్యన్యాని సంయాతి నవాని దేహీ?"
ఆత్మ శరీరాన్ని విడిచి, కొత్త దేహం ధరించును. కానీ ఆత్మకు పుట్టడీ లేదు, మరణమూ లేదు.

### ఆత్మ లక్షణాలు:

1. అజ - పుట్టదు
2. అనాది - ఆరంభం లేదు
3. నిత్య - శాశ్వతం
4. నిర్గుణ - గుణరహితం
5. అచల - కదలదు
6. శుద్ధ - కలుష రహితం
7. బోధస్వరూప - జ్ఞానరూపం
8. అనందమయ - పరమానందం

### శ్రవణ - మనన - నిధిధ్యాస: ఆత్మజ్ఞానానికి మార్గం ఉపనిషత్తులు చెప్పినట్లుగా:

1. శ్రవణ - గురువు నుండి శాస్త్రవాక్యాల శ్రవణం
2. మనన -తర్కపూర్వక విచారణ: "ఇది నెవరు?", "ఈ శరీరం మాత్రమే నేను గా ఉన్నానా?"
3. నిధిధ్యాస - ధ్యానంలో నిలకడగా ఆ తత్త్వంలో స్థితి.

"బ్రహ్మవిద్ బ్రహ్మైవ భవతి" - ముండకోపనిషత్
అర్థం: బ్రహ్మన్ని తెలిసినవాడు బ్రహ్మమే అవుతాడు.
జ్ఞానయోగంలో ఆత్మ పరిశీలన
వివేకము (నిత్య - అనిత్య విషయాల మధ్య విచారణ)
వైరాగ్యం (భోగాలపై అనాసక్తి)
శమ, దమ, ఉదాసీనత మొదలైనవి
ముముక్షుత్వం (మోక్ష పిపాస)
ఈ నాలుగు విధాలయిన సాధనలు చేసేవారు మాత్రమే ఆత్మజ్ఞానానికి అర్హులు..
శంకరాచార్యుల వివేకచూడామణి ఈ మార్గాన్ని గొప్పగా వివరిస్తుంది.

### ఆత్మజ్ఞాన ఫలితాలు:

1. నిరహంకారం
2. బంధ విముక్తి
3. సమత్వం

"విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవి హస్తినీ
శుని చైవ శ్వపాకే చ పండితాః సమదర్శినః" - గీతా 5.18
ఆత్మజ్ఞానుడు సర్వత్ర సమదృష్టితో చూస్తాడు.

4. పరమశాంతి

బాహ్య కలతలకి లోబడకుండా, స్వాత్మసుఖానందంలో లీనమవుతాడు.

### ఆత్మజ్ఞానంలో అంతరాయాలు - మాయ & అవిద్య

మాయ - బాహ్య జగత్తు నిజమై కనిపించడం
అవిద్య - "నేను శరీరం", అనే అసత్య నమ్మకం
ఇవి తొలగించబడితే, అసలు స్వరూపముగా "అహం బ్రహ్మాస్మి" అనే స్పష్టత కలుగుతుంది.
ప్రత్యక్ష అనుభవం అవసరం
శాస్త్రాలు దారిని చూపగలవు, కానీ అనుభవం స్వయంగా పొందవలసినది.
"శ్రుతయో విప్రతిపన్నా తే యదా స్థాస్యసి నిశ్చలః
సమాధావచలా బుద్ధిః తదా యోగం అవాప్స్యసి" - గీతా 2.53
అనుభవమే సత్యాన్ని ధృవీకరిస్తుంది.
ఆత్మజ్ఞానమే మోక్ష ద్వారం
ఆత్మజ్ఞానం అనేది ఎవరికైనా సాధ్యమే.
ఇది కేవలం సంస్కృత చదువు కాదు, అనుభవపు పరిపక్వత.
దీని ద్వారా జన్మమరణ చక్రం నుంచి విముక్తి,శాశ్వతమైన ఆనందం సిద్ధిస్తుంది.
"యస్య నాహంకృతో భావో
బుద్ధిర్యస్య న లిప్యతే?
హత్వాపి స ఇమాం లోకాన్
న హంతి న నిబధ్యతే?" - గీతా 18.17
ఆత్మజ్ఞాని చేసే కర్మలు బంధించవు అతడు శుద్ధచైతన్య స్వరూపి.




**పూర్ణిమ పసుమర్తి**
9848490895


# అమ్మతనాన్ని అమ్ముకున్న నమ్రత

## ఫర్టిలిటీ సెంటర్లపై నమ్మకం కోల్పోయేలా చేసిన సృష్టి



**హైదరాబాద్,ఆగస్ట్6( వెలుతురు):**
అమ్మతనాన్ని కూడా అమ్ముకోవడమెలాగో సృష్టి ఫర్టిలిటీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత చూపించారు. ఇందులో బయటపడ్డ నిజాలు ఇప్పుడు విపరీత ధోరణలును బయటపెట్టాయి. ఇలాంటి సెంటర్లు ఎన్ని ఉన్నాయో వాటి కార్యకలాపాలపైనా దృష్టి సారించాలి. సరోగసీ పేరుతో ఇతరల పిల్లలను అప్పగించి లక్షల్లో దండుకోవడమనే వ్యాపారంలో నమ్రత బాగా ఆర్జించారు. కొన్నేళ్ల క్రితమే మోసాలు బయటపడి నమ్రత లైసెన్స్ రద్దు కావడంతో ఆమె ఇతర వైద్యులను బినామీగా పెట్టుకుని వారి పేరిట లైసెన్స్ తీసుకుని హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, కర్ణాటక, ఒడిసా, కోల్‌కతా తదితర ప్రాంతాల్లో సృష్టి ఫర్టిలిటీ- సెంటర్ శాఖలు నిర్వహిస్తున్నట్లు- పోలీసులు గుర్తించారు. ఎంతోమంది దంపతులను సరగసీకి ఒప్పించిన డాక్టర్ నమ్రత.. ఒక్కో జంట నుంచి రూ.30 నుంచి రూ.50 లక్షల వరకు దోచుకున్నట్లు- పోలీసులు గుర్తించారని తెలిసింది. అనేక కోణాల్లో విచారించిన పోలీసులు ఆమె స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. పలువురు బాధితులు పోలీసులను ఆశ్రయిస్తుండగా ఇప్పటికే నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్లు- పోలీసులు తెలిపారు. బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది. నమ్రత ముఠాలో కీలక పాత్ర పోషించి కల్యాణి, సంతోషిలను పోలీసులు విచారిస్తున్నారు. ఇప్పటికే 15 మందిని అరెస్టు చేయగా.. మరికొందర్ని అరెస్టు చేయవచ్చని సమాచారం. ఈ క్రమంలో పోలీసుల విచారణలో సికింద్రాబాద్ సృష్టి ఫర్టిలిటీ- సెంటర్ అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండటంతో ప్రధాన నిందితురాలు, ఆ కేంద్రం నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత చుట్టూ ఉచ్చు బిగుస్తోంది.

ఆమెను ఐదు రోజులు కస్టడీకి తీసుకుని విచారించిన గోపాలపురం పోలీసులు... సృష్టిలో మోసాలపై కీలక విషయాలు రాబట్టినట్లు- తెలిసింది. మంగళవారం పోలీసు కస్టడీ ముగియడంతో ఆమెను మేజిస్ట్రేట్ ఎదుట హాజరపరిచి, తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు. మరోవైపు, సోమవారం రాత్రి శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్న బినామీ డాక్టర్ విద్యుల్లతను పోలీసులు విచారించి సృష్టిలో మోసాలపై కీలక ఆధారాలు సేకరించినట్లు సమాచారం. ఇటీవల నమ్రత రాజస్థాన్‌కు చెందిన గోపాల్ సింగ్ దంపతులను సరగసీ పేరిట నమ్మించి.. మోసగించిన విషయం వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఒడిసా దంపతులకు పుట్టిన బిడ్డను రూ.90 వేలకు కొన్న నమ్రత.. ఆ బిడ్డను రాజస్థాన్ దంపతులకు రూ.35 లక్షలకు విక్రయించింది. సరగసీ పేరుతో శిశు విక్రయాలకు పాల్పడుతున్న నమ్రతకు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్‌కు చెందిన చైల్డ్ ట్రాఫికింగ్ ముఠాలతో సంబంధాలు ఉన్నట్లు- పోలీసుల దర్యాప్తులో వెల్లడైందని తెలిసింది. ఆ ముఠాలకు బట్టి రూ.లక్ష నుంచి 5 లక్షల వరకు చెల్లించి చిన్నారులను కొంటు-న్నట్లు- గుర్తించారు. ఆ పిల్లల్నే సరగసీ ద్వారా పుట్టినట్లు నమ్మించి పిల్లలు లేని దంపతుల నుంచి రూ.30 నుంచి 50 లక్షలు తీసుకుంటున్నట్లు తేలింది. ఈ దందాలో హర్ష, పవన్, నందిని అనే వ్యక్తులు కీలకంగా వ్యవహరించినట్లు- పోలీసుల విచారణలో తేలినట్లు సమాచారం. ఈ ఒక్క కేసు ఆధారంగా మిగతా ఫర్టిలిటీ సెంటర్ల తీరును పరిశీలించాలి. వాటి కార్యకలాపాలపై దృష్టి సారించాలి.

## మద్యంతోనే పథకాలు గట్టెక్కాలి

**- కొత్త మద్యం విధానంతో అధిక ఆదాయంపై దృష్టి**




**అమరావతి,ఆగస్ట్6( వెలుతురు):**
సూపర్ సిక్స్ అమలు కావాలంటే మద్యం బాగా అమ్మాలి. మద్యంతో ఆదాయం పెరగాలి. ఆదాయ వనరులు పెంచుకోవాలి. జగన్ ఏకంగా నకిలీ మద్యంతో ఆదాయాన్ని పెంచుకున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు ఎపి ప్రభుత్వం కొత్త మద్యం పాలసీకి పచ్చజెండా ఊపింది. జగన్ హయాంలో బార్‌లలో ధరలను బార్లా తెరిచేశారు. అప్పటి ప్రభుత్వం ఇష్టానుసారం ధరలు పెంచుకోవచ్చని జీవో ఇవ్వడంతో అడ్డూ అదుపూ లేకుండా మందుబాబుల జేబులను గుల్ల చేశారు. వైసీపీ ప్రభుత్వం ఒకవైపు మ ద్యం ధరలను నూరుశాతం పెంచగా, బార్‌లలో దానిపై మరింత అదనంగా లాగేశారు. క్వార్ట రుకు రూ.50-రూ.70, బీర్‌కి ఏకంగా రూ.100- రూ.120 తీసుకుంటూ దోపిడీ చేశారు. ఐదేళ్లూ ఈ దందా సాగింది.ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ దోపిడీకి కొత్త మద్యం పాలసీతో అడ్డుకట్ట వేసింది. బార్‌లలో కూడా దుకాణాల్లో ధరలనే అమలుచేయాలని నిర్ణయానికి వచ్చింది. దుకా ణాల కంటే 10 శాతం ఎక్కువ ధర చెల్లించి బా ర్‌లు ప్రభుత్వ మద్యం డిపోల నుంచి కొనుగోలు చేస్తాయి.బార్‌లలో కూడా దుకాణాల ధరే నిర్ధా రిస్తే ఆ శాతాన్ని ప్రభుత్వం నష్టపోవాల్సి ఉంటుంది. దరఖాస్తు రుసుం రూ.5 లక్షలు ఉంటుందని చెబుతున్నారు.మద్యం బార్ల ఎంపికకు రాష్ట్ర ప్రభుత్వం నూతన పాలసీకి రూపకల్పన చేసింది. గత వైసీపీ ప్రభుత్వంలో 2022-25 మధ్య అమలైన మద్యం బార్‌ల పాలసీ గడువు ఆగస్టు 31వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో సెప్టెంబరు 1వ తేదీ నుంచి రాష్ట్రంలో కొత్త మద్యం బార్‌ల పాలసీ అమలుకు గ్రీన్‌సిగ్నల్ పడింది. ముందస్తుగా ఈ పాలసీ అమలుకు రాష్ట్రంలో మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించి ఆ ఉపసంఘం ఇచ్చిన అధ్యయన నివేదిక ఆధారంగా కొత్త బార్ల పాలసీ అమలుకు శ్రీకారం చుట్టనుంది.ఈ పాలసీలో భాగంగా గీత కార్మికులకు 10 శాతం షాపులు కేటాయించనున్నారు. కొత్త బార్ పాలసీపై అబ్కారీ శాఖ దాదాపుగా కసరత్తు పూర్తి చేసింది. త్వరలో కొత్త బార్‌లకు నోటిఫికేషన్ వెలువడనుంది. జగన్ హయాంలో ఇచ్చిన బార్‌ల లైసెన్స్‌లకు ఈ నెలాఖరుతో కాల పరిమితి ముగుస్తుంది. దీంతో ఈనెల 15వ తేదీలోగా కొత్త బార్‌లకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం కనిపిస్తోంది. సెప్టెంబరు 1 నుంచి కొత్త బార్‌లు అందుబాటులోకి రానున్నాయి. మద్యం దుకాణాల కేటాయింపులో గీతకార్మికులకు ప్రభుత్వం 10 శాతం షాపులు కేటాయించింది. వీరికి లైసెన్స్ ఫీజు సైతం భారీగా తగ్గించింది. త్వరలో బార్ల లైసెన్సుల్లోను పది శాతం కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం కేటాయించింది. జగన్ జమానాలో పిచ్చి బ్రాండ్లతో ఎంత ఆదాయం వచ్చిందో.. ఇప్పుడు దాదాపు 200 రకాల నాణ్యమైన బ్రాండ్లు ఉన్నా అంతే రాబడి నమోదవుతోంది. బీర్లలో పెరుగుదల కనిపిస్తే ఆ మేరకు మిగతా మద్యం బ్రాండ్లలో తరుగుదల నమోదవుతోంది.దీంతో ఆదాయం ఆశాజన కం గా ఉండడం లేదు. దీనిపై ప్రభుత్వం విశ్లేషణ చేయగా పర్మిట్ రూమ్‌లు లేకపోవడమే ఒక కారణమని తేలింది. ప్రస్తుతానికి అనధికారిక సిట్టింగ్‌లను చూసీచూడ నట్టు వదిలేస్తున్నా.. ఆదాయం మెరుగుపడడం లేదు.బార్‌ల లైసె న్స్‌ల మాదిరిగానే పర్మిట్ రూంలకు ఈ సెప్టెంబరు నుంచి అనుమతులిచ్చే యోచనలో ప్రభుత్వం ఉంది. జిల్లాల్లో2019కి ముందు అన్ని షాపులకు ఏడాదికి రూ.5 లక్షలు ఫీజుగా ఉండేది. ఇప్పుడు దానిని రెండు కేటగిరీలుగా చేయనున్నారు. మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.7.5 లక్షలు, మిగతా ప్రాంతాల్లో రూ.5 లక్షల ఫీజు విధించే అవకాశం ఉంది. మద్యం షాపుల తరహాలోనే బార్లకు లాటరీ తీయాలని ప్రభుత్వం యోచిస్తోంది. జగన్ హయాంలో వేలం విధానంలో రెండేళ్ల పరిమితికి జారీ చేసిన లైసెన్స్‌లను గడువు ఈ నెల 31వ తేదీతో ముగుస్తోంది. ఈ నేపథ్యంలో కొత్త బార్లకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. లైసెన్స్ ఫీజుల నిమిత్తం రెండు ప్రతిపాదనలను ఎ-కై-÷-సజ్ శాఖ సిద్ధం చేసింది. నగర పంచాయతీల్లో రూ.35 లక్షలు, మునిసిపాలిటీ-ల్లో రూ.40 లక్షలు, నగరపాలక సంస్థల పరిధిలో రూ.45 లక్షలు మొదలు ప్రతిపాదన కాగా.. వరుసగా రూ.55 లక్షలు, రూ.65 లక్షలు, రూ.75 లక్షలు రెండో ప్రతిపాదనగా ప్రభుత్వం ముందుంచింది. అయితే ఖచ్చితంగా ఒక్కొక్క బారుకు నాలుగు దరఖాస్తులు పడాల్సిందేనన్న నిబంధన ఉంది. ప్రభుత్వం మొదటి ప్రతి పాదనకు మొగ్గు చూపుతుండగా ఆదాయం తగ్గుతుండడంతో ఏంచేయాలో ప్రశ్నార్థకంగా మారింది.

# శ్రీ చైతన్య జూనియర్ కాలేజీల్లో

# ఘనంగా ఫ్రెషర్స్ డే






కరీంనగర్ వెలుతురు ఆగస్టు 06: శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో కొత్తగా చేరిన విద్యార్థుల కోసం ఫ్రెషర్స్ డే వేడుకలు అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముద్దసాని రమేష్ రెడ్డి (ఛైర్మన్) హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. ఈ వేడుకలో డీన్ జగన్ మోహన్ రెడ్డి, డైరెక్టర్ కె. నరేందర్ రెడ్డి, AGM శ్రీనివాస్, ప్రిన్సిపాళ్లు మల్లా రెడ్డి, మోహన్ రావు, రాధాకృష్ణ, మరియు పి. శ్యామ్ సుందర్ రెడ్డి పాల్గొన్నారు. వారు విద్యార్థులకు తమ ఆశయాలు, జీవిత విజయం కోసం తీసుకోవలసిన మార్గాలపై విలువైన సూచనలు అందించారు. నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ, కళాశాలపై అవగాహన కలిగించే కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించే ఈ వేదిక విద్యా మరియు వినోదం కలబోసిన ఆహ్లాదకర వాతావరణాన్ని సృష్టించింది.












# జూనియర్ ఎన్టీఆర్ సినిమాకు భారీగా ధరలు

జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్న వార్ 2 చిత్రం. ఈ సినిమా హిందీలో సాధారణ ధరలతో విడుదల కాబోతుండగా, డబ్బింగ్ వెర్షన్ తెలుగులో మాత్రం టికెట్ ధరలను నిర్మాతలు పెంచబోతున్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రతి స్టార్ సినిమాకు పెరుగుతున్న టికెట్ ధరలతో పాటు, డబ్బింగ్ సినిమాలకు కూడా టికెట్ రేట్లు పెంచడం ప్రస్తుతం నెటిజన్ల ఆగ్రహానికి కారణమవుతోంది. ఎన్టీఆర్ నటిస్తున్న వార్ 2 సినిమాతో పాటు రజనీకాంత్ నటిస్తున్న కూలీ చిత్రాలు సొంత భాషల్లో సాధారణ టికెట్ ధరల్లోనే ప్రేక్షకులకు అందుబాటులోకి రాబోతుండగా.., తెలుగులో ఈ సినిమాలకు టికెట్ ధరలను పెంచబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇవే కాకుండా ఇంతకుముందు వచ్చిన చాలా తెలుగు సినిమాలకు కూడా టికెట్ ధరలను పెంచి జనాన్ని థియేటర్లకు రాకుండా చేస్తున్నారు నిర్మాతలు. దీంతో సోషల్ మీడియాలో ఈ అంశంపై తీవ్రమైన ట్రోలింగ్ జరుగుతోంది. “ఒకే సినిమా, ఒకే కంటెంట్, కానీ వేర్వేరు భాషలకు వేర్వేరు ధరలు ఎందుకు?” అని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. “ఇది తెలుగు ప్రేక్షకులను దోచుకోవడమే” అని వారు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో తెలుగు సినీ పరిశ్రమ స్పందించాల్సిన అవసరం ఉందని, లేకపోతే ప్రేక్షకులు సినిమా చూడటం మానేసి ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లపై ఆధారపడటం పెరుగుతుందని నెటిజన్లు ఆరోపిస్తున్నారు. ఇది భవిష్యత్తులో తెలుగు సినిమా పరిశ్రమకు చాలా నష్టం కలిగించే అవకాశం ఉందని తెలుపుతున్నారు. గతంలో ఒక సినిమా టికెట్ ధర గరిష్టంగా రూ.150 నుండి రూ.200 వరకు ఉండేది. కానీ ఇప్పుడు కొత్తగా విడుదలయ్యే ప్రతి స్టార్ సినిమాకు టికెట్ ధరలు రూ.300 నుండి రూ.400 వరకు చేరుకున్నాయి. కొన్ని మల్టీప్లెక్స్‌లలో అయితే మొదటి వారం టికెట్ ధరలు రూ.500 వరకు కూడా పెంచుతున్నారు. ఈ ధరలు సామాన్య ప్రేక్షకుడికి చాలా భారంగా మారాయి. దీంతో కుటుంబంతో కలిసి సినిమా చూడాలంటే దాదాపు రూ.2 వేలకు పైగా ఖర్చు చేయాల్సి వస్తుంది.





# చీరకట్టు కవిస్తున్న నిత్యశ్రీ

కంచరపాలెం సినిమాలో చూపించిన సంఘటనల్లో ఒక్కటైనా మన జీవితంలోనూ ఎదురై ఉంటుంది. ఇక కంచరపాలెం సినిమాలోని ప్రతి క్యారెక్టర్ ప్రేక్షకులకు బాగా దగ్గరయింది. అలాగే ఈ సినిమాలో నటించిన చైల్డ్ ఆర్టిస్ట్‌లు గుర్తున్నారా..? చక్కటి నటనతో ఆకట్టుకున్నారు అందరూ. పై ఫొటోలో కనిపిస్తున్న చిన్నది కూడా తన నటనతో ప్రేక్షకులను మెప్పించింది. తన క్యూట్ క్యూట్ నటనతో ముద్దు ముద్దు మాటలతో ఆకట్టుకుంది ఆ చిన్నది. పై ఫొటోలకనిపిస్తున్న చిన్నారి పేరు నిత్యా శ్రీ.. కంచెరపాలెం సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది నిత్యా. ఈ సినిమా తర్వాత పలు సినిమాల్లో నటించింది. ఇక ఇప్పుడు సోషల్ మీడియాలో సందడి చేస్తోంది నిత్యా. మొన్నమధ్య ధనుష్ నటించిన సార్ సినిమాలో కనిపించింది. ఈ చిన్నారి ఇప్పుడు ఎలా ఉందో తెలుసా..? ఈ అమ్మడు చాలా అందంగా మారింది. హీరోయిన్స్ కు ఏమాత్రం తీసిపోని అందంతో ఆకట్టుకుంటుంది నిత్యా. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉండే ఈ అమ్మడు. రీల్స్ చేస్తూ ఆకట్టుకుంటుంది. పలు షార్ట్ ఫిలిమ్స్ లోనూ నటిస్తుంది ఈ చిన్నారి. అలాగే క్రేజీ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇటీవలే ఓ సినిమాలో హీరోయిన్ గా ఎంపికైందని తెలుస్తుంది. తాజాగా ఈ చిన్నదాని ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఈ ఫోటోల పై మీరూ ఓ లుక్కేయండి. తాజాగా నిత్యా చీరకట్టులో కొన్ని ఫోటోలు వదిలింది. ఈ ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. చీరకట్టులో వయ్యారాలు ఒలకబోస్తూ క్యూట్ పోజులు ఇచ్చింది. ఈ ఫోటోల పై కుర్రకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.



# అంచనాలు పెంచుతున్న మంచు మనోజ్ సినిమా టైటిల్

టాలీవుడ్ రాకింగ్ స్టార్ మంచు మనోజ్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి నేటికి ఆయనకి 21 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సుదీర్ఘ ప్రయాణంలో మంచి విజయాలతో పాటు ఎన్నో ఒడిదుడుకులను కూడా ఎదుర్కొన్నారు. చాలా కాలంగా సినిమాలకి దూరంగా ఉన్న మనోజ్ ఇటీవల భైరవం అనే చిత్రంతో పలకరించాడు. మల్టీ స్టారర్ చిత్రంగా ఈ మూవీ అలరించింది. ఇక ఇప్పుడు మళ్లీ ఒక పవర్‌ఫుల్ సినిమాతో రెడీ అయ్యారు. తాజాగా “డేవిడ్ రెడ్డి” అనే టైటిల్‌తో మనోజ్ 21వ సినిమాను అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రాన్ని దర్శకుడు హనుమ రెడ్డి యక్కంటి డైరెక్ట్ చేయగా, వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్ నిర్మిస్తోంది. విడుదలైన టైటిల్ పోస్టర్, మేకర్స్ విడుదల చేసిన సమాచారం ఈ ప్రాజెక్టుపై భారీగా ఆసక్తిని పెంచాయి. ఈ సినిమా కథ 1897 నుంచి 1922 మధ్యకాలాన్ని ఆధారంగా చేసుకుని రూపొందుతుంది. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదుర్కొంటూ, కుల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన ధైర్యవంతుడి కథగా ఇది తెరకెక్కుతోంది. మనోజ్ ఈ సినిమాలో ఇప్పటివరకు కనిపించని లుక్‌లో, ఒక విప్లవవాది పాత్రలో కనిపించనున్నారు. “మద్రాస్ ప్రెసిడెన్సీలో జన్మించాడు. ఢిల్లీలో పెరిగాడు. ఇప్పుడు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కదిలించాడు అనే స్టేట్మెంట్‌తో రివీల్ చేసిన టైటిల్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఇటీవల భైరవం సినిమాలో తన యాక్టింగ్ స్కిల్స్‌తో ప్రశంసలు అందుకున్న మనోజ్, ఇప్పుడు మిరాయ్ అనే చిత్రంలో విలన్‌గా నటిస్తున్నారు. అలాగే “డేవిడ్ రెడ్డి”లో మరింత పవర్‌ఫుల్‌గా కనిపించబోతున్నారు. సినిమా కేవలం యాక్షన్ డ్రామా కాదు, ఒక చారిత్రక నేపథ్యంతో కూడిన భావోద్వేగాలు, తాత్వికత కలగలిసిన హై ఓక్టేన్ డ్రామాగా రూపొందుతోందని తెలుస్తోంది. టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో మనోజ్ 21 సంవత్సరాల జర్నీని బ్యాంగ్‌తో సెలబ్రేట్ చేస్తున్నారు. ఈసారి, ఒక నిర్భయ తిరుగుబాటు దారుడిగా వస్తున్నారు. 21 టైటిల్ ‘డేవిడ్ రెడ్డి’. ఇది 1897..1922 నేపథ్యంలో సాగే తీవ్రమైన చారిత్రక యాక్షన్ డ్రామా” అని చిత్రబృందం తెలిపింది. తాజాగా రిలీజ్ అయిన పోస్టర్ సినిమాపై భారీ హైప్‌ను క్రియేట్ చేస్తోంది. మనోజ్ కెరీర్‌లో మైలురాయిగా నిలిచే అవకాశం ఉన్న ఈ చిత్రంపై అభిమానులు భారీ అంచనాలతో ఎదురు చూస్తున్నారు. మరి ఈ సినిమా మనోజ్‌కి కంబ్యాక్ హిట్ ఇస్తుందా? అసలు “డేవిడ్ రెడ్డి” అనే పాత్రలో మనోజ్ ఎలా కనిపిస్తారు? అనేది తెలుసుకోవాలంటే కొద్ది రోజులు వేచి చూడక తప్పదు.






# ఈడీ విచారణకు హాజరైన విజయ్‌దేవరకొండ

అగ్ర కథానాయకుడు విజయ్ దేవరకొండ బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ ముందు విచారణకు హాజరయ్యాడు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ కేసులో విచారణకు హాజరు కావాలని నటుడు ప్రకాశ్ రాజ్‌తో పాటు పలువురు నటులకు ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. దీంతో గత నెల 30న ప్రకాశ్ రాజ్ హైదరాబాద్ బషీర్‌బాగ్‌లో ఉన్న ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. అయితే నేడు విచారణకు రావాలని విజయ్‌కి నోటీసులు జారీ చేయగా.. తాజాగా అతడు ఈడీ ముందు విచారణకు హాజరయ్యాడు. తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు పలువురు సినీ సెలబ్రిటీలపై ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ యాప్‌ల ప్రమోషన్ ద్వారా పెద్ద ఎత్తున మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ అనుమానిస్తోంది. ఈ నేపథ్యంలోనే బెట్టింగ్ యాప్‌ల ప్రచారం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నటులకు ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో ఇప్పటికే హీరోలు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండతో పాటు రానా దగ్గుబాటి, నటి మంచు లక్ష్మి వంటి వారికి కూడా ఈడీ నోటీసులు పంపింది. రానా దగ్గుబాటి ఇప్పటికే విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. సినిమా షూటింగ్‌లు ఉండడంతో విచారణకు మరికొంత సమయం కోరాడు.

# చిరంజీవి బర్త్‌డేకు 157 సినిమా ఫస్ట్ లుక్

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు చిరంజీవి కొత్త సినిమాను ప్రారంభించిన విషయం



తెలిసిందే. ఇటీవలే ‘సంక్రాంతికి వస్తున్నాం’తో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న దర్శకుడు అనిల్ రావిపూడితో తన కొత్త ప్రాజెక్ట్‌ను మొదలుపెట్టాడు. మెగా 157 అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది ఈ చిత్రం. అయితే ఈ ప్రాజెక్ట్ నుంచి తాజా అప్‌డేట్ ఒకటి బయటకి వచ్చింది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా టైటిల్‌తో ఫస్ట్ లుక్ గ్లింప్స్‌ను ఆగస్టు 22న చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా విడుదల చేయబోతున్నట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, చిరంజీవి కుమార్తె సుస్మిత సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తుండగా.. చిరంజీవి ఈ చిత్రంలో తన నిజమైన పేరు శంకర్ వరప్రసాద్ పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాలో కథానాయికగా తమిళ లేడి సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటించబోతుంది.



# పెద్ద స్టార్లతో నటిస్తే చాలా ఇబ్బందులు : రాజ్‌బీశెట్టి

యాక్టర్‌గా, దర్శకుడిగా, రైటర్‌గా, నిర్మాతగా కన్నడ సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక ఫాలోయింగ్ సంపాదించుకున్న నటుల్లో టాప్‌లో ఉంటాడు రాజ్ బీ శెట్టి. ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ నిర్మించిన సు ఫ్రమ్ సో ఇటీవలే విడుదలై బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ఆగస్టు 8న తెలుగులో విడుదల కానుంది. కాగా రాజ్ బీ శెట్టి తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన జర్నీ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశాడు. మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్‌ను డైరెక్ట్ చేస్తున్నాడన్న పుకార్లను కొట్టిపారేశాడు రాజ్ బీ శెట్టి. అలాంటి కాంబినేషన్ ఏం లేదని చెప్తూనే తాను ప్రస్తుతం ఓ థ్రిల్లర్ ప్రాజెక్టుపై బిజీగా ఉన్నానని చెప్పాడు. అయితే ఆ ప్రాజెక్ట్ ఏంటనేది మాత్రం సస్పెన్స్‌లో పెట్టేశాడు. ఇక స్టార్ యాక్టర్లతో (పెద్ద స్టార్లతో) నటించేందుకు ఆసక్తి చూపించకపోవడంపై ప్రశ్నించగా.. అలాంటి స్టార్లతో నటించేటప్పుడు తరచూ షెడ్యూల్స్‌లో విభేదాలు తలెత్తి కష్టాలు పడాల్సి వస్తుందంటూ చెప్పుకొచ్చాడు. ఒకవేళ పెద్ద స్టార్లతో చేయాల్సి వస్తే తాను ఎంతగానో అభిమానించే శివరాజ్‌కుమార్‌తో నటించేందుకు రెడీ అన్నాడు. రాజ్ బీ శెట్టి ప్రస్తుతం 45 సినిమాలో నటిస్తున్నాడు. ఈ మూవీ ఆగస్టు 15న విడుదల కానుంది.

# సోషల్ మీడియా ట్రోల్స్‌కు స్పందించను : చిరంజీవి



సోషల్ మీడియాలో తనపై వచ్చే ట్రోల్స్‌పై తాను స్పందించనని తెలిపాడు అగ్రనటుడు చిరంజీవి. ఫీనిక్స్ ఫౌండేషన్‌తో కలిసి ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంప్‌కి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు నటుడు చిరంజీవి, తేజ సజ్జా. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ.. తనకు బ్లడ్ బ్యాంక్ పెట్టాలనే ఆలోచన ఒక జర్నలిస్ట్ వలన వచ్చిందని ఈ విషయంలో అతడికి ఎప్పుడూ రుణపడి ఉంటానని చిరంజీవి అన్నారు. ఈ కార్యక్రమంకి వచ్చి బ్లడ్ డోనేట్ చేసిన వారందరికీ ధన్యవాదాలు. ముఖ్యంగా నా బిడ్డ లాంటి తేజసజ్జాకు కూడా బ్లడ్ డోనేట్ చేసినందుకు ధన్యవాదాలు. రక్తదానం పేరు చెప్పగానే నేను గుర్తొస్తున్నానంటే అది నా పూర్వజన్మ పుణ్యం. ఈ సందర్భంగా ఒక విషయం మీతో పంచుకోవాలి అనుకుంటున్నాను. ఎవరో ఒకరు రాజకీయ నాయకుడు కారణం లేకుండా నన్ను విమర్శించడం మొదలుపెట్టాడు. నేను ఇప్పుడూ రాజకీయల్లో కూడా లేను. అయిన కూడా అప్పుడప్పుడు విమర్శలు వస్తునే ఉంటాయి. అయితే ఈ నాయకుడు ఒకరోజు ఎదో ముంపు ప్రాంతానికి వెళ్లినప్పుడు అక్కడ ఒక మహిళ అతడిని నిలదీస్తూ.. చిరంజీవిని అలాంటి మాటాలు అనాలని మీకు ఎందుకు అనిపించిందంటూ కడిగి పారేసింది. దీంతో ఆ వీడియో చూసి ఎమోషనల్ అయ్యాను. ఆ తర్వాత ఆమె వివరాలు తెలుసుకోగా.. చిరంజీవి బ్లడ్‌బ్యాంక్ ద్వారా ఆమె బిడ్డ ప్రాణాలు నిలిచాయని అందుకే నేనంటే ఆమెకు గౌరవమని తెలిసి నాకు గుండె ఉప్పొగింది. అయితే సోషల్ మీడియాలో వచ్చే విమర్శలపై నేను ఎందుకు స్పందించరంటూ అందరూ నన్ను అడుగుతారు. నేను ఎప్పుడూ స్పందించను. నేను చేసే మంచి పనులు నాపై అభిమానుల ప్రేమే నాకు రక్షణ కవచాలు. విమర్శలపై నేను స్పందించాల్సిన పనిలేదు. నా మంచితనమే మాట్లాడుతుందంటూ చిరంజీవి చెప్పుకోచ్చాడు.

## బీసీలను మోసం చేసేందుకు కాంగ్రెస్ డ్రామాలు - ఎంపీ వద్దిరాజు



**న్యూఢిల్లీ,ఆగస్టు6( వెలుతురు):**
బీసీలను రిజర్వేషన్ల పేరుతో మరోసారి మోసం చేయడానికి కాంగ్రెస్ పార్టీ పూనుకున్నదని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం చట్టసభల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేసే విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ అలవికాని హామీలిచ్చి తెలంగాణలో అధికారంలోకి వచ్చింది అని ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక దిక్కుతోచని స్థితిలో రేవంత్ రెడ్డి మంత్రిమండలిని, పార్టీ ఎమ్మెల్యేలను, బీసీ సోదరులను వెంటబెట్టుకుని వచ్చి జంతర్ మంతర్ వద్ద డ్రామా చేస్తుండు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ధర్నాలు, డ్రామాతో ఏ మాత్రం లాభం లేదు, బీసీలకు ఒరిగేదేమీ ఉండదు అని పేర్కొన్నారు. రాజ్యాధికారంలో మా న్యాయమైన వాటా కోసం, హక్కుల సాధనకు ఇటువంటి ధర్నాలు,ఉద్యమాలు ఎన్నో చేశామన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తొలినాళ్లలోనే మహానేత కేసీఆర్ మహిళలు, బీసీలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలంటూ అసెంబ్లీలో తీర్మానించి కేంద్రానికి పంపారు. బీసీలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందంటే, సముచిత గౌరవం దక్కిదంటే అది కేసీఆర్ సుపరిపాలనలోనే అని పేర్కొన్నారు. మోసపు మాటలు చెప్పి, 432 హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తుండు. రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో మున్నూరు కాపు, ముస్లిం, లంబాడ, రజక, యాదవ్, కుర్మ కులాల వారికి చోటు లేకపోవడం బాధాకరం. రేవంత్ రెడ్డి ఆదరాబాదరాగా బీసీ కులాల కార్పొరేషన్స్ ఏర్పాటు చేసి ఏడాదిన్నర పూర్తయినా కూడా అణా పైస విడుదల చేయలే అని మండిపడ్డారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయడంలో చిత్తశుద్ధి ఉంటే రాహుల్ గాంధీ పార్లమెంటులో గళమెత్తాలి, కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి పెంచాలి. లోకసభ, రాజ్యసభల్లో కలిపి కాంగ్రెస్, ఇండియా కూటమికి 300 మందికి పైగా సభ్యులు ఉన్నారు, కేంద్రాన్ని ఒప్పించి బీసీ బిల్లు పెడితే బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతునిస్తుంది, రిజర్వేషన్స్ కు చట్టబద్ధత లభిస్తుంది అని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.

## ప్రజలను భ్రమ పెట్టేందుకే ఢిల్లీలో ధర్నాలు

**- కాంగ్రెస్‌పై ఎమ్మెల్సీ కవిత ఘాటు విమర్శలు**



**హైదరాబాద్,ఆగస్టు6( వెలుతురు):**
బీసీల రిజర్వేషన్ల బిల్లు కోసం ప్రజలను భ్రమ పెట్టేందుకే ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నా పేరుతో నాటకాలు ఆడుతుందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. సామాజిక తెలంగాణ అంటే ఢిల్లీకి వెళ్లి వట్టిగా ధర్నాలు చేయడం కాదని విమర్శలు చేశారు. బుధవారం తెలంగాణ జాగృతి వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్‌లోని కార్యాలయంలో జాగృతి జెండాను కవిత ఆవిష్కరించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. బీసీలకు ఇచ్చే 42 శాతం రిజర్వేషన్‌లో ముస్లింలు ఉండవద్దని ముందు నుంచి బండి సంజయ్ మాట్లాడుతునే ఉన్నారని చెప్పుకొచ్చారు. బీజేపీ బీసీలను మోసం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రతి ఒక్క పార్టీతో జై తెలంగాణ అనిపించామని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జై తెలంగాణ అని ఎందుకు అనడం లేదని ప్రశ్నించారు. బీసీల కోసం తాము హైదరాబాద్‌లో 72గంటల పాటు దీక్ష చేశామని ఉద్ఘాటించారు. కోర్టు నుంచి తమకు పర్మిషన్ రాలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో దొంగ దీక్షలు చేయడం కాదని, నిజమైన దీక్షలు చేయాలని హితవు పలికారు ఎమ్మెల్సీ కవిత. జాగృతిలోకి వచ్చేందుకు చాలామంది రెడీగా ఉన్నారని.. తమకు అన్నివర్గాల మద్దతు వస్తోందని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. బీసీల కోసం కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు చిత్తశుద్ధితో పని చేయటం లేదని మండిపడ్డారు. బీసీల కోసం జాగృతి కార్యచరణ సిద్ధం చేస్తుందని ప్రకటించారు. ముస్లిం రిజర్వేషన్లపై బండి సంజయ్ మాట్లాడకపోతేనే విచిత్రమని ఎద్దేవా చేశారు. బీసీ రిజర్వేషన్‌లపై కాంగ్రెస్ ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని, అన్ని పార్టీల నాయకులకు లేఖలు రాయాలని సూచించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ తీసుకొని, అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకొని వెళ్లాలనీ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో కేసీఆర్ చెప్పినట్లుగా, వారి బాటలో తెలంగాణ జాగృతి ముందుకు వెళ్లిందని ఉద్ఘాటించారు. జయశంకర్ సార్ ఆలోచనలను తూచా తప్పకుండా పాటించామని చెప్పుకొచ్చారు. తెలంగాణ చూడకుండానే జయ శంకర్ సార్ దూరం అయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. జయ శంకర్ సార్ జయంతి సందర్భంగా జాగృతి ఫౌండేషన్ డే జరుపుకుంటున్నామని తెలిపారు. సామాజిక తెలంగాణ కోసం పాటుపడాలని జయశంకర్ సార్ అనేక సార్లు చెప్పారని గుర్తుచేసుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్నివర్గాల వారికి సమన్యాయం జరగాలని జయశంకర్ సార్ చెప్పే వారని పేర్కొన్నారు.

## బీసీ బిల్లుకు డీఎంకే ఎంపీ మద్దతు

**ఢిల్లీ, ఆగస్టు6( వెలుతురు):**
బీసీ రిజర్వేషన్లు 42శాతం కేంద్రప్రభుత్వం అమలు చేయాలని కాంగ్రెస్ నేతలు బుధవారం జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు డీఎంకే ఎంపీ కనిమొళి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఢిల్లీ వేదికగా కనిమొళి మీడియాతో మాట్లాడారు. రిజర్వేషన్ల పరిమితిని తక్షణమే సవరించాలని డిమాండ్‌చేశారు. తరతరాలుగా వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తమిళినాడులో 69శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని ఉద్ఘాటించారు. డీఎంకే ఎంపీ కనిమొళి. పెరియార్ కాలం నుంచి రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ ఉందని గుర్తుచేశారు. దేశంలో పోరాటం చేసి రిజర్వేషన్లు పెంచుకున్న ఏకైక రాష్ట్రం తమిళనాడు అని నొక్కిచెప్పారు. బీసీ రిజర్వేషన్లు పెంపునకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు డీఎంకే పూర్తి మద్దతు ఇస్తోందని ప్రకటించారు. సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు అన్ని స్థాయిల్లో మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. పార్లమెంటులో కూడా ఈ అంశంపై తెలంగాణ ఎంపీలు చేసే పోరాటానికి డీఎంకే మద్దతు ఉంటుందని ఎంపీ కనిమొళి పేర్కొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధనే ఊపిరిగా బతికిన జయశంకర్‌సార్

**- ఆయన సేవలను ఎప్పటికీ వెలకట్టలే: హరీశ్‌రావు**

**హైదరాబాద్,ఆగస్టు6( వెలుతురు):**
జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా, ఏకైక



ఎజెండాగా బతికిన మహనీయుడు జయశంకర్ సార్ అని మాజీ మంత్రి హరీశ్‌రావు కొనియాడారు. ఆయన తెలంగాణ రాష్ట్ర సాధనకు చేసిన కృషి ఎప్పటికీ వెలకట్టలేమని పేర్కొన్నారు. నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకు ప్రతీక, తెలంగాణ ముద్దుబిడ్డ, సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఘన నివాళు లర్పించారు. భవిష్యత్ తరాలకు జయశంకర్ స్ఫూర్తిని అందించాలనే ఉద్దేశంతో వారి జీవిత విశేషాలను పాఠ్యపుస్తకాల్లో మాజీ సీఎం కేసీఆర్ చేర్పించారని గుర్తుచేశారు. అగ్రికల్చర్ యూనివర్సిటీ, భూపాలపల్లి జిల్లాలకు వారి పేరు పెట్టడంతో పాటు, ఏటా ఆయన జయంతి, వర్ధంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించేలా నిర్ణయించారని తెలిపారు. జయశంకర్ సార్.. ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని వారి మార్గంలో పయనించడమే వారికి మనమిచ్చే నిజమైన నివాళి అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**మహిళా ప్రతినిధి పట్ల పోలీసు చర్యలు బాధాకరం : హరీశ్‌రావు**

కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు రోజురోజుకు దిగజారిపోతున్నాయని, మొట్టమొదటి మహిళా హోంమంత్రి, సీనియర్ శాసన సభ్యురాలు అయిన సబితా ఇంద్రారెడ్డి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ మహిళా సభ్యురాలి పట్ల ఇంత కర్కశంగా, అవమానకరంగా వ్యవహరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీయడమే సబిత చేసిన తప్పా? మంత్రి సమక్షంలోనే కాంగ్రెస్ నాయకులు వీధి రౌడీలుగా బెదిరింపులకు పాల్పడుతుంటే అడ్డుకోవాల్సిన పోలీసులు వారితో కలిసి మహిళా ఎమ్మెల్యేపై దౌర్జన్యానికి పాల్పడడం దుర్మార్గమన్నారు. సబితపై అనుచితంగా, అమర్యాదగా ప్రవర్తించిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. హోంమంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని కోరారు.

# అందాల పోటీలు పెట్టడం కాదు

**- స్త్రీలను గౌరవించండి : మెతుకు ఆనంద్**

**హైదరాబాద్,ఆగస్టు6( వెలుతురు):**
అందాల పోటీలు పెట్టామని గొప్పలు చెప్పుకోవడం కాదు.. ముందు స్త్రీలు, మహిళా ప్రతినిధులను గౌరవించడం నేర్చుకోండి అని కాంగ్రెస్ నేతలను మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సూచించారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బాలాపూర్‌లో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ఉద్దేశపూర్వకంగా అవమానించడం విచారకరం అని ఆయన పేర్కొన్నారు. తన నియోజకవర్గ ప్రజలకు అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతో కార్యక్రమంలో పాల్గొన్న సబితా ఇంద్రా రెడ్డి.. ప్రోటోకాల్ పాటించకుండా ఓడిపోయిన కాంగ్రెస్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని వేదిక మీద కూర్చోబెట్టి, తనకు చోటు లేకపోవడంతో అధికారిక కార్యక్రమంలో ఇదెక్కడి అన్యాయం అని ప్రశ్నించినందుకు గాను స్థానిక ఎమ్మెల్యే,



అందులోనూ మహిళా ఎమ్మెల్యే అని కూడా చూడకుండా కాంగ్రెస్ కార్యకర్తలు సబితా ఇంద్రారెడ్డి మీదకు దూసుకురావడం కాంగ్రెస్ పార్టీలో మహిళలకు దక్కుతున్న గౌరవానికి నిదర్శనం అని మెతుకు ఆనంద్ పేర్కొన్నారు. ఒక ఆడబిడ్డకు ఇంత అవమానం జరుగుతుంటే చూసి చూడనట్టు వ్యవహరించిన బాధ్యతరహిత మంత్రి శ్రీధర్ బాబు అని ఆనంద్ ధ్వజమెత్తారు. మాజీ మంత్రి, సీనియర్ ఎమ్మెల్యే అని చూడకుండా గతంలో కూడా నిండు సభలో కించపరిచారు. రాజ్యాంగపరమైన నియమాలకు అనుగుణంగా, సబితా ఇంద్రారెడ్డికి పూర్తి భద్రత కల్పించాల్సిన పోలీసులు కాంగ్రెస్ నాయకులకు భయపడి రక్షణ కల్పించలేకపోయారు. ప్రభుత్వం తరపున జరిగే రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సైతం గాంధీ భవన్‌లో జరిగే రాజకీయ కార్యక్రమంలాగా కాంగ్రెస్ పార్టీ మార్చేసిందని ఆనంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా దినోత్సవం నాడు మాట్లాడుతూ.. అవకాశం వస్తే ఆడవారు ఏ రంగంలోనైనా రాణిస్తారని, రాజకీయాల్లోకి మహిళలు కూడా రావాలని పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇచ్చిన రేవంత్ రెడ్డి ముందు మీరు మహిళలను గౌరవించండి. రాష్ట్రంలో అసెంబ్లీ సాక్షిగా, టీవీ చర్చా కార్యక్రమాల్లో, మీడియా సమావేశాల్లో మహిళల హుందాతనానికి భంగం కలిగించేలా మీరు వ్యాఖ్యానిస్తుంటే, మీ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు మిమ్మల్ని అనుసరిస్తూ.. మహిళలను ప్రత్యక్షంగా వేదికలపైన సైతం కించపరుస్తూ శు నకానందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# బీసీలపై కాంగ్రెది దొంగ ప్రేమ

## 50ఏళ్ల పాలనలో బీసీలకు ఎనలేని నష్టం - బండిసంజయ్

**హైదరాబాద్, ఆగస్టు6( వెలుతురు):**
50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఏనాడైనా బీసీలను పట్టించుకున్న దాఖలాలు ఉన్నాయా?.. సీఎంను చేసిన లెక్కలు ఉన్నాయా ఉంటే చెప్పాలని కేంద్ర మంత్రి బండిసంజయ్ ప్రశ్నించారు. ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా చేస్తోందని ఆరోపణలు చేశారు. ఇది కామారెడ్డి డిక్లరేషన్ కానే కాదని.. ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషనేనని విమర్శలు చేశారు. బీసీలకు 5శాతం పెంచి.. ముస్లింలకు అదనంగా పదిశాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కుట్ర చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఢిల్లీ వేదికగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీసీ ముసుగులో ముస్లింలకు వంద శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర జరుగుతోందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తామని క్లారిటీ ఇచ్చారు. బీసీలకు ఏ పార్టీ ఏం చేసిందో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు బండి సంజయ్. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నడైనా బీసీని ప్రధాని చేశారా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 48 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా? అని నిలదీశారు. తెలంగాణ కేబినెట్, నామినేటెడ్ పదవుల్లో ఎంతమంది బీసీలకు ఇచ్చారో చర్చిద్దామా? అని సవాల్ విసిరారు. లోక్‌సభ సభ్యుల్లో ఎంతమంది బీసీలకు సీట్లిచ్చారో సమాధానమివ్వగలరా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పార్టీనా బీసీల గురించి తమకు



నీతులు చెప్పేది? అని నిలదీశారు. బీసీని ప్రధాని చేసిన ఘనత బీజేపీదేనని ఉద్ఘాటించారు బండి సంజయ్. 27మంది బీసీ కేంద్రమంత్రులను, అనేక రాష్ట్రాలకు బీసీ సీఎంలను నియమించిన ఘనత బీజేపీదేనని బండి సంజయ్ కేంద్రంపై నెపం మోసిందని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల నుంచి కాంగ్రెస్ నేతలు తప్పుకోవాలను కుంటున్నారని ధ్వజమెత్తారు. యూపీ, బెంగాల్, బిహార్ తరహాలో తెలంగాణలోనూ కాంగ్రెస్ కనుమరుగవడం తథ్యమని బండి సంజయ్ హెచ్చరించారు. ఈరోజు న్యూఢిల్లీలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముస్లింలకు వంద శాతం రిజర్వేషన్లు కల్పించేందుకే జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తోందే తప్పా బీసీల కోసం కానేకాదని స్పష్టం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్‌పై కాంగ్రెస్ మాట తప్పిందని విమర్శించారు. మైనార్టీ ఓట్ల కోసం ముస్లిం డిక్లరేషన్‌ను అమలు చేయాలనుకుంటోందని విమర్శించారు. బీసీలను ఘోరంగా మోసం చేస్తోంది. అందుకే కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందని బండి సంజయ్ ఆక్షేపించారు.

## ఉత్తరాది రాష్ట్రాలను ముంచెత్తుతున్న వరదలు

**- చిక్కుకుపోయిన యాత్రికులు**

**ఢిల్లీ, ఆగస్టు 6( వెలుతురు):**
హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను ఆకస్మిక వరదలు చుట్టుముడుతున్నాయి. ఉత్తరకాశీ జిల్లాలో జలవిలయం బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా హిమాచల్ ప్రదేశ్‌లో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. హిమాచల్ రాష్ట్ర వ్యాప్తంగా గతకొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. టాంగ్లింగ్ ప్రాంతంలో కురిసిన వర్షం కారణంగా కిన్నెర్ కైలాష్ యాత్ర మార్గంలో ఆకస్మిక వరదలు సంభవించాయి. ఈ వరదల్లో వందలాది మంది యాత్రికులు పర్వత మార్గంలో చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. సాహసోపేతమైన ఆపరేషన్ చేపట్టారు. రోప్‌వే సాయంతో దాదాపు 413 మంది యాత్రికులను రక్షించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. కాగా, రెండు రోజుల నుంచి హిమాచల్‌లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు చాలాచోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఈ కారణంగా దాదాపు 450 రోడ్లను అధికారులు మూసివేశారు.



ముఖ్యంగా మండి జిల్లా అత్యంత ప్రభావితమైంది. ఇక్కడ దాదాపు 295 రోడ్లు మూసుకుపోయాయి. ఇక సిమ్లాలోని చక్కీమోర్ వద్ద కొండచరియలు విరిగిపడటంతో కీలకమైన చండీగఢ్-సిమ్లా జాతీయ రహదారిని అధికారులు మూసివేయాల్సి వచ్చింది. రాష్ట్రంలో రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉనా, కాంగ్రా, మండి, సిర్మౌర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ మేరకు ఆ నాలుగు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

## సృష్టి ఫెర్టిలిటీ కేసులో 17 మంది అరెస్టు

**హైదరాబాద్,ఆగస్టు6( వెలుతురు):**
గోపాలపురం సృష్టి ఫెర్టిలిటీ హాస్పిటల్ కేసులో తాజాగా 6 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు, వారిని రిమాండ్‌కు తరలించారు. ఇప్పటివరకు మొత్తం 17 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సమాచారం. అరెస్ట్ అయిన వారిలో డాక్టర్లు, ఏజెంట్లు ముఖ్యంగా మహిళా ఏజెంట్లు అధికంగా ఉన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న డాక్టర్ నమ్రతపై ఒక్క గోపాలపురం పోలీస్ స్టేషన్‌లోనే 8 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఆమెతో పాటు ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ విద్యులతను కూడా పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు డాక్టర్ నమ్రతకు చెందిన బ్యాంక్ ఖాతాలు, హాస్పిటల్ అకౌంట్లు ఫ్రీజ్ చేశారు. ఈ ఖాతాల్లో కోట్ల రూపాయల నగదు జమై ఉందని అధికారులు గుర్తించారు. ప్రస్తుతం మరికొన్ని ఖాతాలను కూడా గుర్తించే పనిలో ఉన్నారు. ఇప్పటివరకు దర్యాప్తులో బయటపడిన వివరాల ప్రకారం, సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ద్వారా 70కి పైగా భార్యాభర్తలు IVF చికిత్స కోసం వచ్చి, సరోగసి పేరుతో మోసపోయారని పోలీసులు వెల్లడించారు. సృష్టి ఫెర్టిలిటీ హాస్పిటల్ డాక్టర్ నమ్రత తోపాటు మరికొందరూ చైల్డ్ ట్రాఫికింగ్‌కు పాల్పడ్డట్లు పక్కా ఆధారాలు లభించాయి. గోపాలపురం పోలీసులు మరోసారి సృష్టి హాస్పిటల్‌కి వెళ్లి కీలక డాక్యుమెంట్లు, రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. ఇవి కేసుకు మద్దతుగా కీలక ఆధారాలుగా మారనున్నాయి. అలాగే, ఈ రోజు మరో కొన్ని అరెస్టులు జరగవచ్చని సమాచారం. నిందితుల జాబితా ఇంకా పెరిగే అవకాశం ఉంది. పోలీసులు డాక్టర్ నమ్రత అనుబంధంగా ఉన్న ఇతర హాస్పిటళ్లను, ఆసుపత్రుల్లోని కార్యకలాపాలను పరిశీలిస్తున్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బును వేరే అకౌంట్లలోకి మళ్లించి ఉండే అవకాశం ఉన్నందున ఆ దిశగా విచారణ జరుగుతోంది. ఈ కేసు కేంద్రం దృష్టికి వెళ్లే అవకాశం కూడా ఉంది. ఎందుకంటే.. చిన్నారుల అక్రమ రవాణా వంటి విషయాల్లో ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించనున్నాయి.

## వేధింపుల కేసులో హెచ్‌డీ రేవణ్ణ పిటిషన్

**బెంగుళూరు, ఆగస్టు 6( వెలుతురు):**
జేడీయూ ఎంపీ, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవేగౌడ మనవడు ప్రజ్వల్ రేవణ్ణను లైంగిక వేధింపుల కేసు నుంచి బయటపడేసేందుకు అతడి తండ్రి, జేడీయూ ఎమ్మెల్యే హెచ్‌డీ రేవణ్ణ అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారు. తన కుమారుడిపై నమోదైన లైంగిక వేధింపుల కేసును కొట్టివేయాలంటూ కర్ణాటక హైకోర్టులో పిటిషన్ వేశాడు. పని మనిషిని లైంగికంగా వేధించాడనే ఆరోపణలతో హాసన్ జిల్లాలోని హొలెనరసిపుర పోలీస్‌స్టేషన్‌లో ప్రజ్వల్ రేవణ్ణపై కేసు నమోదైంది. దాంతోపాటు అతడిపై మరో మూడు లైంగిక వేధింపుల కేసులు కూడా నమోదయ్యాయి. వాటిలో ఒక కేసులో ఇటీవల ప్రజాప్రతినిధుల కోర్టు ప్రజ్వల్‌ను దోషిగా తేల్చింది. అతడికి జీవితఖైదు కూడా విధించింది. ఈ నేపథ్యంలో హొలెనరసిపుర పీఎస్‌లో నమోదైన కేసును కొట్టివేయాలని హెచ్‌డీ రేవణ్ణ హైకోర్టును ఆశ్రయించారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com